ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, GUNTUR, ONGOLE,TIRUPATHI, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 314, పేజీలు : 12 వెల : 6.50

జికా వైరస్ కలకలం.. కర్ణాటకలో తొలికేసు 9లో

పేదరికం నుంచి 41కోట్ల మందికి విముక్తి

# జనవరి నుంచి పెన్షన్ పెంపు

ఇక లబ్ధిదారులకు రూ.2750 చెల్లింపు
ప్రతి కుటుంబంలో సంతోషమే ప్రభుత్వ లక్ష్యం
21 నుంచి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ
భూముల రీసర్వేకు మున్సిపాలిటీ చట్టసవరణ
కేబినెట్ సమావేశంలో కీలకనిర్ణయాలు
కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి జెఎస్‌డబ్ల్యు సంస్థకు అనుమతి
మంత్రులు పారదర్శకంగా పనిచేయాలి: సిఎం జగన్




**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబంలో సంతోషం చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన, విష్ప్రచారం చేసినా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల విషయంలో వెనుకంజ వేసేది లేదన్నారు.గడప,గడపకు కార్యక్రమాన్ని మంత్రుల స్వయంగా పర్యవేక్షించాలన్నారు.వారు సైతం ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ విధానాలను ప్రజలకు నేరుగా వివరించాలన్నారు.మంగళవారం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన ఏపీ సచివాలయంలో మం త్రి మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయా ప్రతిపాదనల ఆమోద సందర్భంలోను,కేబినేట్ ముగిసిన తరువాత సీఎం జగన్ పలు అంశాలపై మాట్లాడారు.తొలుత ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది.వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాలను పెంచాలని నిర్ణయించింది. వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్దిదారులకు ప్రభుత్వం ప్రస్తుతం రూ.2500లను ఫించన్‌ను ఇస్తుంది.ఈ మొత్తాన్ని పెంచి వచ్చే నెల నుంచి లబ్దిదారులకే రూ.2700 ఇవ్వాలని తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.దీంతో 62.23లక్షల మంది పెన్షన్‌దారులకు లబ్ది చేకూరుతుంది.జనవరి1 నుంచి పెంచిన పెన్షన్ అమలలోకి వస్తోంది.ఈ నిర్ణయం తీసుకున్న సందర్భంలో సీఎం జగన్ మాట్లాడుతూ పెన్షన్ కానుకను దశలవారి రూ.3000కు పెంచుతామన్న ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు.తమ ప్రభుత్వానికి అవ్వతాతల సంక్షేమం ముఖ్యమన్నారు. వారికిచ్చిన మాటకు కట్టుబడి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.డిసెంబరు21 సీఎం జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో 8వ తరగతి పాఠశాలల విద్యార్ధులు బైజూస్ సిలబస్‌తో కూడిన 5లక్షల ట్యాబ్‌లు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయించింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అత్యాధునీక బోధనాంశాలను తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.పూర్వ ప్రాథమిక విద్యా దశనుంచే ఆంగ్ల మాధ్యమాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చిన తమ ప్రభుత్వం తరగతి గదుల డిజిలైటేషన్,ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,ఈ క్రమంలోనే 8వ తరగతి విద్యార్ధులకు ట్యాబ్‌లను అందిస్తున్నామన్నారు,అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్‌లు అందువబాటులోకి వస్తాయన్నారు.ఫౌండేషన్ స్కూళ్ళలో స్మార్ట్ టీవీ గదులను నాడు,నేడు ద్వారా నిర్మించే ప్రతిపాదనకు కుడా కేబినెట్ ఆమోద ముద్రవేసింది,ప్రభుత్వం భూముల సంస్కరణ కార్యక్రమం ద్వారా వాటి హక్కుదారులకు శాశ్వత హక్కును కల్పిస్తుందన్నారు. వారికి పక్కాగా ఆస్తిపట్టాలను సర్వేని అనుసరించి అందిస్తోందన్నారు.భూవివాదాల పరిష్కారానికి ప్రత్యేక సంచార న్యాయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా రిజిస్ట్రేషన్ సేవలను స్థానికంగానే సచివాలయాల ద్వారా చేస్తున్నామన్నారు.ఈ సదుపాయాన్ని గ్రామాలతో పాటు,పట్టణాలు,నగరాల్లోకి తీసుకుని వస్తున్నామన్నారు.భూముల రీసర్వే కోసం మున్సిపాలిటీ చట్టసవరణకు నిర్ణయం తీసుకోవాలన్నారు.ఆ మేరకు సీఎం జగన్ చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది.బాపట్ల, పల్నాడు అర్భన్ డెవలప్‌మెంట్ అథారిటీలను ఏర్పాటు చేసేందుకు ఏపీ కేబినెట్ ఆమోదముద్రను వేసింది.1301 చ,కి,మీ విస్తీర్ణంలో రెండు మున్సిపాలిటీలు, 28 మండలాల్లోని 349 గ్రామాలతో 7,281 చ,కి,మీ పరిధితో పల్నాడు అర్భన్ డెవలప్‌మెంట్ అథారిటీ నెలకొల్పనున్నారు.ఈ ప్రతిపాదనను మంత్రి ఏకగ్రీవంగా ఆమోదించింది. కొత్తగా ఏర్పాటు కానున్న ఏపీ జ్యుడిషియల్ అకాడమీలో 55 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రూ.8,800 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ చేసిన ప్రతిపాదనకు,అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్డ్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమో ≫2



2001 పార్లమెంటుపై దాడి ఘటనలో అమరులకు మంగళవారం నివాళులర్పించేందుకు క్యూలో నిలబడిన స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షా, పియూష్, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తదితరులు

## పార్లమెంటుపై దాడిఘటన అమరులకు మోడీ ప్రభృతుల ఘననివాళి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** పార్లమెంటుపై ఉగ్రదాడి సమ యంలో అసువులు బాసిన అమర వీరులకు ప్రధాని మోడీతో పాటు మొత్తం కేంద్ర మంత్రులు ప్రజాప్రతిని ధులు ఘన నివాళి అర్పించారు. పార్లమెంటు శీతకాల సమావేశాల సందర్భంగా పార్లమెంటు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేకకార్యక్రమంలో ప్రధానిమోడీ, రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష నాయకులు, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తదితరులు మొత్తంగా హాజరయి ఘననివాళు లర్పించారు.కేంద్ర మంత్రి రాజ్యసభాపక్షనేత పియూష్ గోయాల్, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్‌జోషి తదితరులు సోనియా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేలతో చర్చలు జరిపారు.లోక్‌సభ నేత ఆధిర్‌రంజన్ చౌదరి కూడా వీరితో కలిసారు.21 యేళ్ల ≫2

## టిటిడి ఇఒ ధర్మారెడ్డికి జైలు శిక్ష, జరిమానా

హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయనందుకు చర్య
అప్పీలుకు టిటిడి

**తిరుమల,డిసెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలోని ధర్మప్రచారపరిషత్తు విభాగంలో ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించే విషయంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు అమలు చేయలేదని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. అదే సమయంలో మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై మంగళవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో డివిజన్‌బెంచ్ స్టే విధించింది. దీంతో టిటిడి ఇఒపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై టిటిడి బుధవారం(నేడు) అప్పీలుకు వెళ్ళనుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలోని అనేక విభాగాల్లో పది,పదిహేను సంవత్సరాల క్రిందట వివిధ కేడర్‌లలోశాశ్వత ఉద్యోగులకు సహాయకులుగా కాంట్రాక్టు విధానంలో ఉద్యోగులను, సిబ్బందిని టిటిడి యాజమాన్యం నియమించుకుంది. ఇలా టిటిడిలో కీలకమైన ధర్మప్రచార పరిషత్తు విభాగంలో కూడా సుమారు 25మందిపైగా వివిధ కేడర్‌లలో కాంట్రాక్టు విధానంలో నియమించుకుంది. వీరిలో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లు /ప్రోగ్రామ్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ముగ్గురు విధుల్లో చేరే సమయంలో కాంట్రాక్టు నిబంధనలను కాదని , తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ గతంలో హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆ ముగ్గురి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని ≫2




మంగళవారం మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

## జనవరి నుంచి కాంగ్రెస్ పాదయాత్ర

పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు
రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోకి వెళ్తాం
విజయవాడలో మహిళామార్చ్
త్వరలో నవసందేహాలు కార్యక్రమం

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో జనవరి నుంచి రా ష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పాదయాత్రను చేయనున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ప్రకటించారు.విజయవాడలో ఆయన ఏపీయుడబ్ల్యుజె ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో నిమ్మరాజు చలపతిరావు అధ్యక్షతన జరిగిన మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రాష్ట్ర బాధ్యతల ను అప్పగించిన తమ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.వారి సలహాలు,సూచనలతో పార్టీ బలోపేతం అయ్యేలా పని చేస్తామన్నారు.ఈ రోజు దేశం ఇంతగా సాంకేతకంగా అభివృద్ధి చెందిందంటే అందుకు కీలక కారకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అన్నారు.మహిళలకు రిజర్వేషన్లు కాంగ్రెస్ హయంలోనే జరిగాయన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, సమాచార హక్కు చట్టం,డ్వాక్రా గ్రూపులు ఇవ్వన్ని కాంగ్రెస్ ప్రధానుల హయంలోనే అమలులోకి వచ్చాయన్నారు.రాజీవ్ గాంధీ ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాలు కారణంగానే మన దేశం సాంకేతికంగా ముందుకు దూసుకుని పోతుందన్నారు.ఒక విజన్‌తో ఆయన వేసిన అడుగులు దేశాన్ని అంతర్జాతీయంగా ముందుకు నడిపాయన్నారు.దేశంలో సోనియా గాంధీ ప్రోత్సహంతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక సంస్కరణలు తెచ్చారన్నారు.దేశాన్ని అత్యంతశక్తివంతంగా తీర్చిదిద్దారన్నారు.ప్రధాని నరేంద్రమోడీ తన 8ఏళ్ళ పాలనలో చేసిందేమిలేద న్నారు.ప్రజా సమస్యలపై పీసీసీ నిరంతరం పోరా టం సాగిస్తోందన్నారు.పీసీసీ కార్యవర్గంలో యువ తకు 50శాతం అవకాశం కల్పిస్తామన్నారు.తమ పార్టీనేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్వప్నం పోలవరం ఆం ధ్రప్రదేశ్‌కి జీవ నాడి అన్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జ్యాపం జరగడం దారుణమన్నారు.ప్రాజెక్టుకు కేంద్రం తగిన నిధులు కేటాయించాలన్నారు. త్వరలోనే ≫2

## 'రియల్' కోసం కొండలు పిండి..

మరో రుషికొండ..
రాజంపేట పోలికొండ
ఎవరు అనుమతులిచ్చారు?
అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా 'ఫైర్'
లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ ఏమైంది?
క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం



కొండలను పెద్దఎత్తున కొల్లగొట్టిన దృశ్యం

**రాజంపేట అర్బన్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** ఒకటి కాదు..రెండుకాదు..మూడు కొండలను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేశారు. కొండలను పిండి చేశారు. భారీ యంత్రాలతో ప్రకృతి రమణీయమైన కొండల రూపురేఖలు మార్చేశారు. ఎలాంటి అనుమతి లేదు. కానీ రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించారు. ప్రభుత్వ భూముల్లోని కొండలను పిండిచేసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలంగా మలచుకొన్నారు. దీనిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాకు పెద్దఎత్తున ఫిర్యాదులు వెళ్లాయి. వీడియోల్లో పంపించారు. పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో కలెక్టర్ గిరీషా మంగళవారం స్వయంగా ఆకస్మిక తనిఖీ చేశారు. కొండలను ధ్వంసం చేసిన తీరును చూసి నివ్వెరపోయారు. ఎవరు అనుమతులు ఇచ్చారని అడిగారు. మీరేమి చేస్తున్నారని స్థానిక రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు. ఉద్యోగం చేస్తున్నారా? నిద్ర పోతున్నారా అని మండిపడ్డారు. ప్రజలకు మీరేమి జవాబు చెబుతారని రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, తహశీల్దారు సుబ్రమణ్యంరెడ్డిలను ప్రశ్నించారు. ఎవరు ఈ అక్రమాలకు అనుమతులు ఇచ్చారు? ప్రైవేటు లేఅవుట్ కోసం ప్రభుత్వం కొండలను పిండి చేస్తుంటే మీరేమి చేస్తున్నారు? ఇలాగైతే ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేది ఎవరు? ఎందుకు మీరు ప్రేక్షకపాత్ర పోషించారు? అసలు మీకేమైందంటూ ఆర్‌డిఒ, తహశిల్దారులను ప్రశ్నించారు. మీరు కలెక్టర్‌గా నన్నేమి చేయాలను కొన్నారు. ఉద్యోగం చేయాలా వద్దా అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

వేలు కాదు.. లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ కొండల నుంచి తొలగించారు. భారీ రోడ్లు నిర్మించారు. ఎలాంటి అనుమతులు లేవు. కాని ఒక ముంపునకు గురైన ఓ గ్రామానికి చెందినవారికి పునరావాసం కల్పిం చాలని ఈ పనులన్ని చేశారు. కాని తెరవెనుక జరి గింది రియల్ ఎస్టేట్ వ్యాపారం. ఆయా ముంపు గ్రామాల ప్రజల నుంచి పెద్దఎత్తున వసూళ్ల చేసినట్లు ఫిర్యాదులు వెళ్లాయి. ఏ గ్రామం ముం పునకు గురైంది. ఆ గ్రామంలో ఎంత మంది ఉన్నారు.

అసలు పోలి పంచాయతిలో ఎన్ని ప్లాట్లు వేస్తున్నారు? కొండలను తొలగించి వేల చదరపు అడుగుల స్థలాలను వెంచర్‌గా ఎలా మార్చారు అంటూ మండిపడ్డారు. ప్లాట్లుగా వేసినరాళ్లను తొలగించాలని ఆదేశించారు.

ఈ మేరకు ప్లాట్ల రాళ్లను రెవెన్యూ క్షేత్రస్థాయి సిబ్బంది తొలగించి రాజంపేట తహశిల్దారు కార్యాలయానికి తరలిం చారు. ఈ వ్యవహారంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొండలను కొల్లగొట్టిన వ్యవహారంపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేస్తారని తెలుస్తోంది. పోలి కొండల అక్రమాలపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని రికార్డులు తీసుకొని బుధవారం కలెక్టరేట్‌కు ఆవాలని ఆర్‌డిఒ, తహశిల్దారులను ఆదేశించారు.



## జనసేన 'యువశక్తి'

కొత్త కార్యక్రమం
జనవరి12న రణస్థలిలో పవన్ బహిరంగ సభ

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** యువశక్తి పేరుతో జనసేన పార్టీ ఏపీలో పలు చోట్ల బహిరంగ సభలు చేపడుతుంది.ఇందులో భాగంగా జనవరి నుంచి ఈ కార్యక్రమానికి కార్యచరణ ప్రణాళికను రూపొందించుకుంది. జనవరి12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరుతో పవన్ కల్యాణ్ భారీ బహిరంగసభ ఏర్పాటు చేయనున్నారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వర్తమాన రాజకీయ పరిస్థితులను,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు పవన్ వివరిస్తారని ఆ పార్టీ రాజకీయవ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తెలిపారు.రణస్థలంలో పవన్ సభ ≫2

# రైల్వేలో 3.15 లక్షల పోస్టులు ఖాళీ

ఉత్తర రైల్వేలో అత్యధికంగా 38,974
మెట్రో రైల్వేలో అత్యల్పంగా 961
రాజ్యసభలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** భారతదేశంలోనే అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఖ్యాతి గడిస్తున్న భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖలో 3.15 లక్షలకుపైగా ఖాళీ పోస్టులు ఉన్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ సభ్యుడు మల్లికార్జున ఖర్గే రాతపూర్వకంగా అడిగిన ప్రశ్న (నెంబర్ 461)కు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యుత్తరం ఇచ్చారు. రైల్వే శాఖ అత్యున్నత పరిపాలన జాతీయ స్థాయి సెక్రెటేరియట్ అయిన రైల్వే బోర్డులో ఉన్నత స్థాయి పాలక వర్గానికి సంబంధించిన మూడు రైల్వే బోర్డు సభ్యుల పోస్టులతోపాటు, రెండు డైరెక్టర్ జనరల్ పోస్టులు, మూడు జనరల్ మేనేజర్ పోస్టులు, రైల్వేశాఖ ఇటీవల ≫2

## ఎఎన్‌యుకు ఉత్తమ హరిత వర్సిటీ ర్యాంక్ 3లో



వైద్య మంత్రి విడదల రజనిని అభినందిస్తున్న సీఎం జగన్

## వైద్యరంగంలో ముందడుగులు.. 2లో

వైద్య, ఆరోగ్యమంత్రి రజనికి సీఎం జగన్ అభినందనలు



2001 పార్లమెంటుపై దాడి ఘటనలో అమరులకు మంగళవారం నివాళులర్పిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, సోనియాగాంధీ తదితరులు

# ఘన నివాళి

≫ క్రితం ఇదేరోజు అంటే డిసెంబరు 13వ తేదీ లష్కరేతాయిబాకు చెందిన ఉగ్రవాదులు, జైషేముహ్మద్ ఉగ్రవాదులు పార్లమెంట్ కాంప్లెక్స్‌పై దాడికి దిగి కాల్పులు జరిపారు. వారి ఘాతుకాన్ని పార్లమెంటు సెక్యూరిటీ సర్వీస్, సిఆర్‌పిఎఫ్, ఢిల్లీపోలీసులు సమర్థవంతంగా తిప్పికొట్టారు. ఆనాటి దాడిలో ఐదుగురు ఢిల్లీ పోలీస్ సిబ్బంది, ఒక మహిళా సిఆర్‌పిఎఫ్ ట్రూపర్, ఇద్దరు పార్లమెంట్ వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది, ఒక గార్డనర్, ఒక జర్నలిస్టు మృతిచెందారు. దాడిలోపాల్గొన్న ఐదుగురు ఉగ్రవాదులను కాల్చివేసారు.



అక్రమాలు జరిగిన కొండ ప్రాంతంలో పరిశీలిస్తున్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా

# జనవరి నుంచి కాంగ్రెస్ పాదయాత్ర

≫ కాంగ్రెస్ ప్రతినిధులబృందం ప్రాజెక్ట్ నిర్మాణం పనులను పరిశీలిస్తుందన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అయినందున అన్ని పనులు కేంద్రం చేయాలన్నారు. ప్రభుత్వం తమ పోలవరం పర్యటనకు అనుమతి ఇవ్వక పోయినా తాము వెళ్ళితీరతామన్నారు. నవ సందేహాలు అనే కార్యక్రమం త్వరలోనే చేపడతామన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడతామన్నారు. త్వరలోనే విజయవాడలో మహిళా మార్చ్ నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ క్రమంగా పుంజుకుంటుందన్నారు. సమస్యలపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉద్యమిస్తామన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఎఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బలపరుస్తామని స్పష్టం చేసారు. భారతీయ జనతాపార్టీ అభివృద్ధి నిరోధక పార్టీ అన్నారు. ఆ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు. ఐజెయు ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, ఏపీయుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, విజయవాడ నగరాధ్యక్షులు చావా రవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనవరి నుంచి పెన్షన్ పెంపు

≫ దం లభించింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.23,985కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు చేసారు. కొత్తగా రాష్ట్రంలో ఏర్పాటైన జిల్లాల్లో అధికారపార్టీ కార్యాలయాల నిర్మాణానికి సంబంధించిన స్థల సేకరణకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో కొన్ని శాఖలకు ప్రచారం కోసం చీఫ్ పీఆర్వో పోస్టు భర్తీకి మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య వ్యవస్థలో తీసుకుని వస్తున్న సంస్కరణల గురించి సీఎం జగన్ ప్రస్తావించారు. ప్రతి జిల్లా కేంద్రంలోను, నగరాల్లోను హెల్త్‌హబ్‌లు ఏర్పాటు ఉద్దేశించిన నూతన విధానాన్ని సీఎం జగన్ మంత్రి మండలి సమావేశంలో వివరించారు. హెల్త్ హబ్‌ల ఏర్పాటుకు మంత్రి మండలిసమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. మంత్రిమండలి సమావేశంలో అజెండా అంశం పూర్తయిన వెంటనే సీఎం జగన్ కొద్దిసేపు మంత్రులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మన ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అందించడానికి చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను దాదాపు 98శాతం అమలు చేసిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు. ఇంకా చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయన్నారు. చంద్రబాబు ఆయన అనుకూల ప్రసార మాధ్యమాలు దుష్ట చతుష్టయంగా ఏర్పడి ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసేందుకు నానా తంటాలు పడుతున్నాయన్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలోను తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఆ చతుష్టయానికి ప్రజలు ఎన్ని సార్లు బుద్ధి చెప్పినా సిగ్గులేకుండా పోయిందన్నారు. వారికి తగిన రీతిలో బుద్ధి చేపేందుకు మంత్రులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఎక్కడిక్కడ ప్రజా ప్రతినిధులను, దిగువ శ్రేణి నాయకులను కలుపుకుని పోవాలన్నారు. పార్టీలో వర్గ విభేదాలున్నా, వాటిని చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలన్నారు, ఎక్కడా బజారున పడకూడదన్నారు. ఈ సంప్రదాయాన్ని తాను సహించనన్నారు. మంత్రులు పూర్తి పారదర్శకంగా ఉండాలన్నారు. పెంచిన పెన్షన్ మొత్తాలను నేరుగా లబ్దిదారులకు అందాలన్నారు. ఆరోగ్య ఆసరా విషయంలో మంత్రులు పర్యవేక్షణను నిర్వహించాలన్నారు, వచ్చే ఎన్నికల్లో మనం నూటికి నూరుశాతం అసెంబ్లీ స్థానాలపై గురిపెట్టి విజయం సాధించాలన్నారు. మంత్రులు వారంలో వారికి నిర్దేశించిన సమయంలో సచివాలయంలోని తమ చాంబర్‌లో అందుబాటులో ఉండాలన్నారు. మహిళాభ్యున్నతికి మనం తీసుకుంటున్న చర్యలు. విద్యా, వైద్యరంగంలో మనం చేపట్టిన సంస్కరణలను, విజయాలను ప్రజలకు వివరించాలన్నారు.

# వైద్యరంగంలో ముందడుగులు..

**విజయవాడ, డిసెంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగంలో మరింత అభ్యున్నతి సాధించే దిశలో అడుగులు ముందుకు వేయాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఇటీవల వారణాసిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సదస్సులో ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్యశాఖ టెలికన్సల్టేషన్ విభాగం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల విభాగంలో రెండు అవార్డులను గెలుచుకుంది. ఈ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖ అధికారులను సీఎం జగన్ అభినందించారు. ఈ అవార్డులను కేంద్రం నుంచి అందుకున్న వైద్యఆరోగ్య శాఖా మంత్రి విడుదల రజని, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అందుకున్నారు. మంగళవారం సచివాలయంలో వారిరువురు సీఎం జగన్‌ను కలుసుకుని రాష్ట్రానికి వచ్చిన అవార్డులను చూపించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ వారికి అభినందనలు తెలుపుతూ ఇది సంతోషించగదగిన సమయం అన్నారు. వైద్యరంగంలో మరిన్ని సంస్కరణలు తేవాల్సి వుందన్నారు. ప్రతి పేదవాడికి వైద్యం అందించే దిశలో మన కార్యచరణ ఉండాలన్నారు. విలేజీ క్లిన్ వ్యవస్థ ద్వారా మనం ఇంటి ముంగిట వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. 14 రకాల వైద్యపరీక్షలకు అవకాశం కల్పించామన్నారు. ఇంటి వద్ద ఉన్న వారికి టెలికన్సల్టేషన్ ద్వారా వైద్యం అందిస్తున్నామన్నారు. పూర్తి స్థాయిలో క్యాన్సర్ నియంత్రణ దిశలో మనం గట్టి కృషి చేయాలన్నారు.

# రైల్వేలో 3.15 లక్షల పోస్టులు ఖాళీ

≫ ప్రవేశ పెట్టిన భారతీయ రైల్వే మెనేజ్‌మెంట్ సర్వీసులకు (ఐఆర్ఎంఎస్) క్యాడర్‌కు సంబంధించి మరో రెండు (రైల్వే బోర్డు అదనపు సభ్యుడి హోదా సమానం గల ) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

ఈ ఏడాది సెప్టెంబర్ 15 నాటికి, గ్రూపు-ఎ క్యాడర్‌లో 2,021, గ్రూప్-బి క్యాడర్‌లో 858, గ్రూప్-సి క్యాడర్‌లో నవంబర్ 01 నాటికి (లెవెల్-1తో సహా) మూడు లక్షల, పన్నెండు వేల, తొమ్మిది వందల నలభై నాలుగు పోస్టులు వెరసి 03 లక్షల, 15వేల, 823 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు.

.రైల్వే జోన్ల వారిగా గ్రూపు ఎ,బి,సి క్యాడర్‌లో ఉన్న ఖాళీ వివరాలు.. సెంట్రల్ రైల్వే-28,824, తూర్పు రైల్వే-30,370, ఈస్ట్ సెంట్రల్ రైల్వే-14,995, తూర్పుతీర రైల్వే-10,139, మెట్రో రైల్వే-00,961, అత్యధికంగా ఉత్తర రైల్వేలో 38,974, నార్త్ సెంట్రల్ రైల్వే-18,651, ఈశాన్య రైల్వే-14,161, ఈశాన్య సరిహద్దు రైల్వే 15,831, వాయువ్య రైల్వే-15,318, దక్షిణ రైల్వేలో 22,679, దక్షిణ మధ్య రైల్వేలో 17,134, ఆగ్నేయ రైల్వేలో 17,721, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-08,198, నైరుతి రైల్వే-06,687, పశ్చిమ రైల్వే-30,698, వెస్ట్ సెంట్రల్ రైల్వే-11,621, ఇతర రైల్వే ఉత్పత్తి కర్మాగారాలలో 12,861 చొప్పున మొత్తం 03 లక్షల, 15వేల, 823 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు.

# జనసేన 'యువశక్తి'

≫ ఉదయం 11గంటలకు ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని యువజన ఉత్సవం నిర్వహిస్తామన్నారు. రాష్ట్రం నుంచి వైకాంగ్రెస్‌ను విముక్తి చేయాలన్నదే పవన్ లక్ష్యమన్నారు. జనసేన వారాహి వాహనంపై అధికారపార్టీ విమర్శలు విడ్డూరమని అసహనం వ్యక్తం చేసారు. ప్రభుత్వం కబుర్లు తప్పించి యువత కోసం ఇప్పటి వరకు ఉద్యోగనోటిఫికేషన్లు ఇవ్వట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్సిటీల్లో మౌలిక వసతులు కల్పించడం లో జగన్ సర్కార్ విఫలమైందన్నారు. అధికారపార్టీ అరాచకాలకు, ఆరోపణలకు జనసేనాని భయపడ రన్నారు. పవన్ వారాహి వాహనం గురించి వైకాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక కువిమర్శలు చేస్తున్నా రన్నారు. ఇందులో పవన్ జనంలోకి వస్తే తమకు భారీగా నష్టమనే భయం కనపడుతుందన్నారు. తమ పార్టీ రాష్ట్రంలో బలీయమైన యువశక్తిగా ఉందన్నారు. తమ పార్టీ అంశాలవారీగా ప్రభుత్వ విధానాలను నిలదీస్తుందన్నారు. పవన్ యువశక్తికి అడ్డుపడితే ప్రభుత్వం తీవ్రంగా భంగపడుతుందన్నారు. పవన నిర్వహించిన జనవాణికి మంచి స్పందన లభించిందన్నారు. ఇందులో వచ్చిన సమస్యలను పరిష్కరించే దిశలో ప్రభుత్వంపై తమ పార్టీ వత్తిడి చేస్తోందన్నారు. తమ పార్టీ నిర్వహించిన కౌలు రైతు భరోసా మంచి గుర్తింపు పొందిందన్నారు.

## వారం - వర్జ్యం

14-12-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
షష్ఠి రా.07-22; మఖ రా.01-56
వర్జ్యం మ.12-47 ల 02-32
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** స్థిరాస్తులు లభిస్తాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మిథునం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** రుణాలు చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృధా ఖర్చులుంటాయి.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మకరం:** శుభ వార్తలు వింటారు. దైవ చింతన అలవడుతుంది. గృహ యోగం.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. పెట్టుబడులు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# టిటిడి ఇఒ ధర్మారెడ్డికి జైలు శిక్ష, జరిమానా

≫ టిటిడి ఇఒకు ఉత్తర్వులిచ్చింది. ఈ ఉత్తర్వులు నేటికీ అమలుచేయలేదని ఆగ్రహంతో మంగళవారం ఇఒ ధర్మారెడ్డికి నెలరోజుల జైలు, 2వేల రూపాయలు జరిమానా విధించాలని వెల్లడించింది. అప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై టిటిడి అధికారులు డివిజన్ బెంచ్‌కు అప్పీలుకు వెళ్ళారు. అయితే గతంలో ఇచ్చిన ఉత్తర్వులు 27వతేదీ లోపు అమలుచేయకపోతే శిక్షా ఉత్తర్వులు అమలుచేయాలని ఆదేశాలు వెలువరించింది. ఈ నేపథ్యంలో టిటిడి ఇఒపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ స్టే విధించిందని టిటిడి వర్గాలు పేర్కొన్నాయి. కాగా టిటిడిలో వేలాదిమంది ఉద్యోగులు కాంట్రాక్టు విధానంలో చేరడం, వారంతా చాలావరకు సొసైటీ క్రింద చేరి ఇప్పుడు సేవలందిస్తున్న విషయం తెలిసిందే.

# కాంగ్రెస్ వార్ రూమ్‌పై పోలీసుల దాడి

## దాడిపై నేడు తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్13:** కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేసి సీజ్ చేశారు. మాదాపూర్ ఇనార్బిట్‌మాల్ సమీపంలోని ఎస్‌కే కార్యాలయంలో సైబర్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సాయంత్రం కార్యాలయంలోకి వెళ్లిన పోలీసులు వెంటనే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వద్ద నుంచి సెల్‌ఫోన్లు తీసుకున్నారు. ఆ తర్వాత కార్యాలయం అంతా తనిఖీలు నిర్వహించి కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లు సీజ్ చేశారు. సిఎం కెసిఆర్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలియగానే కాంగ్రెస్ నేతలు షబ్బీర్ అలీ, మల్లు రవి, అనిల్‌కుమార్ ఇతర నేతలు అక్కడికి చేరుకున్నారు. సునీల్ కనుగోలు కార్యాలయాన్ని కుట్ర పూరితంగా సీజ్ చేశారని, ఎఫ్ఆర్ఐ లేకుండా ఎలా సీజ్ చేస్తారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. సునీల్ కార్యాలయంపై పోలీసులు దాడి, సీజ్ చేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేతలు ధర్నాకుదిగారు. కాంగ్రెస్ వ్యూహకర్త కార్యాలయంపై పోలీసులు దాడి, సీజ్ చేయడం పట్ల టిపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ వార్ రూమ్‌లో కాంగ్రెస్ వ్యవహారాలు జరుగుతాయని, ఇక్కడ పోలీసుల పెత్తనం ఏంటీ అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతుంటే పోలీసులు ఇలా వ్యవహరించడం దారుణమన్నారు. కాంగ్రెస్ వ్యవహారాల్లో పోలీసులు తల దూరిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ వార్ రూమ్‌పైన పోలీసుల దాడికి నిరసనగా బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ వద్ద నిరసన తెలుపుతామన్నారు. ఇదేసమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేయాలని, దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

# రేపు కరీంనగర్‌లో బిజెపి భారీ బహిరంగ సభ

### ముఖ్యఅతిథిగా జెపి నడ్డా

### హాజరు కానున్న తరుణ్‌చుగ్, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్


### నేటితో 1400 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన బండి సంజయ్

### మొత్తం 56 నియోజకర్గాల్లో 5వ విడత పాదయాత్ర పూర్తి

### కరీంనగర్ సభలో 6వ విడత ప్రజాసంగ్రామ యాత్ర షెడ్యూల్ ప్రకటించే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర ఈనెల 15వ తేదితో ముగియనుంది. కరీంనగర్‌లోని ఎస్‌ఆర్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డా ముఖ్యఅతిథిగా వస్తున్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, మధ్యప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జ్ మురళీధర్‌రావు సహా పలువురు ముఖ్యనేతలు ఈ బహిరంగ సభకు హాజరు అవుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంబమయ్యే ఈ సభ సాయంత్రం ముగియనుంది. ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు స్వచ్ఛదంగా తరలిచేవచ్చేలా పార్టీ నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పార్టీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యులంతా హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించడంతో పాటు వారి రవాణాకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎస్సాఆర్ మైదానంతో పాటు కరీంనగర్ యావత్తు జన సంద్రం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఈ బహిరంగ సభను సక్సెస్ చేయడం ద్వారా రాష్ట్రంలోన అధికారంలోకి రాబోయేది బిజెపియేననే సంకేతాలను పంపాలని భావిస్తుంది. అత్యధిక సంఖ్యలో జనం అదేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనకు కాలం చెల్లిందనే భావన పాదయాత్రతో అనేక మార్పులు వస్తున్నాయని బిజెపి నేతలు అంటున్నారు. తెలంగాణ ప్రజలంతా స్వచ్ఛందంగా తరలిరావాలని ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మరోవైపు తెలంగాణ యువత, హిందుత్వ భావజాలమున్న ప్రజలంతా స్వచ్ఛందంగా కరీంనగర్ బహిరంగ సభకు రావాలన్నారు. మరోవైపు ఈనెల 15న నాటికి బండి సంజయ్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర పూర్తి కానుంది. కెసిఆర్ కుటుంబ-అవినీతి, నియంత పాలనకు వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్‌కుమార్ గత నాలుగు విడతల్లో చేపట్టిన పాదయాత్ర 13 ఎంపి, 48 అసెంబ్లీ, 21 జిల్లాలో మీదుగా సాగింది. మొత్తం 1178 కిలోమీటర్లు నడించారు. తాజాగా బైంసా నుంచి ప్రారంభమైన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర నిర్మల్, ఖానాపూర్, కోరుట్ల, జగిత్యాల, కొండగట్టు, గంగాధర్ మీదుగా సాగి కరీంనగర్ ఎస్సాఆర్ఆర్ కళాశాల వద్ద ముగిసింది. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 222 కిలోమీటర్లు నడిచారు. దీని ద్వారా మొత్తం ఐదు విడుత్లో బండి సంజయ్ మొత్తం 56 అసెంబ్లీ నియోకవర్గాల్లో 1400 కిలోమీటర్లు నడిచారు. మరోవైపు కరీంనగర్‌లో జరిగే బహిరంగ సభ వేదికపైన 6వ విడత ప్రజాసంగ్రామ యాత్ర షెడ్యూల్‌ను ప్రకటించేందుకు పాదయాత్ర ప్రముఖ్ డా.గంగిడి మనోహర్‌రెడ్డి ప్రణాళికను సిద్ధంచేస్తున్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి పాదాల చెంత బండిసంజయ్ ప్రారంభించినప్పటికీ నుంచి ఎల్లుండి కరీంనగర్‌లో నిర్వహించబోయే సభ వరకు మొత్తం 14భారీ బహిరంగ సభలు, వందకుపైగా మినీ సభలతో పాటు పెద్ద ఎత్తు ఎత్తున రచ్చబండలు, స్థానిక నేతలతో ఇంట్రాక్షన్ చర్చలు జరిగాయి. భారత దేశ చరిత్రలో ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ ఇంత తక్కువ కాలంలో ఈ స్థాయిలో భారీ బహిరంగ సభలు నిర్వహించిన దాఖలాలు లేవని మనోహర్‌రెడ్డి తెలిపారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.44 కోట్లు

మరణాలు-66.60 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 114

మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 9

మృతులు -0

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/12/22

| DAY - SINGAM SERIES Dr No:165 | DAY - KUIL SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.100000/- 328987 | 1st Prize Rs.100000/- 211643 |
| 2nd Prize Rs.7000/- 32050 | 2nd Prize Rs.7000/- 12466 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11046 11983 15228 23318 24857 | 09771 19264 26281 30495 34319 |
| 30873 36025 38244 54262 56011 | 35542 39598 46153 52252 95275 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1038 1232 1846 5490 6794 7626 8037 | 0255 1419 2613 3294 3799 5003 6537 |
| 8462 8985 9919 | 7094 7106 9774 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0235 1685 1732 3821 4146 4326 5291 | 0088 0147 1049 1558 1654 3869 6562 |
| 6616 8750 9378 | 7576 8051 9670 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1284 3155 4800 6548 8176 9004 | 0038 0873 2190 3925 5501 7708 9348 |
| 0145 1378 3185 4926 6553 8177 9207 | 0067 0929 2215 4136 5507 7831 9435 |
| 0179 1628 3278 5060 6631 8226 9233 | 0158 1040 2362 4246 5543 7919 9472 |
| 0264 1915 3339 5273 6667 8230 9389 | 0168 1119 2497 4280 5879 8118 9480 |
| 0408 2053 3349 5329 6696 8370 9444 | 0277 1196 2651 4424 5897 8151 9596 |
| 0521 2093 3517 5434 6762 8396 9458 | 0291 1233 2846 4477 5998 8171 9603 |
| 0675 2234 3597 5578 6778 8408 9726 | 0305 1315 2848 4701 6162 8411 9698 |
| 0683 2442 3662 5675 6890 8632 9885 | 0363 1489 2910 4851 6197 8606 9754 |
| 0757 2556 3850 6022 6997 8655 9891 | 0398 1589 2916 4855 6475 8734 9810 |
| 0850 2677 3984 6079 7071 8682 9989 | 0455 1730 2987 4876 6552 8802 9877 |
| 0863 2858 4003 6115 7648 8771 | 0514 1763 3241 4970 6771 8891 |
| 0932 2981 4541 6259 7692 8804 | 0521 1805 3243 5023 7012 8978 |
| 0940 3048 4629 6268 7819 8807 | 0527 1828 3493 5035 7294 9003 |
| 0944 3105 4638 6387 8061 8818 | 0640 1911 3711 5259 7388 9117 |
| 1015 3137 4672 6393 8152 8893 | 0706 1969 3809 5305 7555 9150 |

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:13/12/22

| DAY - ROSA SERIES Dr No:165 | DAY - DEER SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.100000/- 631412 | 1st Prize Rs.100000/- 837898 |
| 2nd Prize Rs.7000/- 21446 | 2nd Prize Rs.7000/- 86602 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13217 13973 45816 65907 80901 | 17547 25231 29936 30955 35985 |
| 88991 91667 92122 92337 97092 | 56560 63809 67366 76719 80388 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0012 0331 0524 4250 4681 6043 6108 | 1326 2003 4131 4625 5594 7277 8560 |
| 6742 7757 9355 | 8669 9071 9344 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1031 2468 3309 3431 5750 5896 7160 | 0089 0317 0589 4472 4814 4852 6158 |
| 7752 8262 9909 | 6454 8253 9510 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1784 3020 4425 5718 7099 9302 | 0364 1746 3214 4756 6018 7540 9039 |
| 0027 1805 3089 4636 5746 7468 9484 | 0484 1780 3308 4777 6307 7685 9056 |
| 0292 1841 3121 4699 5779 7485 9539 | 0611 1882 3339 4861 6318 7746 9158 |
| 0294 1855 3125 4703 6127 7648 9545 | 0618 1940 3466 5080 6452 7841 9231 |
| 0712 1858 3130 4717 6322 8041 9657 | 0665 2075 3614 5083 6778 7844 9252 |
| 0771 2169 3251 4765 6440 8256 9752 | 0700 2097 3730 5149 6792 7851 9333 |
| 0910 2389 3290 4780 6445 8333 9798 | 0713 2113 3936 5169 6842 7886 9496 |
| 1132 2414 3504 5031 6452 8412 9806 | 0987 2284 3937 5283 7069 7891 9634 |
| 1409 2569 3800 5042 6512 8635 9832 | 1200 2598 3963 5433 7233 7909 9877 |
| 1474 2591 3836 5082 6631 8665 9987 | 1293 2631 4158 5504 7272 7974 9993 |
| 1513 2609 4190 5118 6716 8781 | 1401 2657 4341 5522 7312 8084 |
| 1548 2657 4195 5289 6914 8915 | 1419 2875 4363 5654 7316 8449 |
| 1560 2738 4212 5346 6982 9093 | 1450 2890 4452 5755 7370 8557 |
| 1630 2822 4362 5433 7039 9218 | 1553 3005 4563 5808 7386 8632 |
| 1720 2993 4370 5661 7079 9297 | 1676 3103 4749 5833 7522 8822 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/12/22

| DAY - THANGAM SERIES Dr No:165 | DAY - VAIRAM SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.100000/- 589451 | 1st Prize Rs.50000/- 948549 |
| 2nd Prize Rs.7000/- 54558 | 2nd Prize Rs.7000/- 31554 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09268 10786 16803 47760 57001 | 11824 19693 26466 31396 44356 |
| 63276 74204 77559 94359 96849 | 45464 49900 69036 86577 90154 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3415 4129 4372 4917 5413 7115 7505 | 0824 1492 2139 2498 2636 3526 5803 |
| 8022 9520 9742 | 6538 7032 9160 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0598 1373 2716 4574 5967 7777 8278 | 3034 4685 4841 5235 5727 5736 7720 |
| 9416 9678 9810 | 8182 8871 9246 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1528 3549 5387 6373 7679 9385 | 0100 1311 2741 4269 6513 7484 8742 |
| 0027 1843 3768 5479 6392 7999 9606 | 0130 1365 2743 4414 6516 7589 8919 |
| 0101 1986 3779 5488 6430 8051 9624 | 0139 1387 2751 4436 6631 7643 9170 |
| 0260 2125 4105 5490 6640 8246 9630 | 0140 1469 2887 4609 6649 7881 9484 |
| 0470 2431 4230 5573 6708 8422 9757 | 0176 1480 2899 4707 6677 8083 9565 |
| 0570 2486 4313 5633 6821 8427 9769 | 0180 1599 2954 4764 6767 8096 9673 |
| 0660 2777 4332 5642 6884 8512 9782 | 0216 1858 3042 4802 6790 8160 9861 |
| 0801 2835 4474 5658 6980 9015 9912 | 0245 1917 3116 5172 6980 8161 9885 |
| 1032 3064 4613 5781 6983 9026 9938 | 0487 1978 3335 5369 7041 8330 9972 |
| 1226 3099 4802 5845 6985 9049 9990 | 0531 2049 3349 5656 7087 8389 9981 |
| 1263 3218 4927 6014 7100 9112 | 0700 2138 3770 5713 7206 8490 |
| 1320 3378 4968 6081 7222 9222 | 0810 2272 3817 5726 7267 8566 |
| 1416 3417 4989 6086 7256 9234 | 0818 2463 3827 6040 7268 8584 |
| 1456 3495 5242 6111 7402 9335 | 0937 2532 3906 6096 7461 8628 |
| 1480 3534 5352 6184 7601 9372 | 1202 2593 4246 6371 7471 8733 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:165 | DAY - MANI SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.50000/- 564343 | 1st Prize Rs.50000/- 924880 |
| 2nd Prize Rs.7000/- 14475 | 2nd Prize Rs.7000/- 52253 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28113 52314 60408 68719 76710 | 04570 27687 36238 43384 46259 |
| 80151 84140 86272 95550 97251 | 49570 69711 71137 91522 91731 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1110 1129 3721 4886 5356 6579 6598 | 0589 1266 2009 4943 4957 6880 7047 |
| 6705 7471 8120 | 7514 9153 9756 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0244 0800 2452 3175 3924 4235 6619 | 0108 0440 1763 2993 3636 5801 8372 |
| 7421 7572 9972 | 9166 9813 9903 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1695 3421 4626 6446 7444 8887 | 0008 1490 3090 4432 6191 7471 8707 |
| 0192 1868 3610 4718 6538 7560 9128 | 0146 1561 3108 4626 6192 7606 8911 |
| 0478 1910 3710 4748 6565 8037 9291 | 0323 1569 3167 4633 6301 7649 8976 |
| 0744 2036 3786 5298 6663 8060 9320 | 0544 1632 3191 4750 6412 7656 9071 |
| 0794 2200 3791 5353 6732 8209 9427 | 0546 1903 3209 4811 6600 7790 9080 |
| 0802 2296 3946 5438 7059 8316 9470 | 0763 2163 3429 4936 6650 7973 9269 |
| 0857 2562 4085 5458 7061 8317 9597 | 0888 2287 3481 5160 6664 8027 9273 |
| 0873 2647 4133 5480 7226 8336 9729 | 0927 2312 3490 5404 6681 8090 9739 |
| 0893 2687 4149 5771 7248 8359 9785 | 1039 2323 3640 5659 6705 8274 9741 |
| 1154 2711 4157 5776 7284 8362 9827 | 1041 2408 3676 5927 6747 8338 9966 |
| 1246 2777 4284 5916 7314 8468 | 1133 2514 3784 5952 6789 8406 |
| 1427 2832 4332 5993 7318 8585 | 1201 2658 3876 5953 6878 8522 |
| 1433 2950 4424 6084 7376 8747 | 1246 2719 3973 5967 6928 8533 |
| 1508 3157 4527 6150 7393 8866 | 1290 2734 4224 6165 7155 8588 |
| 1592 3388 4569 6343 7441 8871 | 1357 2776 4255 6179 7368 8684 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/12/22

| DAY - KUMARAN SERIES Dr No:165 | DAY - VISHNU SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.50000/- 639367 | 1st Prize Rs.50000/- 235986 |
| 2nd Prize Rs.7000/- 29729 | 2nd Prize Rs.7000/- 45911 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08472 11203 12971 25737 27470 | 07218 31678 31909 38912 52820 |
| 63267 74500 78262 93296 99422 | 65156 67568 67920 83656 99874 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0077 0299 0462 1667 3073 3309 4029 | 0099 1172 1653 2148 5524 5581 5873 |
| 4877 5385 8886 | 7537 8019 9803 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0500 2381 3228 4870 5631 6637 6693 | 2431 5367 5498 6113 6289 6564 6815 |
| 7391 8096 9566 | 7665 7768 8826 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 1708 2859 5000 6037 7395 9216 | 0066 1328 2692 4356 5688 7660 9127 |
| 0214 1723 2994 5056 6204 7516 9244 | 0080 1429 2906 4405 5794 7793 9229 |
| 0514 1768 3151 5100 6318 7757 9330 | 0181 1465 2987 4412 5933 7876 9262 |
| 0639 1793 3186 5159 6496 7762 9565 | 0298 1470 2995 4623 6097 7886 9271 |
| 0848 1811 3229 5252 6557 8292 9610 | 0327 1571 3056 4666 6120 7977 9552 |
| 0931 1940 3334 5270 6684 8297 9680 | 0633 1607 3085 4731 6198 7983 9645 |
| 0939 2040 3362 5329 6715 8626 9771 | 0716 1692 3137 4765 6205 8001 9665 |
| 0941 2051 3532 5358 6724 8661 9892 | 0840 1732 3550 4801 6231 8277 9861 |
| 0958 2230 3694 5457 6745 8685 9894 | 0865 1873 3680 4884 6352 8428 9899 |
| 1006 2287 3724 5640 7200 8752 9966 | 1008 1941 3800 4909 6639 8555 9907 |
| 1014 2410 3730 5744 7260 8786 | 1089 2023 3868 4933 6712 8594 |
| 1030 2420 4090 5866 7303 8797 | 1163 2174 3882 5127 7024 8690 |
| 1048 2677 4195 5954 7314 9145 | 1297 2339 3964 5185 7177 8741 |
| 1473 2733 4283 6016 7352 9192 | 1305 2466 4343 5400 7312 9044 |
| 1692 2827 4744 6021 7392 9212 | 1309 2674 4344 5522 7576 9049 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/12/22

| SWARNALAXMI SERIES Dr No:165 | DAY - LION SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.50000/- 139145 | 1st Prize Rs.50000/- 638999 |
| 2nd Prize Rs.7000/- 74331 | 2nd Prize Rs.7000/- 51878 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17603 28742 39545 41909 52427 | 16313 27236 38196 49422 49826 |
| 63207 74101 85420 85802 96635 | 51312 62536 73943 84767 95130 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0157 0366 0594 4978 5056 5318 6539 | 2201 3044 4475 5739 6104 7047 8261 |
| 7895 8867 9993 | 9129 9471 9971 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0619 0909 1760 3743 6153 6881 7678 | 1564 2246 2988 4181 4579 4587 5879 |
| 9173 9316 9809 | 8365 8641 9903 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1729 3241 4799 5845 7127 8664 | 0009 1375 2659 4310 6307 8370 9427 |
| 0170 1761 3461 4851 5902 7157 8934 | 0176 1457 2788 4380 6386 8486 9657 |
| 0403 1852 3615 4934 5949 7396 8952 | 0255 1587 2845 4466 6396 8603 9666 |
| 0517 2004 3619 5061 6084 7429 9007 | 0293 1628 3037 4565 6486 8617 9688 |
| 0608 2005 3682 5067 6092 7556 9022 | 0441 1782 3058 4661 6562 8698 9761 |
| 0661 2168 3710 5094 6176 7573 9460 | 0657 1784 3063 4686 6889 8746 9778 |
| 0719 2465 3872 5149 6197 7578 9553 | 0773 1904 3354 4831 6977 8933 9785 |
| 0740 2477 3908 5230 6318 7668 9576 | 0836 2054 3361 5184 7089 8987 9836 |
| 0896 2572 4148 5233 6377 7753 9584 | 1044 2202 3529 5549 7090 9024 9973 |
| 0897 2870 4247 5368 6383 7923 9924 | 1086 2206 3818 5566 7436 9068 9978 |
| 1000 2917 4339 5428 6512 7938 | 1090 2341 3972 5580 7627 9227 |
| 1017 2947 4472 5429 6604 8098 | 1180 2478 4002 5736 7809 9235 |
| 1089 2961 4582 5492 6615 8371 | 1299 2488 4040 5776 7931 9276 |
| 1486 3012 4656 5668 6716 8521 | 1300 2546 4076 5795 8112 9331 |
| 1566 3064 4770 5836 7054 8560 | 1321 2590 4103 5865 8345 9381 |

# నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్‌లు రద్దు!

## తిరుమలలో దుకాణాదారులకు టిటిడి నోటీసులు




Office of the Executive Officer, Tirupati Devasthanams :: Tirumala
Dt.12/12/2022
NOTICE
In the Service of Lord Venkateswara
G Mallikarjuna
Dy. Executive Officer (F&R)

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు అవసరమైన సేవలందించే దిశగా అనాదికాలం నుంచి కొండపై ఏర్పాటుచేసుకున్న దుకాణాలు, హోటళ్ళు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలను నిబంధనల మేరకు నడుపుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం నోటీసులు జారీచేసింది. నిబంధనలు అతిక్రమించి స్థలాలను ఆక్రమించినా ,ఎక్కడైనా భక్తులు నడిచివెళ్ళేందుకు కేటాయించిన స్థలాలను దుకాణాదారులు,హోటళ్ళు యాజమాన్యం ఆక్రమించుకున్నా దాడుల సమయంలో గుర్తిస్తే లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందని నోటీసులో పేర్కొన్నారు. తాజాగా టిటిడి రెవెన్యూ,పంచాయతి విభాగాల ద్వారా ఎస్టేట్ అధికారి పేరుతో మంగళవారం దుకాణాదారులందరికీ టిటిడి ఈ నోటీసులు జారీచేయడం కొసమెరుపు. ఇప్పుడు కొండపై వ్యాపారాలు అంతంతమాత్రంగా జరుగుతున్న సమయంలో రెవెన్యూ,పంచాయతీ తమపై కొరఢా ఝుళి పించడం పెనంలో నుంచి పొయ్యిలో పడినట్లయిందనే చందంగా దుకాణాదారులు, వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండున్నరేళ్ళుగా కరోనా వైరస్ లాక్‌డౌన్‌తో తిరుమలలో పూర్తిగా వ్యాపారాలు మూసేశారు. ఆ సమయంలో టిటిడికి నెలవారీ అద్దె, విద్యుత్ బిల్లులు చెల్లించకతప్పలేదు. ఈ భారం తడిసి మోపిడైందనే గతంలో వ్యాపారులు మొరపెట్టారు. అయితే టిటిడి అద్దె వసూళ్ళు రాబట్టేందుకు చూసింది. ఈ సమయంలో గత ఏడెనిమిది నెలలుగా తిరుమలకు వస్తున్న సామాన్య భక్తుల సంఖ్య రెట్టింపైంది. సరాసరి రోజుకు 90వేలమంది వరకు భక్తులు ఏడుకొండలకు చేరుకుని శ్రీనివాసుడిని దర్శనం చేసుకుంటున్నారు. వీరిలో 40శాతంమంది భక్తులు ఏరోజుకారోజు కొండపైకి చేరుకుని పలు రకాల దర్శనాల టిక్కె ట్లుతో వెంకన్నను సంతృప్తికరంగా దర్శించుకుంటున్నారు. వ్యాపారాలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమలలోని ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, మినీ షాపింగ్ కాంప్లెక్స్, డిఎంబి సెంటర్, కల్యాణకట్ట, హెచ్‌టి సెంటర్, సిఆర్ఓ, టెలికాం కార్యాలయం ప్రాంతం ఇలా అనేకచోట్ల బొమ్మలు, దుస్తులు, హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, ఇంకా పలురకాల వ్యాపారాలు ఉన్నాయి. వీటన్నిటీని లైసెన్స్ కలిగిన దుకాణాదారులు నడుపుకుం టున్నారు. ఇటీవల కాలంలో కొందరు దుకాణాదారులు తమకు కేటాయించిన స్థలాల్లో గాక అతిక్రమించి బయటకు రావడంతో భక్తులు నడిచివెళ్ళలేని విధంగా వుందనే ఫిర్యాదులు టిటిడికి అందాయి. దీనిపై గతనెలలో విజిలెన్స్ వింగ్ విభాగం అధికారులు అనేక చోట్ల దుకాణాల ఆక్రమణలపై దాడులు చేయడం, ఆక్రమించుకున్న స్థలాల్లో ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకెళ్ళారు. వీటన్నిటిపై కొంత గందరగోళం తలెత్తింది. తదనంతర పరిణామాలతో టిటిడి అధికారులు ఆక్రమణలపై దుకాణాదారులకు నోటీసులు జారీచేయడం సంచలనంగా మారింది. తిరుమలలో ఎలాంటి దుకాణాలు నడుపుకుంటున్న దుకాణా దారులు, వాటి యజమానులు కేటాయించిన స్థలాల్లోనే వ్యాపారాలు చేసుకోవాలని, అతిక్రమిస్తే దాడులు జరిగిన సమయంలో దుకా ణాల్లో సరుకులు, వస్తువులు స్వాధీనం చేసుకుంటే తిరిగి ఇచ్చేది లేదని, టిటిడి రెవెన్యూ,పంచాయతి విభాగాల తుది నిర్ణయంతో దుకాణాలను, వాటి లైసెన్స్ లను రద్దుచేస్తామని నోటీసుల్లో పేర్కొ న్నారు. అయితే తిరుమలలో దుకాణా లకు కేటాయించిన స్థలం కంటే అధి కంగా అతిక్రమించి వ్యాపారాలు చేసుకుంటున్నారని, భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విజిలెన్స్ నిర్ధారణ చేసి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా నోటీసులు జారీ కావడంపై వ్యాపారులు అంతర్మ థనం చెందుతున్నారు. ఇప్పటికే తిరుమలలో లైసెన్స్‌లు లేకుండా అనధికారికంగా పలురకాల వ్యాపారాలు నడుపుకునే వారిపై దాడులు చేసి కట్టడి చేశారు. తాజాగా దుకాణాల స్థలాలు అతిక్ర మించి ఆక్రమించుకున్న లైసెన్స్‌కలిగిన దుకాణా దారులు, హాకర్ లైసెన్స్‌దారులు నిబంధనలు పాటించి, కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు నిర్వహించుకోవాలని రెవెన్యూ, పంచాయతి అధికారులు నోటీసులు.


ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డా॥నాగకిషోర్‌ను అభినందిస్తున్న వీసి రాజశేఖర్

## ఎఎన్‌యుకు ఉత్తమ హరిత వర్సిటీ ర్యాంకు

### ఐదేళ్లలో 150వ ర్యాంకు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు13, ప్రభాతవార్త:** అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి ఏకేటగిరిలోనైనా ర్యాంకులను సాధించడంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తన సత్తాను మరొకసారి చాటుకుంది. సోమవారం యూనివర్సిటీ ఆఫ్ ఇండోనేషియా జకార్తాలో విడుదల చేసిన హరిత యూనివర్సిటీ-2022 ర్యాంకుల్లో ఏఎన్‌యు ప్రపంచ యూనివర్సిటీల స్థాయిలో 246వ ర్యాంకు, దేశ స్థాయిలో 6వ ర్యాంకు సాధించగా ఏపిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ ఆఫ్ ఇండోనేషియా గడిచిన 16 ఏళ్ల నుంచి హరిత యూనివర్సిటీల ర్యాంకులను ఉచితంగా ప్రకటిస్తుందని పేర్కొన్నారు. ఏఎన్‌యు రెండేళ్ళ నుంచి దరఖాస్తు చేసుకుంటుందన్నారు. గత ఏడాది 291వ ర్యాంకు సాధించిన వర్సిటీ ఈ ఏడాది 246వ ర్యాంకు పొందిందన్నారు. మొత్తం 10వేల మార్కులకు 6కేటగిరిలో అంచనా వేసుకుని ర్యాంకులు కేటాయిస్తున్నారని ఏఎన్‌యుకు 7325 మార్కులు వచ్చాయన్నారు. ఈ ర్యాంకు పొందేందుకు వర్సిటీలో ఉన్న ప్రతీ ఒక్కరి కృషి ఉందన్నారు. వర్సిటీని హరితవనంగా ఉండటంతో పనిచేస్తున్న అందరిని అభినందిస్తున్నట్లు పేర్కొ న్నారు. వర్సిటీ గడిచిన 5ఏళ్ళలో సాధించిన ర్యాంకులకంటే ఇప్పుడు వచ్చింది ఉత్తమ ర్యాంకుగా పరిగణించవచ్చునని ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డా॥నాగకిషోర్ అన్నారు. ఈ సందర్భంగా నాగకిషోర్‌ను వీసి అభినందించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంతోషాన్ని రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ స్వరూపరాణి, శ్రీనివాసరెడ్డి, సిద్ధయ్య, దూరవిద్య డైరెక్టర్ డా॥ నాగరాజు, ఓఎస్‌డి ఆచార్య సునీత, ఆచార్య చెన్నారెడ్డి,ఆచార్య సంధ్యాకోల్, డా॥ సోమ శేఖర్ తదితరులతో పంచుకున్నారు.


తిరుపతి జిల్లా తడ మండలం కొండూరు వద్ద జలాశయాన్ని తలపిస్తున్న పంట పొలాలు

## ఇంకా నీటిలోనే వరి పంట, తీరప్రాంత గ్రామాల్లో రైతులకు తీరని నష్టం

**తడ, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తీరప్రాంత గ్రామాల్లో వరిపంట ఇంకా నీటిలోనే నానుతోంది. మాండోస్ తుపాను బీభత్సం అనంతరం ఇప్పటికీ పలు మండలాల్లో వరిపంట బయటపడలేదు. జిల్లా అధికార యంత్రాంగం అంతా నష్టాన్ని అంచనా వేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి వ్యవసాయశాఖ అధికారులు సిబ్బంది పంట పొలాలకు నేరుగా వెళ్లి పంట నష్టం వివరాలు సేకరిస్తామని చెప్తున్నారు. తీరప్రాంత గ్రామాల్లో మరోసారి తుపాను వస్తుందన్న సమాచారం రైతులను మళ్లీ భయ పెడుతోంది.పులికాట్ తీరప్రాంతంలోని అనేక పంట పొలాలు జలాశయాలను తలపిస్తున్నాయి.

ఒక్క తడ మండలంలోనే సుమారు ఆరువేల ఎకరాల్లో వరిపంట మునిగినట్లు రైతులు చెప్తున్నారు. మరో వైపు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వివిధ మండలాల అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ బాధితులను ఆదుకోవాలని ఆదేశా లిచ్చారు. నాయుడుపేట, గూడూరు డివిజన్‌లకు చెందిన రెవెన్యూ అధికారులు కూడా మండల స్థాయి నాయకులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తున్నారు.


సారె తీసుకెళుతున్న ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

## గంగమ్మకు శివయ్య 'సారె' సమర్పణ

**శ్రీకాళహస్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున గంగమ్మకు సారెను శాస్త్రోక్తంగా వేదమంత్రోర్చరణల మధ్య సమర్పించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు వైకాపా నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేయగా ఆలయ ఇఓ వికె సాగర్ బాబు పర్యవేక్షణలో సారె కన్నుల పండువగా మారింది. గతం కన్నా భిన్నంగా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఈ ఏడాది చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో ఏడుగంగమ్మల నిర్వాహకులు డ్రమ్ములను ఏర్పాటు చేసారు.డప్పుల మోతతో పట్టణం దద్దరిల్లింది. సుమారు వంద మందికి పైగా తట్టలను నెత్తి పెట్టుకొని బయలు దేరారు. ఏడు గంగమ్మల జాతర పురస్కరించుకొని గంగమ్మకు ఆలయం తరపున సారెను మంగళ వారం రాత్రి అత్యంత వేడుకగా తీసుకెళ్ళి సమర్పిం చారు. ఆలయంలోని అలంకార మండపంలో గం గమ్మలకు సారె, పూజా ద్రవ్యాలను సిద్ధం చేసి వేదపండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవా యిద్యాల నడుమ సారె పళ్ళాలను నేతలు, అధికారులు తలపై వుంచుకొని అంగరంగ వైభవంగా ఊరేగింపుగా ఆలయం నుండి పట్టణ పురవీధుల మీదుగా గంగమ్మ ఆలయానికి తీసుకొచ్చారు. గంగమ్మ ఆలయ పూజారులకు సారెను అందించారు. వేదపండితులు, ఆలయ అర్చకులు వేదమంత్రోర్చరణల మధ్య గంగమ్మకు శివయ్య సారెను సమర్పించి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఆలయాధికారులు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సూపరింటెండెంట్ సురేష్, విజయసారధి, వైకాపా నాయకులు పగడాల రాజు, నంద, పాలమంగళంరవి, స్వర్ణ మూర్తి, యానదయ్య, జయశ్యామ్,గోరా తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణకైలాసంలో 'గంగజాతర' సంబరాలు


పెండ్లిమండపం గంగమ్మకు వెండిఉరుపులతో అలంకరిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రంగా, శైవక్షేత్రంగా ప్రసిద్ధిపొందిన దక్షిణకైలాసమైన శ్రీకాళహస్తిలో ప్రతినెలా ఓధార్మిక కార్యక్రమం ప్రత్యేకతగా సాగుతోంది. ఈ ఏడాది జాతరకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఉంది. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ నేపథ్యంలో ఎంతో కాలంగా నగరి వీధిలో రోడ్డు దిగువన ఉన్న చాటింపు శిలను పైకి తెప్పించి పూజలు జరిపారు. ఆదివారం రాత్రి కన్నుల పం డువగా చాటింపు నిర్వహించారు. మాండూస్ తుఫాను వర్షంతో ముంచెత్తింది.అయినా లెక్క చేయక యువ కమిటిలు ఏర్పాట్లు చేపట్టారు. దేశంలోనే మంచు కాలం జాతర నిర్వహించే ఒకే ఒక ప్రాంతం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమంలోను దేవస్థానం భాగస్వామ్యం ఉంటోంది. మంచుకాలంలో పండుగనెల ధనుర్మాసం ప్రారంభానికి ముందు నిర్వహించే ఏడు గంగమ్మలజాతర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఏ ఏడాదికా ఏడాది జాతర సంబరాల్లో నిర్వాహకులు ప్రత్యేకతను ఆపాదిస్తున్నారు.యువకమిటీల సారధ్యంలో నిర్వహించే జాతరకు యువకులు అలంకారాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈఏడాది కూడా యువకమిటీలు చొరవచూపి భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. పదిహేను రోజులుగా ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. ఎవరికివారు తమ సొంతింటి కార్యక్రమంగా పాల్గొని సేవలందిస్తున్నారు. సాధారణంగా ఏడాదికోమారు నిర్వహించే కార్యక్రమాలు అప్పటికప్పుడు నిర్వహించి ముగించడం జరుగుతుంది. కానీ, శ్రీకాళహస్తిలోని గంగమ్మ కమిటీ నిర్వాహకులు అమ్మవార్లకు బంగారు వెండినగలను కూడా తయారుచేస్తున్నారు. ముఖ్యంగా పెండ్లిమండపం, సన్నిధివీధి గంగమ్మల నిర్వాహకులు భారీ ఎత్తున అమ్మవార్లకు బంగారు వెండి ఉరువులను తయారుచేయించడం గమనించదగ్గ విషయం. గత కొన్ని సంవత్సరాలుగా ఏడుగంగమ్మలకు దేవస్థానం సారెను అందించే సంప్రదాయాన్ని ప్రవేశపెట్టి అదో ఉత్సవంగా నిర్వహిస్తున్నారు. ఏడు గంగమ్మలకు సారెను అందించేందుకు మేళతాళాలు మంగళవాయిద్యాలు ఏర్పాటు చేస్తున్నారు. దేవస్థానం మరో అడుగుముందుకు వేసి అన్ని గంగమ్మలవద్ద విద్యుత్‌దీపాల అలంకరణలను చేపట్టడం గమనించదగ్గ విషయం. సారెను అందించేందుకు ముత్యాలమ్మ గుడివీధిలో మామిడితోరణాలు, అరటిచెట్లతో ఇరు వైపులా ముస్తాబులు చేశారు.

**పెండ్లిమండపం కమిటీ వినూత్న ఏర్పాట్లు:** శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్న ఏడుగంగమ్మల జాతరలో పెం డ్లిమండపం గంగమ్మ కమిటీ యువకులు తమ దైనశైలిలో ఏర్పాట్లతో పాటు కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. మంగళవారం పట్టణంలో ఈ కమిటీ హంగామా సృష్టించింది. ఈ ఏడాది అమ్మవారికి ఏర్పాటుచేసిన నగలను ప్రజలు వీక్షించే విధంగా ఊరేగింపులు నిర్వహించారు.డప్పుల మోతతో గగుర్పాటుకల్పించారు. గంగమ్మకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా రప్పించిన వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా మారింది.ఈ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి, తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు టౌన్ బ్యాంకు చైర్మెన్ శెట్టిపల్లి సురేష్ హాజరయ్యారు. ఇక సప్పరాల విషయంలో ఎవరికి వారు తమ ప్రత్యేకతను చాటుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఏడు ప్రాంతాల్లోని గంగమ్మలను ముత్యాలమ్మగుడివీధిలోని ఏడుగంగమ్మల ఆలయంవద్దకు చేర్చి అక్కడ పసుపుముద్దలతో అమ్మవారిని తయారుచేసి దీపం వెలిగించి బలిఇవ్వడం ఆనవాయితీ. మంగళవారం సాయంత్రానికే చుట్టుపక్కల గ్రామాల నుంచి బంధువులు పట్టణానికి చేరుకున్నారు. అయితే సప్పరాల విషయంలో ఎవరికి వారు రకరకాల సప్పరాను రూప కల్పన చేశారు.

## ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే సంక్రాంతి తరువాత ప్రత్యక్ష కార్యాచరణ

### ఎపి జెఎసి చైర్మన్ బొప్పరాజు




**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా, సక్రమంగా జీతాలు చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తుందని ఏపీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి (జెఎసీ)చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తీవ్ర ఆరోపణ చేసారు.మీడియాతో బొప్పరాజు మాట్లాడుతూ జీతాల ఆలసమైనా రెండేళ్ళుగా భరిస్తూ వస్తున్నామన్నారు, జీతాలు ఇవ్వాల్సిన సమయానికి ఇవ్వకుండా ఆలస్యం చేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.పెన్షనరుల విషయంలోను ప్రభుత్వం ఇబ్బంది పాలు చేస్తుందన్నారు.ఈ పరిస్థితి ఎప్పుడు లేదన్నారు. జీతాలు, పెన్షన్‌లు 20వ తేదీ అవుతున్నా ఇవ్వడం లేదన్నారు. జీతభత్యాలు కోసం ఉద్యోగులు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి తీసుకుని వచ్చారన్నారు. బకాయిలు అడగకూడదనే ప్రభుత్వం తమ జీతాలు ఆలస్యం చేస్తోందా అన్న అనుమానం కలుగుతోందన్నారు.ఒక ఉద్యోగి పదవి విరమణ చేయాలంటే భయపడుతున్నారన్నారు. ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా సీపీఎస్ రద్దు.ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ,జీతభత్యాలు చెల్లింపు చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిందన్నారు.ఇచ్చిన హామీని అమలు చేయమని అడుగుతున్నా ప్రభుత్వం పట్టించకోవడం లేదన్నారు.జీత భత్యాల కోసం ఉద్యోగులు,ఉపాధ్యాయులు రోడ్డున పడ్డ పరిస్థితులు రాష్ట్ర చరిత్రలో ఎన్నడైనా ఉందా అన్నారు. చరిత్రలో మొట్టమొదటిసారిగా జీతాలు,పెన్షనర్లు రోడ్లపైకి వచ్చిన పరిస్థితి ఎప్పుడైనా ఉందా? అని ప్రశ్నించారు.అంతేకాకుండా ప్రభుత్వానికి నడుమ సలహాసంప్రదింపుల విషయంలో మధ్యవర్తుల మనుకుంటూ వ్యవహారం నడుపుతున్న వారిలో ఉద్యోగుల పట్ల చులకన భావం ఉందన్నారు. ఉన్నతాధికారులు మాట్లాడేదానికి,మంత్రుల కమిటీ చెబుతున్నదానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఉద్యోగులు నిలదీస్తే కొందరు చులకనగా మాట్లాడుతున్నారనే అంశంపైన దృష్టి పెట్టామన్నారు. ప్రభుత్వం ఇక తమ సమస్యల విషయంలో నాన్చుడు వైఖరితో ఉంటే సహించేది లేదన్నారు.ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే సంక్రాంతి,తరువాత ప్రత్యక్ష ఉద్యమ కార్యచరణ సిద్ధమవుతామని తెల్చి చెప్పారు.



## ఆగమోక్తంగా శ్రీనివాస విశ్వశాంతి హోమం

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమాన్ని కాంక్షిస్తూ కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీనివాసవిశ్వశాంతి హోమం మంగళవారం ఉదయం వైఖానస ఆగమోక్తంగా ప్రారంభమైంది. ఈ హోమం ఆరంభసూచకంగా ఉదయం ధర్మగిరి వేదపాఠశాల ప్రాంగణంలో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, దీక్ష హోమాలు నిర్వహించారు. తొలుత విష్ణుహోమం చేపట్టారు. ఆ తరువాత యాగశాల వైదిక కార్యక్రమాలు, తీర్థప్రసాద వినియోగం చేశారు. ధర్మగిరి వేదపాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్య అవధాని ఆధ్వర్యంలో18వతేదీ వరకు 21మందిరుత్వికులు 7 హోమ గుండాలలో శ్రీనివాస విశ్వశాంతిహోమం నిర్వహించనున్నారు. ఈ హోమంలో భాగంగా ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి 12 వరకు, తిరిగిసాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8.30గంటల వరకు హోమ కార్యక్రమాలు జరుగుతాయి.

## 18నుంచి తిరుపతిలో జాతీయస్థాయి సంగీత సాహిత్య నృత్యోత్సవాలు

**తిరుపతి,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఆధ్వర్యంలో తిరుపతి మహతి కళాక్షేత్రంలో ఈనెల18నుంచి జరగనున్న జాతీయస్థాయి సంగీతసాహిత్య నృత్యోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. రాయలసీమకళాసంస్థ కార్యాలయంలో వ్యవస్థాపక ఛైర్మన్ దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి,సభ్యులు కెఎన్‌రాజా, టి.సుబ్రమణ్యంరెడ్డి, చంగారెడ్డి పాల్గొన్నారు. ప్రతిరోజూ ముఖ్యఅతిథులు ,కవులు,సాహితీవేత్తలుకు 70వేల రూపాయల శ్రీకృష్ణదేవరాయ పురస్కారాలు,జ్ఞాపికలు అందజేస్తామన్నారు.




బిర్యాని వడ్డిస్తున్న టిడిపి నాయకులు

## హిందూపురంలో రూ.2కే చికెన్ బిర్యానీ

### కోడిగుడ్డు, స్వీట్ కూడా.. బాలయ్య బిర్యానికి ఎగబడిన జనం

**హిందూపురం, డిసెంబరు 13 ప్రభాతవార్త:** చికెన్ అంటేనే మాంసాహారులకు ఎంతో ఇష్టమన్న సంగతి చెప్పాల్సిన పనిలేదు. అలాంటిది తెలుగుదేశంపార్టీ వారు 2 రూపాయలకే చికెన్ బిర్యాని ఇస్తున్నారని తెలుసుకున్న జనం వర్షాన్ని సైతం లెక్కచేయక ఎగబడడం శ్రీసత్యసాయిజిల్లా హిందూపురం పట్టణంలో మంగళవారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సారథ్యంలో మొబైల్ అన్నా క్యాంటీన్‌ను హిందూపురంలో గతంలో నెలకొల్పారు. విదేశాల్లో, స్వదేశంలో వున్న ఎన్‌టిఆర్ అభిమానులు ప్రత్యేక విరాళాలతో శకపురుషుని శతజయంతి ఎన్‌టిఆర్ పేరుతో అన్న క్యాంటీన్‌ను పట్టణంలో ఏర్పాటుచేసి ప్రతి రోజు మధ్యాహ్నం రెండు రూపాయలకే రుచికరమైన భోజనం అందిస్తున్నారు. క్యాంటీన్ ఏర్పాటుచేసి 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం బంపర్‌ఆఫర్ తరహాలో రెండు రూపాయలకే చికెన్ బిర్యానీతో పాటు కోడిగుడ్డు, స్వీట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ముందు రోజే ప్రకటించారు. దీంతో మంగళవారం మధ్యాహ్నం ప్రజలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బిర్యాని తినేందుకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వెంకన్న సేవలో వేదవర్ధనతీర్థ స్వామి

**తిరుమల,డిసెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం ఉడిపి శిరూర్ మఠాధిపతి వేదవర్ధనతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న వేదవర్ధన తీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికిచేరుకుని వెంకన్న మూలవిరాట్టునుదర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

మనిషి మృగంలా ప్రవర్తిస్తే
మృగం కంటే హీనుడవుతాడు.
-జాన్ లాసెటర్
-రవీంద్రనాథ్ ఠాగూర్

# మళ్లీ చైనా ఆక్రమణ కుట్రలు!

సరిహద్దుల్లో మరోసారి చైనా కాలు దువ్వుతోంది. తరచూ అందివచ్చిన అవకాశాలను మారణాయుధాలు అంటే తుపాకులు తరహా ఆయుధాలు కాకపోయినా సాంప్రదాయ బద్ధమైన ప్రాచీన ఆయుధాలు అంటే కత్తి,ముళ్ల కర్రలతో దాడులకు దిగుతోంది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దక్షిణచైనాలో భాగం అని బుకాయిస్తూ అవకాశం చిక్కినపుడల్లా ఆక్రమణలకు పాల్పడుతున్న చైనా సైనికులకు భారత్ బలగాలు గట్టిగానే బుద్ధిచెపుతున్నాయి. అయినా వంకరబుద్ధిని మార్చుకోని చైనా సైన్యం మరోసారి భారత భూభాగంలోకి చొరబడింది. సుమారు 300కిపైగా చైనా సైనికులు ఈఘర్షణల్లో పాల్గొన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్‌జిల్లాలో ఆర్మీసెక్టార్ పరిధిలోనికి చొచ్చుకు వచ్చారని భారత సైన్యం ధీటుగా ప్రతిఘటించిందని, ఏ ఒక్కరూ భారత్ తరపున చనిపోలేదని రక్షణమంత్రి స్వయంగా పార్లమెంటు ఉభయసభల్లో ప్రకటించారు. భారత సైనికులకంటే రెట్టింపుసంఖ్యలో చైనా సైనికులు గాయపడినా ఆ సమాచారాన్ని ఎక్కడా వెల్లడించేందుకు చైనా సాహసించడంలేదు. ఇప్పటికే భూటాన్‌సరిహద్దుల్లో ఉన్న ట్రైజంక్షన్‌వద్ద 73రోజులపాటు ప్రతిష్టంభన ఒక పర్యాయం, తూర్పులడక్‌లోని గాల్వాన్ లోయవద్ద జరిగిన సైనికులు ఎదురెదురు బాహాబాహీ జరిగిన సంఘటనలు మరిచిపోకముందే చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దీనికితోడు అరుణాచల్‌ప్రదేశ్ వెంబడి చైనాకు ఎక్కువ సరిహద్దు కలిగిఉంది. సుమారు 1400 కిలోమీటర్ల మేర సరిహద్దు ఉన్న అరుణాచల్‌ప్రదేశ్ వెంట తరచూ ఇలాంటి చొరబాట్లకు చైనా పాల్పడుతోంది. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌త్సే వద్దనే ఈ ఘర్షణలు జరిగాయి. ఈప్రాంతంలోనే ఇలాంటి సంఘటనలు గతంలో జరిగినా అక్కడి స్థానికుల సమాచారంతో సరిహద్దు భద్రతా దళాలు ఎప్పటికప్పుడు నిఘావేసి మరీ వాటిని తిప్పికొడుతున్నాయి. ఓపక్క దౌత్యపరమైన చర్చలతోనే పరిష్కారం అంటూ పైపైకి కపటప్రకటనలు జారీచేస్తున్న చైనా ఆచరణలో మాత్రం ఈ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దీనికితోడు జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తర్వాతనే ఈసరిహద్దు వెంబడి భారీగా సైన్యం మోహరించింది. వైమానిక స్థావరాలు, మిలిటరీ స్థావరాలను పెంచింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో వాస్తవానికి రెండుదశాబ్దాలుగా ఇరుదేశాల సైన్యం పెట్రోలింగ్ నిర్వహిస్తుంది. తవాంగ్‌సెక్టార్‌లో భారత్, చైనా సైన్యాలు ఎదురుపడటం ఇదేమీ కొత్తకాకపోయినా గతంలో జరిగిన ఘర్షణలు చిన్నవే. గల్వాన్‌లోయ ఘర్షణలో ఎప్పుడైతే 20 మంది సైనికులు వీరమరణం పొందారో అప్పటినుంచి భారత్ ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించింది. సరిహద్దుల్లో రోడ్లు నిర్మించి స్థావరాలను మౌలికవసరులను పెంచింది. అదే ఇపుడు చైనాకు కంటగింపుగా మారుతోంది. కొత్తగా ఈనెల 9వ తేదీ జరిగిన ఈ తవాంగ్‌ఘర్షణతో చైనా అప్రకటిత యుద్ధానికి కాలుదువ్వుతోందని, ముందు భారత సైన్యాన్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నట్లు స్పష్టంఅవుతోంది.గత ఏడాది ఆగస్టులో కూడా తూర్పులడక్‌లోని రించెన్‌లా ప్రాంతం వద్ద ఇరుదేశాల బలగాలు మరోసారి ఘర్షణకు దిగాయి. ఆ తర్వాత తొమ్మిదోతేదీ మళ్లీ మరోసారిచైనా సైనికులు కత్తులు, ముళ్లకర్రలతో దాడులకు దిగుతున్నారు. వాస్తవానికి 1972 వరకూ అరుణాచల్‌ప్రదేశ్‌ను ఈశాన్య ఫ్రాంటియర్ ఏజెన్సీగా పిలిచేవారు. ఈశాన్యంలోనే అతిపెద్ద రాష్ట్రంగా అరుణాచల్‌ప్రదేశ్‌ను పేర్కొంటారు. టిబెట్, భూటాన్, మైన్మార్‌లతో సరిహద్దులు ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌కు సరిహద్దు సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాయవ్య అరుణాచల్‌ప్రాంతంపై కన్నేసిన చైనా ఈసారి తవాంగ్‌నుంచి చొరబాట్లకు దిగుతోంది. భారత్‌లోకి చొరబడేందుకు ఈ ప్రాంతం ఎంతో అనువైనదిగా గుర్తించిన చైనా పదేపదే చొరబాట్లకు ప్రయత్నించినా భారత్ సైన్యం ధీటుగా ఎదుర్కొంటూ వస్తోంది. టిబెట్, బ్రహ్మపుత్రలోయ మధ్య ఉన్న కారిడార్‌లో తవాంగ్ భౌగోళికంగా కీలకమైన ప్రదేశం. ఈశాన్యభారత్‌లో భారత్ సుమారు 1.60లక్షలకోట్లతో అభివృద్ధిపనులు చేపట్టింది. అందులో కేవలం అరుణాచల్‌ప్రదేశ్‌లోనే 50 వేల కోట్లను ఖర్చుచేస్తున్నట్లు గుర్తించిన చైనాకు ఇది ఎంతమాత్రం మింగుడుపడటంలేదు. ఇప్పటికీ టిబెట్, భూటాన్‌ప్రాంతాలు తమ దక్షిణచైనాలోని భాగమని అరుణాచల్‌ప్రదేశ్‌ను ఎంతమాత్రం భారత్ ప్రాంతమని అంగీకరించబోమని చెపుతున్న చైనా వాదనకు ప్రధాన కారణం ఖచ్చితమైన సరిహద్దులు తేలకపోవడమే. ఇదే సాకుగా తీసుకుని చైనా ఎప్పటికప్పుడు తన వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ చొరబాట్లు, రెచ్చగొట్టేచర్యలకు పాల్పడుతోంది. ఈనెలలో జరిగిన తవాంగ్ ఘర్షణ కూడా ఈకోవలోనికి చెందినదే. సరిహద్దులోకి యుద్ధవిమానాలు, ప్రత్యేక ఆధునిక డ్రోన్లను పంపించి కొంతమేర భారత్ వణికించేందుకు ప్రయత్నించినా సరిహద్దు పూర్తిమొత్తం అప్రమత్తం కాకపోతే చైనా తరచూ ఇలాంటి కుట్రలు చేస్తుంది. దౌత్యపరమైన విధానాలతోపాటు అంతర్జాతీయ వేదికలపై భారత్ స్వరం మరింతపెంచాల్సిన అవసరం ఎంతో ఉంది. ఘర్షణ సంఘటన వెంటనే ఆప్రాంతంలో చక్కర్లు కొట్టిన యుద్ధవిమానం సరిహద్దుల్లో చైనా లెక్కకుమించిన స్థావరాలు, సిబ్బందిని మోహరించిందని కూడా గుర్తించి నివేదికను పంపించింది. ఈఘటనతో ఇపుడు ఈశాన్య ప్రాంతంలో భారత్ మరింతగా అప్రమత్తం కావాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికీఎప్పటికీ భారత్‌ను పూర్తిగా తన అదుపులోనే ఉంచుకోవాలన్న కుయుక్తులతో వ్యవహరిస్తున్న చైనాకు సమయానుసందర్భంగా గుణపాఠం చెప్పకపోతే భవిష్యత్తులో మన సరిహద్దులకు భద్రత ముప్పు మరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

> మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం,
> చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు
> కానీ మనిషిగా భూమి మీద బతకడం
> నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

> గతాన్ని సమీక్షించుకొనని వాడు,
> వర్తమానాన్ని ఆలోచించని వాడు,
> భవిష్యత్తుపై ఆశ లేనివాడు
> మనిషిగా మనలేడు.



పింట్రో

## ప్రజావాక్కు



### నిర్బంధాలు ఎందుకు?

చంద్రబాబు పని అయిపోయింది. ఆయనను ప్రజలు నమ్మరని మంత్రులు,రాజకీయ సలహాదారు సజ్జల, అధికార పార్టీ ఎమ్మెల్యేలునిత్యంవ్యర్థప్రేలాపనలు చేస్తున్నారు.నిజానికి చంద్రబాబు సభలకు వస్తున్న ఆదరణ చూసి ఆందోళనతోనే ఇలా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.చంద్రబాబు పని అయిపోతే ఆయన సభలకు వెళ్లవద్దని డ్వాక్రా మహిళలను, సంక్షేమ పథకాలు పొందుతున్న వారిని ఎందుకు కట్టడి చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి సభలే వెలవెలపోతున్నాయి. బలవంతంగా ప్రజలను తరలించినా వారు సభా కార్యక్రమం మధ్యలో వెనుదిరుగుతున్నారు. ఇదే నిజం! మరి ఎవరి పని అయిపోయినట్లు ప్రజలు నిర్ధారించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆరోపణలపై స్పందించరే?

టిటిడి గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు తిరుమలలో అవినీతి మాత్రమే మిగిలిందని దేవస్థానం పాలకమండలిపై తీవ్ర ఆరోపణలు చేశారు. అయినా అటు దేవస్థానం పాలకులు కానీ ప్రభుత్వంకానీ ఇంతవరకు ఆ ఆరోపణలను ఖండించలేదు. నిజానికి దేవస్థానం పాలన వ్యవహారశైలిపై నిత్యం పత్రికల్లో పలు విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. అర్చకులే అవినీతి జరుగుతుందని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నా ప్రభుత్వంమౌనం వహించడంతో ప్రజల్లోకితప్పుడు సంకేతాలు వెళతాయి.గతంలో పింక్‌డైమండ్‌పై అసత్యఆరోపణలతో ప్రభుత్వ ప్రతిష్టకు భంగంవాటిల్లిన వైనంప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని రమణ దీక్షితులు ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలి.ఆరోపణలు నిజం కాకుంటే వారిపై చర్యలు తీసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ బడులకు సౌరవిద్యుత్

తెలంగాణలో మన ఊరు-మనబడి అభివృద్ధి పనులు చేపట్టిన పాఠశాలల్లో సౌరవిద్యుత్ సౌకర్యంకల్పించాలని నిర్ణయించారు. పాఠశాల గదులపై సౌర ఫలకలు ఏర్పాటు చేసి రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. పాఠశాలల్లో విద్యుత్ నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు ఈ చర్య ఎంతగానో ఉపయోగపడుతుంది. పాఠశాలల నిర్వహణకు విడుదలవుతున్న నిధుల్లో అధికభాగం విద్యుత్ బిల్లుల చెల్లింపుకే సరిపోతున్నాయి.ఈవిధానంలో పాఠశాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందనుంది. విద్యుత్ కోతల భయం ఉండదు. నెట్ మీటరింగ్ విధానం ద్వారా మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌ద్వారా విక్రయించుకునే అవకాశం కూడాఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### గవర్నర్ నియంత్రించాలి!

రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నిత్యం మీడియా ముందుకు వచ్చి తన పరిధి దాటి మరీ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూరాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తిగా పాలనలో జోక్యం చేసుకుంటున్నారు. మరోవైపు రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర పాలనఅస్తవ్యస్తంగా సాగుతున్నాపట్టించుకోవడం లేదు. న్యాయస్థానం తీర్పులను, ఆదేశాలను గౌరవించడంలేదు.అమలు చేయడం లేదు. పలువురు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులు కోర్టు ధిక్కరణకుపాల్పడి న్యాయస్థానం ముందు తలలు వంచుతున్న దుస్థితి నెలకొంది. తప్పుడు సలహాలిస్తున్న సలహాదారులు మాత్రం బాధ్యత తీసుకోరు? ఈ నేపథ్యంలో గవర్నర్ ప్రేక్షక పాత్ర వహించడం సరికాదు! రాజ్యాంగ విలువలు కాపాడలేని గవర్నర్ తన విధి నిర్వహణపై ఒకసారి సమీక్షించుకోవాలి!

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గ్రూప్ 1 ఫలితాలెప్పుడు?

గ్రూప్1పరీక్ష నిర్వహించి దాదాపు రెండు నెలలు పూర్తవుతున్నా మెయిన్స్‌లిస్ట్ ఇంకా ప్రకటించకపోవడం టిఎస్ పిఎస్సీ నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. తాజాగా గ్రూప్ 4,జేయల్ నోటిఫికేషన్లు కూడా రావడం వల్ల నిరుద్యోగులు ఏ గ్రూపుకి ప్రిపేర్ కావాలో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు. గత పదేళ్లుగా వివిధ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు ఒకపక్క వరుస నోటిఫికేషన్లు రావడం,మరోపక్క కోర్టు కేసులతో ఫలితాలు ఆగడం తీవ్ర గందర గోళానికి గురి చేస్తున్నాయి. గ్రూప్1 ఫలితాలపై దాదాపు 20 కేసులు హైకోర్టులో పెండింగులో ఉండగా, వాటికి కౌంటర్ దాఖలు చేయాల్సిన టిఎస్‌పియస్సీ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోంది. మరోపక్క రాష్ట్ర సర్కారు సైతం కొత్తగా ఎస్టీ రిజర్వేషన్లను సైతం ప్రకటించి గ్రూపు 1ఫలితాల ప్రకటనకు మోకాలడ్డుతున్నట్టుగా అనిపిస్తోంది. ఇప్పటికైనాటిఎస్‌పియస్సీ గోవా యూపీఎస్సీ తీర్మానాన్ని స్ఫూర్తిగా తీసుకుని గ్రూప్1 మెరిట్ లిస్ట్‌ని వెంటనే ప్రకటించాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### వికలాంగులకు కోఆర్డినేటర్లు అవసరం

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామంలోని ప్రతి వికలాంగుల సంక్షేమం, విద్య,వైద్యం, ఆశ్రయం,ఆర్థిక,సామాజిక అంశాలను పరిశీలించడానికి గ్రామ ప్రతిమండల,జిల్లాస్థాయిలో వికలాంగుల కో ఆర్డినేటర్‌లను ప్రభుత్వం నియమించాలి. వికలాంగుల పొదుపు సంఘాలఏర్పాటు,2016వికలాంగుల చట్టంపై చైతన్య సదస్సులు నిర్వహించడం, అందరి మధ్య సహాయకారిగా వికలాంగులకో ఆర్డినేటర్‌లను ప్రభుత్వం నియమించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా


# ఇంధనరంగంలో స్వయం సమృద్ధి సాధించాలి

**ఈ ప్రపంచాన్ని నడిపించేది ధనంకాదు ఇంధనం.ఇంధనం లేనిదే ప్రపంచం లేదు.ఏదేశమైతే అధిక ఇంధన సామర్థ్యం కలిగిఉంటుందో ఆ దేశం అభివృద్ధిలో అగ్రగామిదేశంగా ముందుకు దూసుకుపోగలదు.ఇంధనకొరతను ఎదుర్కొనే దేశాలు అభివృద్ధిని సాధించలేవు.ఇంధన సామర్థ్యంగల దేశాలు ఇతర రంగాల్లో వెనుకబడి ఉన్నప్పటికీ తమకున్న ఇంధన సంపదతో సంపద సృష్టించుకుంటున్నాయి. చమురు ద్వారా లభించిన సంపదతో ప్రజల అవసరాలు తీర్చడం, ఇతర రంగాలపై దృష్టిసారించి అభివృద్ధి సాధించడం జరుగుతున్నది. భారతదేశంలో చమురు నిక్షేపాలున్నప్పటికీ అవి పెరిగిన జనాభా అవసరాలను తీర్చలేవు.కాబట్టి ఇతరదేశాలనుండి చమురు దిగుమతి చేసుకోవడం వలన అంతిమంగా ప్రజలపై భారంపడుతున్నది. ఇంధనరంగంలో స్వయం సమృద్ధిని సాధించాలన్న తపనఉండడం సహజం. కాని సహజ ఇంధన వనరులు మనం సృష్టించుకోలేం.సహజ ఇంధనవనరుల వాడకాన్ని తగ్గించుకోవాలి. సాంప్రదాయేతర ప్రత్యామ్నాయ ఇంధనవనరుల వినియోగంపై దృష్టి సారించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రకృతి మనకు ఎంతో అమూల్యమైన సంపదను వరంగా ప్రసాదించింది. అందులో భూగర్భ సంపద కూడాఒక ప్రధానమైన సహజ సంపద. భూగర్భంలో అనేక విలువైన సహజ నిక్షేపాలున్నాయి. ఈ సహజ సంపదను వెలికితీసి ప్రజల అవసరాలకు పొదుపుగా వినియోగించడంలోనే మానవ విజ్ఞత ప్రస్ఫుటమవుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన సహజ ఇంధన వనరులను సద్వినియోగం చేసుకోవాలి. భవిష్య అవసరాలదృష్ట్యా ఇంధన వనరుల సక్రమ నిర్వహణ ఎంతో అవసరం. భారతదేశ ఇంధన సామర్థ్యాన్ని, వినియోగాన్ని, ఇంధన రంగంలో సాధించిన విజయాలను, భవిష్యత్తులో ఎదురయ్యే ఇంధన సమస్యలను ఎలా అధిగమించాలో వివరించడానికి బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బి.ఇ.ఇ) ప్రతీ యేటా డిసెంబర్ 14వ తేదీన జాతీయ ఇంధన వనరుల పరిరక్షణ దినోత్సవం జరుపుతున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఇంధన వినియోగదారులు కూడా ఇంధన వనరులను పొదుపుగా వాడుకుని, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంపై దృష్టి సారించడానికి ప్రయత్నించాలి. ఈ ప్రపంచాన్ని నడిపించేది ధనంకాదు ఇంధనం.ఇంధనం లేనిదే ప్రపంచం లేదు. ఏ దేశమైతే అధిక ఇంధన సామర్థ్యం కలిగిఉంటుందో ఆ దేశం అభివృద్ధిలో అగ్రగామి దేశంగా ముందుకు దూసుకుపోగలదు. ఇంధన కొరతను ఎదుర్కొనే దేశాలు అభివృద్ధిని సాధించలేవు. ఇంధన సామర్థ్యం గల దేశాలు ఇతర రంగాల్లో వెనుకబడి ఉన్నప్పటికీ తమకున్న ఇంధన సంపదతో సంపద సృష్టించుకుంటున్నాయి. చమురు ద్వారా లభించిన సంపదతో ప్రజల అవసరాలు తీర్చడం, ఇతర రంగాలపై దృష్టి సారించి అభివృద్ధి సాధించడం జరుగుతున్నది. భారతదేశంలో చమురు నిక్షేపాలున్నప్పటికీ అవి పెరిగిన జనాభా అవసరాలను తీర్చలేవు. కాబట్టి ఇతర దేశాల నుండి చమురు దిగుమతి చేసుకోవడం వలన అంతిమంగా ప్రజలపై భారం పడుతున్నది. ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించాలన్న తపన ఉండడం సహజం. కాని సహజ ఇంధన వనరులు మనం సృష్టించుకోలేం.సహజ ఇంధనవనరుల వాడకాన్ని తగ్గించుకోవాలి. సాంప్రదాయేతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంపై దృష్టి సారించాలి. మండించడం వలన శక్తిని విడుదల చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. శక్తి విడుదల ఆయా పదార్థాల స్వభావంపై ఆధారపడి ఉంటుంది.పునరుత్పాదకేతర శక్తి వనరులను ఒకసారి వినియోగించిన తర్వాత పునర్వినియోగానికి పనికిరావు. వీటిని సహజ ఇంధన వనరులు అంటారు. శిలాజ ఇంధనాలు ఈ కోవలోకి వస్తాయి.ఇవి భూగర్భంనుంచి లభిస్తాయి. బొగ్గు, ఆయిల్ నిక్షేపాలు భూగర్భం నుండి లభిస్తాయి. పెట్రోలు, డీజిల్, సహజ వాయువు,బొగ్గు తదితర సహజ ఇంధన వనరులను భూగర్భంనుండి వెలికితీసి వాటిని ఇంధనంగా వినియోగంలోకి తీసుకురావడం జరుగుతున్నది. ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది.వంద సంవత్సరాలక్రితం ప్రపంచ జనాభా సుమారు 200కోట్లు కాగా భారతదేశ జనాభా సుమారు 25కోట్లు. ప్రస్తుత ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరువలో ఉంది. భారత జనాభా కూడా క్రమేపీ పెరుగుతూ 140 కోట్లకు చేరింది. జనాభా పెరిగినంత మాత్రాన భూగర్భ ఇంధన వనరులు పెరగవు.పెరిగినా జనాభా అవసరాలను తీర్చడానికి ఇప్పటికే సహజ ఇంధన వనరులను విరివిగా ఉపయోగించడం జరిగింది. పారిశ్రామికరణ, సాంకేతిక విప్లవంవలన అనేక రంగాలు ముందుకు దూసుకుపోతున్నాయి. రవాణా సౌకర్యాలు ఆధునిక రూపం సంతరించుకున్నాయి. రోడ్డు, రైల్వే, వాయు ప్రయాణాలు పెరిగాయి. వ్యవసాయం, పరిశ్రమలు,సర్వీసురంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రవాణా వ్యవస్థ ఊపందుకుంది. వాహనాల సంఖ్య పెరిగింది.ఇంధన వనరుల వాడకం విపరీతంగా పెరిగింది. సహజ




ఇంధన వనరులు తరిగిపోతున్నాయి. భవిష్యత్తులో ఇంధన అవసరం లేని రంగమంటూ ఏదీ ఉండదు. అధికంగా వినియోగంలో ఉండి,వేగంగా హరించుకుపోయేవి సంప్రదాయశక్తివనరులు.బొగ్గు, సహజ వాయువు, చమురు, జలవిద్యుత్ వంటివి సమీప భవిష్యత్తులో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.అణువిద్యుత్ ప్రజల అవసరాలను తీర్చగలిగినా, అణురియాక్టర్ల వలన జరగబోయే ప్రమాదాలు ఎంత భయంకరంగా ఉంటాయో గతాన్ని విశ్లేషిస్తే అవగతమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఇంధన అవసరాలు పెరిగాయి. ప్రస్తుతం లభ్యమయ్యే శిలాజ ఇంధనాలు తరిగిపోతున్నాయి. కాబట్టి అంతా సౌరశక్తి వైపు మారాలి. సౌరశక్తి మూడవ అతిపెద్ద పునరుత్పాదకశక్తివనరు. ప్రపంచంలో ప్రతీఒక్కరు ఒక సంవత్సరంలో ఉపయోగించే ఇంధన శక్తిని కేవలం ఒక గంట వ్యవధిలో సూర్యరశ్మి నుండి పొందవచ్చు. పైగా సూర్యరశ్మి ఉచితంగా సమకూరుతుంది. పవనశక్తి వలన వేలాది మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. భూగర్భంలో ఏర్పడిన ఇంధనాలు తరిగిపోతున్నాయి. భూగర్భ ఇంధనాల వలన కర్బన ఉద్గారాలు వెలువడి వాతావరణ కాలుష్యం పెరిగిపోవడం, పర్యావరణం దెబ్బతినడం వంటి సమస్యలవలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పైగా ప్రస్తుతం లభిస్తున్న ఇంధన వనరులు భవిష్య అవసరాలకు సరిపోవు. తరిగిపోతున్న సహజ ఇంధనవనరుల వినియోగాన్ని కనీస స్థాయికి తగ్గించాలి. భవిష్య అవసరాల నేపథ్యంలో మనదేశం కూడా సాంప్రదాయేతర ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై మరింతగా దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడింది. ఇంధన దుబారా తగ్గించడానికి కేంద్రం 2002వ సంవత్సరం నుండి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.ఇంధన కొరతను అదిగమించడానికి ఇంధనాన్నిపొదుపుగా వాడాలి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం గల, తక్కువ కాలుష్య ప్రభావం ఇంధనాలను వినియోగించాలి. పెట్రోల్, డీజిల్ బదులుగా సౌరశక్తిని వినియోగించడం వలన సాంప్రదాయ ఇంధన వనరులను పరిరక్షించవచ్చు. ఇంధన పొదుపును పాటించాలి. మనదేశంలో నేటికీ బొగ్గువలనే అధికశాతం ఇంధనఅవసరాలు తీరుతున్నాయి.చమురు కోసం ఇతర దేశాల మీద ఆధారపడవలసిన అవసరం ఏర్పడింది. ఇతర దేశాల మీద చమురు దిగుమతుల కోసం ఆధారపడడం వలన ఆర్థికస్వావలంబన సాధ్యంకాదు. హాంకాంగ్,నార్వే, డెన్మార్క్, ఫిన్లాండ్, నెదర్లాండ్, గ్రీసు, స్వీడన్ లాంటి దేశాల్లో పెట్రోలు ధరలు అధికంగా ఉన్నాయి. మనదేశంలో కూడా గ్యాస్, పెట్రోల్, ధరలు పట్టపగలే చుక్కలను చూపిస్తున్నాయి. క్రూడాయిల్ కోసం మనదేశం ఇతర దేశాలపై ఆధారపడడం వలన, దేశంలో ఇంధన అవసరాలు పెరగడంవంటి పరిణామాల నేపథ్యంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంధన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలి. చైనా తర్వాత క్రూడాయిల్ దిగుమతిలో ఇండియాదే అగ్రస్థానం. భారతదేశం 85 శాతంపైగా ఇంధన అవసరాలకు ఇతర దేశాలపై ఆధారపడి ఉంది. ఇరాక్, సౌదీఅరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ల నుండి భారతదేశం ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నది.రష్యా,ఉక్రెయిన్ యుద్ధం వలన భారతదేశం వ్యూహాత్మక వైఖరి అవలంబించడం వలన తక్కువ ధరకు చమురు దిగుమతి చేసుకుంటున్నది. ఇది ఇతర దేశాలకు కంటగింపుగా మారింది.ప్రస్తుతం మనం వినియోగిస్తున్న చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అగ్రదేశాలు ఇతర దేశాలు బలహీనతలను ఆసరాగా తీసుకుని,ఆయా దేశాల చమురు నిక్షేపాలపై కన్నేశాయి. ఆయా దేశాల ఆర్థిక అవసరాలను, బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆర్థికసహాయం పేరుతో వాటిని గుప్పెట్లో పెట్టుకుంటున్నాయి. వర్ధమాన దేశాలు, పేద దేశాలు చమురును అధిక ధరలకు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.రష్యా,ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో పలు ప్రపంచ దేశాలు ముఖ్యంగా యూరోపియన్ దేశాలు తీవ్రమైన చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి.జర్మనీ కూడా రెన్యూవబుల్ ఎనర్జీ సామర్థ్యం పెంపు కోసం ప్రయత్నిస్తున్నది.ఇకనైనా భారత దేశంతోసహాప్రపంచమంతా శిలాజ ఇంధనాలవాడకాన్ని తగ్గించి కాలుష్య రహితమైన ఇంధనాల వైపుదృష్టి సారించాలి. ఉచితంగా లభించే కాలుష్యరహితమైన సౌరశక్తి మాత్రమే భవిష్య అవసరాలను తీర్చగలదు. చైనా 340గిగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలో అత్యధిక సౌరశక్తి ఉత్పాదక దేశంగా అవతరించింది. చైనా సోలార్ పరికరాల మీద అధిక మొత్తం ఖర్చుచేస్తున్నది. 2025నాటికి చైనాలో 33శాతం విద్యుత్‌ను పునరుత్పాదక శక్తివనరుల నుండే వినియోగించాలనే ఆలోచన చేస్తున్నది. భారతీయ సౌరశక్తి వినియోగం 57గిగావాట్లు. భూగర్భ ఇంధన సంపద అడుగంటుతున్న నేపథ్యంలో భారత దేశం ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలను అన్వేషించాలి. ●

# పేద విద్యార్థుల విద్యకు పెద్దపీట

వి.వి.రమణ

ఒక దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో విద్యావిధానంలో అమలుపరిచే నవీకరణ విధి విధానాలు ఎంతో ముఖ్యమైనవి. వాటిని ఎంతో పటిష్టంగా అమలు పరచాలి. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే ఆ దేశంలోని విద్యావిధానాన్ని నాశనం చేస్తేచాలు. తరువాత ఆ దేశం అభివృద్ధి చెందాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఎవరూ చెప్పలేరు. రాబోయే రోజులలో రాష్ట్రం గొప్ప అభివృద్ధిలో ముందుకు అడుగులు వేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో ఎన్నోరకాల సంస్కరణలు చేసింది. ఈ సంస్కరణలోని విధి విధానాలను ఎంతో పటిష్టంగా అమలుపరుస్తున్నది. నాడునేడు తొలి దశ కింద 15715 స్కూళ్లలో సదుపాయాలను కల్పించగా గతేడాది ఆగస్టు 16న సిఎం జగన్ వీటిని జాతికి అంకితం చేశారు. ప్రస్తుతం రెండో విడత నాడు-నేడు పనులు జరుగుతున్నాయి. రెండవ భాగంలో స్కూళ్లతో పాటుగా కాలేజీలు, హాస్టళ్లు, భవిత కేంద్రాలు, డైట్‌తోపాటు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు కూడా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి. ఇవి తొలివిడతతో కలుపుకొని 61,661 విద్యాసంస్థలు అభివృద్ధివైపు పయనిస్తుంది. అంతేకాకుండా ప్రాథమిక తరగతి నుండి ఇంటర్ వరకు అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థులను పాఠశాలకు రప్పించి వారికి మంచిక్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. మరో విషయాన్ని గమనించినట్లయితే ఉన్నత విద్య చదవాలన్న ఆసక్తి కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనిస్తుంది. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం సహాయం అందిస్తుంది. ఈ పథకాలు పొందేందుకు అర్హత ఉన్న విద్యార్థులు అన్ని కోర్సులకు చెల్లించే ఫీజును తిరిగి విద్యార్థులకే చెల్లించాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు. అంతేకాకుండా మొన్నటివరకు చాలా పాఠశాలల్లో



ఒక్కొక్క ఉపాధ్యాయుడు 18 రకాలు లేదా పదిరకాల సబ్జెక్టులను బోధించే పరిస్థితి ఉండేది. దీనివలన ఆ ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో ఏ సబ్జెక్టుపై కూడా పట్టు ఉండని పరిస్థితి ఉన్నది. అందువలన విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందివ్వలేని సమస్యలు ఎదురయ్యాయి. అలాంటి పరిస్థితి రూపుమాపడానికి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చింది. దీంతో ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను సమీపంలో ఉన్న హైస్కూల్లో విలీనం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో చేస్తున్న అనేక రకాల సంస్కరణలో మరొకటి ఇంటర్ విద్యను పాఠశాల విద్యను కలిపి ప్లస్2 చేయడం. ఇది కూడా ఈ విద్యాసంవత్సరం నుండి అమలులోకి వచ్చింది. వచ్చే విద్యాసంవత్సరం నుండి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. దీని వలన మూడవ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు విద్య ఒకే చోట దొరుకుతుంది. విద్యావిధానంలో మరోసంస్కరణను పరిశీలించినట్లయితే పేద విద్యార్థులకు విద్యను అందించే క్రమంలో ప్రభుత్వం విద్యాకానుకలో భాగంగా ఈ ఏడాది 4.70 లక్షల మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు, దాదాపు 50వేల మంది టీచర్స్‌కు 665కోట్లతో 5.18 లక్షల ట్యాబ్‌లను ప్రభుత్వం పేద విద్యార్థులకు అందించనున్నది. ప్రస్తుతం చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులు 2025నాటికి పదవ తరగతి సిబిఎస్సీ బోర్డుద్వారా పరీక్షలు రాయడానికి సిద్ధం అయ్యేటట్లు ఈ ట్యాబ్‌లో బైజూస్ ఆన్‌లైన్ కంటెంట్ అప్లోడ్ చేసి ఉంటుంది.ఇది విద్యార్థులకు ప్రభుత్వంద్వారా ఉచితంగా అందుతుంది.పాఠశాల సెలవు దినాలలో సైతం ఈ కంటెంట్‌ను విద్యార్థులు రిపీట్ చేసుకొని వినవచ్చు.దీనిద్వారా పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది.ఏదేశమైనా ఏప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవాలంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం.ఈ మార్పులద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారాగొప్ప మార్గాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ●

# గల్ఫ్ దేశాలతో చైనా మైత్రి

కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల కాలంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అనేక దేశాలను చుట్టిరావడం తెలిసిందే. మొన్నటికి మొన్న మంగోలియాతో సయోధ్య కొన్ని ఒప్పందాలు చేసుకుంది. ఈ మధ్యనే సౌదీకి వెళ్లి సహకారాత్మక ధోరణి ఉండాలి అని చైనా చెప్పడం, సౌదీని ఎక్కడా లేని ప్రేమతో ఆ దేశాన్ని పొగడటం జిన్‌పింగ్‌కే దక్కింది. వాస్తవానికి గల్ఫ్ సహకార మండలి లేక సమాఖ్య దేశాలతో ఎంతో మిత్రభావంతో ఉంటే అంత మేలు. అది గ్రహించే అతను ఆ దేశంలో పర్యటించారు. ముఖ్యంగా పెట్రోలు, అక్కడ విపరీతంగా పండే ఖర్జురాలు ఆ సమాఖ్యలో ఎక్కువగా ఉన్నాయి. మొత్తం గల్ఫ్ సహకార మండలి అంతా అత్యంత ధనవంతమైన సమాఖ్య. అందుకే అని సహజ భాగస్వాములని ఉటంకించారు. ఆయన మాటలలో ఎక్కువగా ఐక్యత అనేది స్పష్టంగా గోచరిస్తోంది. ఇదే ఐక్యత భారత్ పట్ల ఎందుకు చూపడం లేదో అర్థం కాని ప్రశ్న. అభివృద్ధి, భద్రత వీటిలో గల్ఫ్ సహకార సమాఖ్యలో చైనా భాగస్వామి కావాలని కోరారు. ముఖ్యంగా ఇంధన కొరకు చైనా గల్ఫ్‌తో సహకరించుకునే ధోరణిలో మాట్లాడుతోందనిపిస్తోంది. దేశాలను నడిపేది ఇంధనం కనుక వాటిపైనే ఎక్కువ దృష్టిని పెట్టింది. అభివృద్ధికి చైనా ఆయా దేశాలతో చెప్పాలని పనిలేదు. అవి అన్నీ విశేషమైన ఆర్థిక ప్రగతిలో సుస్థిరతతో ఉన్నాయి. కొవిడ్ సమయంలో కూడా వాటి ఆర్థిక స్థిరత్వానికి ముప్పు ఏర్పడలేదు. గల్ఫ్ సహకారం అంటేనే దేశాలు కొత్త పుంతలు తొక్కుతాయి. చైనా అధ్యక్షునికి ఈ గల్ఫ్ సమాఖ్య పూర్తి చేయూత నిచ్చింది. గగన విహారంలో, భాష సంస్కృత రంగాలలో చైనా వీటి సహకారం కోరింది. సహజ భాగస్వాములు అని చైనా చెప్పడం వెనుక దాని అంతర్యం బోధపడుతోంది. ఆసియాకు అది దక్షిణ ఆసియాకు సమీపంలో ఈ గల్ఫ్ దేశాలు ఉన్నాయి. ఈ దేశాలు ఎక్కువగా స్నేహాన్ని, సఖ్యతను కోరుకుంటాయి. వీటికి చైనా కంటే అగ్రదేశం అమెరికాతోనే కాస్త సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధాల కంటే మిన్నగా మెరుగు పరచుకోవడానికి జిన్‌పింగ్ ఇటీవల దేశాల పర్యటన మొదలైన అన్ని దేశాలతో సఖ్యత, సుస్థిర అభివృద్ధి అనే బోధచేస్తున్నారు. జిన్‌పింగ్ పర్యటనను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. అమెరికా నుంచి గల్ఫ్ సహకార సమాఖ్యకు సాంకేతిక సౌలభ్యం ఉంది. అది చూసే చైనా సాంకేతికతపై దృష్టి పెట్టింది. గల్ఫ్ దేశాలలో



ఎక్కువగా వాణిజ్య లాభాలు ఉంటాయి. ఆ దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం తక్కువ. ఇప్పటికే గల్ఫ్ దేశాలలో భారతీయులు గణనీయంగా పనిచేస్తున్నారు. అందుకు గల్ఫ్ సహకారం ఉంది. అక్కడి భారతీయులకు ఏ ఇబ్బంది లేదు.వారు ఆ దేశ వాసులతో ఇమిడిపోయారు. వారి సంస్కృతిలో భాగస్వామ్యం కూడా అయినారు. అన్ని సంస్కృతులను గౌరవించేది భారత్ ఒక్కటే. అందుకే భాష, సంస్కృతిపై కూడా మేము స్పందిస్తాం అని జిన్‌పింగ్ చెప్పడం గమనార్హం. మొత్తానికి గల్ఫ్ సహకార మండలిలో ఒక కొత్త ఒరవడిని సృష్టించామని, గల్ఫ్ మండలికి మా చేయూత ఎప్పుడూ ఉంటుందని జిన్‌పింగ్ పేర్కొన్నారు. జిన్‌పింగ్ తన సౌదీ అరేబియా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్నారు. అంతకుముందు కూడా జిన్‌పింగ్ చైనా-అరబ్బు దేశాల సదస్సులో పాల్గొన్నారు. ఇక్కడ చైనా ఒక్కటే ఆలోచిస్తోంది. ఆసియా ఖండంలో స్పష్టమైన, దృఢమైన రాజ్యంగా ఉండాలని అభిలాషిస్తోంది. అందుకు అనుగుణంగానే రాజ్యాల సఖ్యత, రాజ్యాల పర్యటన చేస్తోంది. క్యూబా, మంగోలియా దేశాల పర్యటనలో ఉన్న ఉద్దేశం ఇదే. ఇంధనానికి తమ ప్రజలు ఇక్కట్లకు గురికాకుండా చైనా వీటితో సహకారాత్మక విధానాన్ని అవలంభించింది. అలానే అభివృద్ధి అనే నినాదం కూడా చైనా చెప్పడం ఆశ్చర్యం. అభివృద్ధి అనేది దేశంలో ఉండే వనరులను అనుసరించి ఉంటుంది. గల్ఫ్‌లో మిక్కుటంగా వనరులు ఉన్నాయి. అక్కడ అంతా అభివృద్ధే. గల్ఫ్ సహకారానికి డబ్బు ప్రధానం కాదు. స్నేహం ముఖ్యం. ఒప్పందాలు ముఖ్యం. ఒకపక్క ఒప్పందాలు చేసుకొని వాటికి తిలోదకాలు ఇవ్వడం సరికాదు. గతంలో భారత్‌తో పంచశీల ఒప్పందం చేసుకొని, ఒప్పందంలోని మాటలకు, అంశాలకు తూట్లు పొడిచి దాడి చేయడం చైనాకే దక్కింది. అందుకే గల్ఫ్ సహకార సమాఖ్య చైనా విషయంలో సహకారాత్మక ధోరణి అనుసరించినా నిశితంగా చైనాపై ఓ కన్నువేసి ఉంటుంది. గల్ఫ్‌దేశాలలో ఎక్కువగా భారతీయులు ఉండటం చైనా సహించలేక మా సంస్కృతి, భాష కూడా గొప్పవి అనే విధంగా ఒప్పందంలో వీటిని చేర్చింది. దేశాల మైత్రి అనేది ఒప్పందాలకు అనుగుణంగా, పారదర్శకంగా ఉండాలి. ఒప్పందాలకు కట్టుబడాలి. అప్పుడే దేశాల మధ్యమైత్రి చిగురిస్తుంది. దేశాల మధ్య దీర్ఘకాలం మైత్రి అంటే ఇండియా, రష్యాలదే. ఇప్పటికి ఈ రెండు దేశాలు తమ మైత్రిని కాపాడుకుంటున్నాయి. అలాగే చైనా చేసే ఈ పర్యటన సత్ఫలితాలు ఇస్తే మంచిదే బెడిసి కొడితే చైనాను విశ్వంలో ఏ దేశం నమ్మదు, చైనా ప్రకటనలకు విలువ ఉండదు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మంత్రి రజనీకి సిఎం జగన్ అభినందన



చిలకలూరిపేట, డిసెంబర్ 13 ,ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం ఇటీవల వారణాసిలో నిర్వహించిన సదస్సులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు రెండు అవార్డులను అందించారు.ఆ సదస్సులో పాల్గొన్న రా ష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి యంటి కృష్ణబాబులు ఈ అవార్డులను అందుకున్నారు. ఈ రెండు అవార్డులు టెలీకన్సల్టేషన్, విలేజ్ హెల్త్ క్లీనిక్ నిర్వహణకు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానిక అందించింది. కాగా మంగళవారం సచివాలయంలోముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార ్యదర్శి యంటి కృష్ణబాబులు కలిసి ఆవార్డును చూపించారు. వీరిద్దరిని ముఖ ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు.



సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అంశాలపై వైద్య, ఆరోగ్య, విద్యా,మహిళా, శిశు సంక్షేమశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## 15 నుంచి ఏఎన్‌యు యువజనోత్సవాలు

### - ప్రతీ అనుబంధ కళాశాల పాల్గొనాలని వర్సిటీ ఆదేశం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు13, ప్రభాతవార్త: వర్సిటీ యువజనోత ్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు యువజనోత్సవాల కన్వీనర్ ఆచార్య కె.సునీత వెల్లడించారు. మంగళవారం యువజనోత్సవాల ఏర్పాట్లపై ఆమె మాట్లాడారు. వర్సిటీలో పరిధిలో అంతర కళాశాలల యువజనోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ యువజన ఉత్సవాలలో ప్రతీ కళాశాల పాల్గొని విద్యార్థుల్లో దాగిఉన్న సాంస్కృతిక ప్రతిభను వెలికితీసేందుకు ఈ యువజనోత్సవాలు దోహపడతాయని అన్నారు. యువజనోత్సవాలలో పాటలు, డాన్స్, రంగస్థలం, ఫైన్ ఆర్ట్స్, లిటరరీ ఈవెంట్‌లలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. యువజనోత్సవాలలో యూనివర్సిటీ అనుబంద కళాశాలలు అన్నీ తప్పనిసరిగా భాగస్వాములు కావాలన్నారు. వర్సిటీ అనుబందగా ఉన్న కళాశాలకు యువజనోత్సవాలలో పాల్గొనే అంశాన్ని తప్పనిసరి చేసేందుకు వర్సిటీ సిద్ధమైంది. గతంలో వర్సిటీ అనుబందంగా ఉన్న కళాశాలల్లో 200పైగా కళాశాలలు యువజనోత్సవాలలో పాల్గొనేవి. కానీ నేడు వాటి సంఖ్య 50లోపే ఉండటం పట్ల విద్యార్థుల్లో ఆసక్తి సన్నగిల్లుతోంది. వారిలో దాగిఉన్న కళలను ఇటువంటి ఉత్సవాలలో ప్రదర్శించేందుకు అవకాశాలు లేకుండాపోతున్నాయనే భావనలో విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల ఆసక్తిని పరిగణలోకి తీసుకున్న యూనివర్సిటీ అధికారులు అన్ని కళాశాలలు పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా మంగళవారం యువజనోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ప్రారంభకార్యక్రమానికి ముఖ్యఅ తిధిగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి స్పెషల్ ఛీఫ్ గెస్టగా పాల్గొంటారని అన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యువజన, క్రీడా, సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్.కె.రోజా, ప్రముఖ హీరో సంపూర్ణేష్‌బాబులు పాల్గొంటారని సునీత తెలిపారు. ఈ సందర్భంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ డా॥నాగకిషోర్, కమిటీ సభ్యులు వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ధూళిపాళ్ల

పెదకాకాని.డిసెబంర్.13,ప్రభాతవార్త: పెదకాకాని మండలగ్రామాలలో నీటమునిగిన వరిపంట పొలాలను వర్షంలో తడుస్తూ.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని .రైతులను.కౌలురైతులను ప్రభుత్వం అదుకొవాలని.తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే





కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని ఉప్పలపాడు,వెంకటకృష్ణాపురం,గోళ్లమూడి,పెదకాకాని గ్రామాల్లో నీట మునిగిన వరిపొలాలను ఆయన పరిశీలించారు.పొన్నూరు నియోజకవర్గంలో తడిసినధాన్యాని వెంటనే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని.ఉప్పాలపాడు గ్రామంలో పర్యటిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్‌ను కలిసి పడిపోయిన పంటపొలాలును అధికారులు లనుపంపించి.వెంటనే నష్టపరిహరం అంచనా వేసి అర్హులకు పరిహారాని అందచేయాలని కొరారు.ఈకార్యక్రమంలో పెదకాకాని మండల అధ్యక్షుడు వలివేటి మురళి,మాజీశివాలయం ఛైర్మన్ దర్శి భాస్కరరావు,పెదకాకానిగ్రామప్రధానకార్యదర్శి బొయిపాటి రామోహన్,రైతువిభాగం నాయకుడు రామిరెడ్డి,ప్రజప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బికేలతోనే రైతులకు గిట్టుబాటుధరలు

వట్టిచెరుకూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త : మండల పరిధిలో తుఫాన్ దాటికి దెబ్బతిన్న వరి పొలాలను మండల రెవెన్యూ అధికారి కె.నాసరయ్య సందర్శించి రైతులకు తగు సూచనలు అందించారు.నేలపై చాపలా పడిపోయిన వరి దుబ్బలను కంకులు వరకు కట్టలుగా కట్టాలని,సాళ్ళల్లో దారులు ఏర్పరచి నీరు నిల్వ లేకుండా చూడాలని తెలిపారు.రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ,దళారీల మాటలు నమ్మి పండించిన పంటను ఓపెన్ మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవద్దని తెలిపారు.ఆర్‌బికే లో గల పంట కొనుగోలు కేంద్రం వద్ద ఉద్యోగిని కలసి పంట శాంపిళ్ళను ఇచ్చి రైతులు తగు రశీదు పొందాలని తెలిపారు.

## 3 జిల్లాల్లో తొలిసారిగా 3డి స్క్రీన్ ఏర్పాటు



విజయవాడ, డిసెంబరు 13, ప్రభాతవార్త :శైలజ థియేటర్‌లో ఈ నెల 16న విడుదల కానున్న అవతార్-2 సినిమాకు ప్రత్యేకంగా 3డి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఇలాగే మొత్తం మూడు జిల్లాల్లో తొలిసారిగా స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు శైలజ థియేటర్ మేనేజర్ బాబి తెలిపారు. అలాగే అవతార్ వేషధారణలో ఫ్యాన్ రాజేష్ ఏర్పాటు చేసిన వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు.

## మోడల్స్ సోయగాల హొయలు..




విజయవాడ, డిసెంబరు 13, ప్రభాతవార్త : వదువులు ఎప్పుడూ వివాహ కాలం మధు రంగా నిలిచిపోవాలనే కలలకు అనుగుణంగా హైలైఫ్ బ్రైడ్స్ 3రోజుల వస్త్ర ప్రదర్శన ఈ నెల 23, 24, 25 తేదీల్లో నోవాటెల్ విజయవాడ వరుణ్ హోటల్లో నటి కామాక్షి భాస్కర్ల ప్రారంభించారు. వెడ్డింగ్ ఫ్యాషన్స్, జ్యువెలరీ, బ్రైడల్ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ వివాహ అవసరాల ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో ప్రదర్శించనున్నామన్నారు.

# విజయవాడ వార్త



పార్లమెంట్ పై దాడిఘటనలో మృతులకు నివాళులర్పిస్తున్న గుంటూరు ఎంపి గల్లా జయదేవ్

# రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు

## త్వరగా పూర్తి చేయాలని విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 13,ప్రభాతవార్త: 4వ డివిజన్ వెటర్నరీ కాలనీ లోని రోడ్ నెం.3,4 రోడ్లలో నూతనంగా అభివృద్ధి పర్చిన సిసి రోడ్లను రీబౌండ్ హ్యామర్‌తో పనుల నాణ్యతను,రోడ్డు లోతు పరిమాణం నిబంధనల ప్రకారం ఉందీ లేనిదీ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి సర్కిల్-3 పరిధి లోని వెటర్నరీ కాలని తదితర ప్రాంతాల్లోఅ పారిశుధ్య నిర్వహణ,పలు అభివృద్ధి పనుల నాణ్యత,పనుల పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. 19వ డివిజన్ వైవిరావు హాస్పటల్ వద్ద పైడియ్య వీధి,పిచ్చియ్య రోడ్లను కూడ ఆయన పరిశీలించారు. సదరు రోడ్లలో జరుగుతున్న డ్రెయిన్ పనుల పురోగతిని పర్యవేక్షించి నిర్మాణ పనునలు త్వరగా పూర్తి చేసి సత్వరమే పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వెటర్నరీ కాలనీ నందలి డ్రైనేజి పంపింగ్ స్టేషన్,డ్రెయిన్స్ పారుదల విధానం,రిజర్వాయర్ నిర్వహణ తీరును పర్యవేక్షించి డ్రైన్‌లో అడ్డుగా ఉన్న చెత్తను తొలగించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంక్ శుద్ధి చేసే వివరాలతో కూడ బోర్డు అందుబాటులో ఉంచమని, రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు విధిగా త్రపి రిజర్వాయర్ నందు సదరు ట్యాంకు ఎప్పుడు శుభ్రపరుసు_న్నది వంటి వివరాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రిజర్వాయర్ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న స్క్రాప్‌నంతటిని అక్కడ నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్,ఎఇ ఇతర అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్పొరేషన్ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై రూ.16,710 జరిమానా

### కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన న్యాయమూర్తి యు.రామ్మోహన్

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 13,ప్రభాతవార్త: ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టు నిర్వహణలో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. వీటిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించడం,విచ్చలవిడిగా పశువులను రోడ్లపైకి వదిలి వేయడం,రోడ్లపై చెత్త వేయడం తదితర నేరాల కింద నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 34 మందిపై కేసులు నమోదు చేసి, కార్పొరేషన్ అధికారులు న్యాయమూర్తి



ముందు హాజరుపర్చగా వారికి న్యాయమూర్తి రూ.16వేల710 జరిమానాను విధించారు. అనంతరం ఆయన కక్షిదారులకు కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అమలుచేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు ప్రతి రోజు ఆయా డివిజన్లలో ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీ చేసి అందరు విధిగా ప్లాస్టిక్ బ్యాన్ అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎపిపి సిద్ధిక్ అహ్మద్,ఎస్‌టిసి బెంజి క్లర్ కొత్వాల్ అఫ్జల్ అలి,బెంచి క్లర్క్ గేదెల కుమార్,టైపిస్టు మునీర్ బాషా,చారిలతో పాటు జోనల్ కమీషనర్ కెటి సుధాకర్,హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు,శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ సంక్షేమ పథకాలు ప్రజాభివృద్ధికి దోహదం: ఎమ్మెల్యే మేకా ప్రతాప్

నూజివీడు, డిసెంబరు 13, ప్రభాతవార్త : భారతీయ పోస్టల్ శాఖ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నాయని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మంగళవారం గుడివాడ డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎం.శ్రీనివాసమూర్తి, ఎఎస్పీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అప్పారావును కలిసి పోస్టల్ శాఖ ద్వారా ఆడపిల్లల సంరక్షణకు సుకన్య సమృద్ధి యోజన ఉందని పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు రూ.250తో పొదుపు



చేయడం ద్వారా వారి వివాహం, చదువు లాంటి భవిష్యత్ అవసరాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం, పోస్టాఫీసుల ద్వారా అందచేయడం జరుగుతుందని తెలిపారు. రూ.399తో రూ.10లక్షలు ఇన్సూరెన్స్ అందచేయడం జరుగుతుందనా న్నరు. ఆర్డఇటిడి పిఎల్ఐ, ఆర్‌పి ఎల్ఐ వంటి ఎన్నో ప్రజోపయోగకరమైన సంక్షేమ పథకాలను అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న పోస్టాఫీసుల ద్వారా సేవలు అందచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో సంపూర్ణంగా సుకన్య సమృద్ధి యోజన నూటికి నూరుశాతం చేసే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ బివి కృష్ణారావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కళ్లాంలోనే ధాన్యం!

## మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు

### జాడలేని బస్తాలు, కాటాలు పట్టించుకోని అధికారులు



చాట్రాయి,డిసెంబరు13,ప్రభాతవార్త: పండిన ధాన్యం ప్రతి గింజను రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తామని గ్రామాలలో ఉన్న రైతుభరోసా కేంద్రాలలో నమోదు చేసుకుంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటన చేసినప్పటికీ ఆచరణలో అమలు కావటం లేదనే చెప్పాలి. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఆ కేంద్రాల లో సంచుల కొరత పట్టిపీడిస్తోంది.దీనితో రైతులు కళ్లాల్లోనే ధాన్యా న్ని కాపలా కాసుకుంటున్నారు. తుఫాన్ కారణంగా వర్షాలు పడుతుండటంతో అన్నదాత ఆవేదన వర్ణణాతీతంగా మారింది. ధాన్యం అమ్మాలనుకున్నవారు ముందుగా రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకో వాలని చెప్పటంతో రైతులు క్యూ కట్టి మరీ నమోదు చేయించు కున్నారు. కోతలు కోసి ధాన్యం అమ్మేందుకు రైతులు సిద్ధంగా ఎదురు చూపులు చూస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కాటా వేసిన ధాన్యాన్ని కూడా తరలించేందుకు లారీలు కొరత ఉండటంతో ఎగుమతి అయ్యే వరకు రైతుదే భాద్యత అనటంతో రాత్రి పగలు ధాన్యం వద్ధే పడి గాపులు కాస్తున్నారు. చాట్రాయి మండలంలో వరిసాగు ఎక్కువగా ఉండగా మండలంలో చాట్రాయి దాదాపుగా అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు హడావుడి ఏర్పాటు చేసిన ఫోటోలు దిగారు కాని ఏర్పాట్లుపై శ్రద్ధచూపటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కోనుగోలు కేంద్రాలు కేవలం అలంకారప్రాయంగా తయాంయ్యాయని ఇదే అదునుగా తీసుకొని దళారీ వ్యాపారులు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారీ వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు అయ్యారని ఆందువల్లే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించ లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాదికారులు ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను కష్టాల నుండి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వైకాపా పాలనలో రాష్ట్రం రంగాల్లో అభివృద్ధి: తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి



ఎ కొండూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త : రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో శక్తివంచన లేకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు-2, సచివాలయం పరిధిలోని ఎమ్మెల్యే కె.రక్షణనిధి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు, అధికారులతో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కంభంపాడు-2 సచివాలయ పరిధిలో రూ.8.44 కోట్లతో అబివృద్ధి జరిగిందని, ఒక్క అట్ల ప్రగడ గ్రామంలో రూ.4.92 కోట్లతో అభివృద్ధి జరిగిందని, మరో రూ.1 కోటితో అబివృద్ధి జరిగిందని,సిసి రహదారుల నిర్మాణం చేయనున్నట్లు రక్షణనిధి తెలిపారు. ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, (రాడ్) సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, వైసిపి రాష్ట్ర నాయకుడు ఎన్ వీరారరెడ్డి, తుమ్మూరు వెంకటేశ్వ రరెడ్డి (ఇంజనీర్‌రెడ్డి), తిరువూరు ఎఎంసి చైర్మన్ ఎస్ నర్సిరెడ్డి, వైస్ ఎంపిపి జి.శివారెడ్డి, వజ్రాల బ్రహ్మారెడ్డి, బత్తుల వెంకయ్య, డి.సతీష్, టి.వీరారెడ్డి, ఎ.మోహన్‌రెడ్డి, పి.బాబు, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు, తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, పిఆర్‌ఎఇ సాంబశివరావు, ఏవో టిప్పుసుల్తాన్ వివిధ శాఖల అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ రాష్ట్రానికి.. కార్యక్రమంలో దేవదత్

ఎ కొండూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు, జీళ్లకుంట గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ శావల దేవదత్, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిపి వాసం మునియ్య క్లస్టర్ ఇన్‌చార్జ అజ్మీరా ప్రసాద్ నాయక్, గోగులమూడి రాంప్రసాద్ రెడ్డి, సర్పంచ్ బి.చిట్టిబాబు పాల్గొని మాట్లాడారు. పోలిశెట్టిపాడు, జీళ్లకుంట గ్రామాల్లో జరిగిన ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలు ఉన్నాయని ప్రజలకు వివరించారు. నియోజకవర్గ టిడిపి మహిళా నాయకురాలు, మాజీ సర్పంచ్ బలుమూరి నాగ రమేష్, మాజీ సర్పంచ్ డి.దుర్గారావు, భీమాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



--------

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదాకు ఘనసత్కారం



చిలకలూరిపేటటౌన్, డిసెంబర్13 ,ప్రభాతవార్త: పట్టణంలోని వాసవీ గ్రాండ్స్ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్, జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల బహుమతి ప్రధానోత్సవ సభను సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదాను కుంగ్‌ఫూ,కరాటేమాష్టర్ల బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాన్‌సైదా మాట్లాడుతూ కుంగ్‌ఫూ, కరాటే విద్య మనిషి ఆత్మరక్షణ కోసం, శారీరకదృడత్వానికి, మానసిన ఉల్లాసానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఉచితంగా విద్యార్థులకు కుంగ్‌ఫూ, కరాటే నేర్పుతున్న మాష్టర్లు, బత్తుల విక్రమ్, యడ్లసురేష్, షేక్ దరియావలీలను ఆయన అభినందించారు.

## సంపాదనలో 20శాతం పేదలకు సాయం అందిస్తాం:



నాదెండ్ల,డిసెంబర్13, ప్రభాతవార్త: తాను సంపాదించిన దానిలో 20శాతం నియోజక వర్గంలో ఉన్న పేదవారికి సహాయం చేసే ఉద్దేశంతో జ్ఞానేశ్వర ఫౌండేషన్‌నుస్థాపించడం జరిగిందని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదా తెలిపారు. మంగళవారం మండలంలోని చందవరం గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వృద్ధులకు ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో ఉన్న 236మంది వృద్ధులకు కళ్లజోళ్లను ఉచితంగా అందచేశారు. నాదెండ్ల మాజీ యంపిపి కంజుల వీరారెడ్డి , గ్రామసర్పంచ్ షేక్ మస్తాన్‌వలి, యంపిటిసి కొల్లిపాక ప్రభావతి, వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, చల్లా విఘ్నేశ్వరరెడ్డి, బివి రెడ్డి, షేక్ కరిముల్లా, ఆదిబాబు, కె విజయభాస్కర రెడ్డి, శేషిరెడ్డి, మోహిద్దీన్,నజీర్ పాల్గొన్నారు.

## సిసిరోడ్డు, డ్రైనేజి నిర్మాణాలకు చైర్మన్ శంకుస్థాపన

చిలకలూరిపేట,డిసెంబర్13,ప్రభాతవార్త: పట్టణంలోని 10వ వార్డునందు సిఆర్ క్లబ్‌నుంచి పాత పోలీస్‌స్టేషన్ వరకు రూ 6.5 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డుకు,14వ వార్డునందు దాసరికాలనీ, వడ్డెరకాలనీలనందు రూ 30లక్షలతో నిర్మించే డ్రైనేజి నిర్మాణాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి



విడదల రజిని ఆదేశాల మేరకుమంగళ వారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావులు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్‌మౌలాలి, మున్సిపల్ ఎఈ సయ్యద్ బషీర్, పఠాన్ మస్తాన్‌వలి, షేక్ ఖయ్యూం, షేక్ అబ్దుల్‌గని, షేక్ వలి, సయ్యద్ అబ్దుల్లా, పఠాన్ హనీఫ్, అల్లూరి శ్రీను, షేక్‌జాన్‌సైదా, వంకాయలపాటి మౌలాలి, వేటపాలెం సుభాని, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతనిధులతో పారిశుద్ధ్యపనులు చేపట్టిన కౌన్సిలర్ జంగా సుజాత



చిలకలూరిపేట,డిసెంబర్13,ప్రభాతవార్త: పట్టణంలోని 38వ వార్డు పరిధిలో పోలిరెడ్డిపాలెం మొదటి బజారులో ఉన్న ఖాళీ ప్రదేశాలలో పిచ్చిచెట్లు, కంపచెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు విషపూరితమైన పాములు వాటిలో చేరి అక్కడినుంచి సమీపంలో ఉన్న గృహాలలోకి రావటం జరుగుతుంది. దీనితో అక్కడ నివసిస్తున్న ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారు. వాటిని తొలగించమని పలుమార్లు పట్టణ మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందించడం జరిగిందని వార్డు టిడిపి కౌన్సిలర్ జంగా సుజాత తెలిపారు. అయినప్పటికి మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో మంగళవారం స్వంతనిధులతో జెసిబి ఏర్పాటుచేసి పిచ్చిమొక్కలను, కంపచెట్లను తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంగా వినాయకరావు, ఆరికట్ల భూలక్ష్మీ, షేక్‌నాగూర్ మీరావలి, ఆర్ దుర్గానాయక్, కె వెంకట్రావు, త్రివేణీ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రవాస్ యోజన' కార్యక్రమం



నాదెండ్ల,డిసెంబర్13,ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాదెండ్లలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రవాస్‌యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంమండల జనతాపార్టీ అధ్యక్షుడు పిన్నింటి నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల ఇన్‌చార్జి తాడిపర్తి జయరామిరెడ్డి మాట్లాడుతూ శక్తి కమిటీలు, మోర్చా కమిటీలు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. అర్హులందరికి స్థానం కల్పించినట్లు తెలిపారు. గుజరాత్‌లో వరుసగా 7వ సారి విజయం సాధించిన విజయాన్ని అభినందిస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రదాన కార్యదర్శి నూతక్కి బ్రహ్మయ్య, మరియు శక్తి కమిటి సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ భాజపా ఆధ్వర్యంలో 'ప్రవాస్‌యోజన'




చిలకలూరిపేట,డిసెంబర్13,ప్రభాతవార్త: పట్టణంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రవాస్‌యోజన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 141 వ పోలింగ్ బూత్ కమిటి సభ్యులతో ఈ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శక్తికేంద్ర ఇన్‌చార్జిలు, బూత్ కమిటి అధ్యక్షులు, బూత్ కమిటి సభ్యులు పాల్గొని ప్రవాస్ యోజన కార్యక్రమం గురించి తెలిపారు. అనంతరం శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఆదిమూలం గురుస్వామి తన పరిధిలో ఉన్న 138,139,140,141,142 బూత్ కమిటి సభ్యులను సమావేశపరిచారు.ఈ కార్య క్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దండా వెంకట శ్రీనివాస్‌కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు డేవిడ్ మరియు అశోక్ పాల్గొన్నారు. అనంతరం శక్తికేంద్రాలు బూత్‌కమిటీలను బలోపేతంపై తదితర కార్యక్రమాలపై చర్చించారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేతగా అడపా మోహన్‌రావు ఎన్నిక



చిలకలూరిపేట,డిసెంబర్13,ప్రభాతవార్త: విజయవాడ ప్రెస్‌క్లబ్ నందు సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సమావేశం జాతీయ నాయకుడు ఆర్‌జెప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణానికి చెందిన అడపా మోహన్ రావును రాష్ట్ర నాయకుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అడపా మోహన్ మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్ కోసం ప్రతి అడుగులో తన కృషి చేస్తానని మరియు మాదిగల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికకాబడ్డ అడపా మోహన్ రావును జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ




చిలకలూరిపేట,డిసెంబర్13,ప్రభాతవార్త: స్వచ్ఛంద సేవాసంస్థ హుదా సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 200మంది పేదలకు, వితంతువులకు నిత్యావసర వస్తువులు బియ్యం, కందిపప్పు, నూనె తదితర వస్తువులను మంగళవారం సొసైటీ అధ్యక్షుడు అబ్బాస్‌ఖాన్ పంపిణీ చేశారు. పట్టణ ప్రముఖులు, మైనారిటి నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## రైతులపై తెదేపా కపట ప్రేమ : ఎమ్మెల్యే గోపిరెడ్డి విమర్శ

నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : రైతులపై తెలుగుదేశం నాయకులు కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 13వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే గోపి రెడ్డి విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమం గురించి టిడిపి వారు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించి న్నట్లు ఉందన్నారు. వ్యవసాయం అంటే దండుగ అని, ఉచిత విద్యుత్ ఇస్తామంటే కరెంట్ తీగలు మీద బట్టలు




ఆరవేసుకోవలి అని హేళన చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు కరువు కవల పిల్లలు అని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు దేశానికి ఆదర్శమన్నారు. రైతుల ఆత్మహత్యల గురించి ఏ వేదిక పైనైనా చర్చించేందుకు సిద్దమని అన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో 45 రోజుల్లోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నారని, 3ఏళ్లలో రైతులవద్ద నుంచి ఈ క్రాప్ ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిది అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భూమిరెడ్డి కొండారెడ్డి, మాగులూరి రమణారెడ్డి, మద్దిరెడ్డి నరసింహరెడ్డి, ఎన్‌కె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాలికల సైకిల్ పోలో పోటీలు

నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి బాలికల సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ సైకిల్ పోలో పోటీలు-2022 స్థానిక ఎస్ఎస్అండ్ఎన్ కళాశాల ఈ నెల 14 బుధవారం నిర్వహిస్తున్నట్లు ఏపి సైకిల్ పోలో అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి అరవింద్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి వచ్చిన బాలికల టీంలకు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా పి రాంబాబు వ్యవహరిస్తారని తెలిపారు. ఎంపికైన జట్టు ఈ నెల 22 నుండి 25 వరకు నాగపూర్‌లో జరిగే జాతీయ స్థాయి సైకిల్ పోలో పోటీలలో పాల్గొంటారని ఇన్‌ఛార్జిలు జి సాయిరాం, కోచ్ శివకృష్ణ తెలిపారు. పోటీలను విజయవంతం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి అరవింద్ తెలిపారు.

## అథ్లెటిక్స్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున యూనివర్శిటి అంతర కళాశాలల అథ్లెటిక్స్‌లోపురుషుల , మహిళాల విభాగంలో స్థానిక కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు మంచి ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన వారిని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం కళాశాలలో అభినందించారు. రన్నింగ్‌లో లక్ష్మి సునీత, ఎన్ లక్ష్మి, లాంగ్ జంప్‌లో ఎన్ పూజిత, రన్నింగ్‌లో



ఎం సావిత్రి, పూల్ వాల్ట్ లో పి వినీలా, హెప్టాథ్లిన్‌లో ఏ సౌజన్య, రన్నింగ్‌లో ఎం శ్రావణి, రమ్య, డి అశ్వని, బి అభినయలతో పాటు మరో విభాగంలో పూజిత, లక్ష్మి, శాంతిభాయి, సౌజన్యలు మెడల్స్‌లు సాధించారు. పురుషుల విభాగంలో కె ప్రశాంత్, కె ప్రసన్నకుమార్, కె యలమంద, నాగేంద్ర, ప్రసన్నకుమార్, బి అనిల్‌లు వారి విభాగాలలో మెడల్స్ సాధించారు. వారిని అభినందించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, సతీష్‌బాబు, తిరుపతిరావు, బాల కోటేశ్వరరావు, పిడి ఆదిబాబు, మహమ్మద్ షకీలా తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల అథ్లెటిక్స్‌లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ



నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఏఎన్‌యూ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ లో వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. వివరాలను కళాశాల యాజమాన్యం అభి నందన కార్యక్రమంలో మంగళ వారం తెలిపారు. ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ట్రిపుల్ జంప్‌లో ఏలిక మణికంఠ, హెప్టాత్లన్ లో జి నందినిలు సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. రన్నింగ్‌లో కర్నాటి పవన్‌కుమార్, ఆవుల వేణు, ఏలికమణికంఠ, తనీన్నరు వేణుబాబు కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం రాయల శ్రీనివాసరావు, కె రామకోటేశ్వరరావు, క్రిష్ణకిషోర్, కోటేశ్వరరావు, కృష్ణరావు, రాజేంద్రప్రసాద్, ఎం సైదారావు, రాయల ఆంజనేయులు అభినందించారు.

## అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



దుర్గి, నవంబర్ 13, ప్రభాతవార్త :మద్యం షాపులలో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని నర్సరావుపేట ఎక్సైజ్ యస్.ఐ ఖాజావలి హెచ్చరించారు. మంగళవారం ఆయన దుర్గిలో రెండు ప్రభుత్వ మద్యం షాపులను, ఒక రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు చేయాలని, బెల్టుషాపులు నిర్వహించినా, అనధికారికంగా మద్యం అమ్మకాలు చేపట్టినా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ మద్యం షాపుల నుంచి బెల్టుషాపులకు సరఫరా చేయరాదని అలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారుడు అడిగిన బ్రాండ్లనే అందించాలని, కొనుగోలుదారులతో వివాదాలకు పోకుండా సౌమ్యంగా వ్యవహరించి విక్రయాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎక్సైజ్ సిబ్బంది వెంకటేశ్వర్లు, యానాదిరావులు ఉన్నారు.

## 15న అవగాహన..లో మనమూ పాడుదాం రండి...

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఔత్సాహిక గాయనీ గాయకుల కోసం ప్రతినెలా నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం డిసెంబర్ 15వ తేది గురువారం సాయంత్రం 6గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం మహానటి సావిత్ర,ప్రముఖ నేపధ్యగాయని ఎల్ఆర్ ఈశ్వరీ జయంతిని గాయనీ గాయకులు బృందం నిర్వహిస్తారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.మంచిపాటలు పాడుదాం..విందాం...అని భావించిన వారందరూ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం: ఎంఇఒ



వినుకొండ,డిసెంబర్13,ప్రభాతవార్త: క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా అన్నారు. గుంటూరు జిల్లా బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుడ్‌షపర్డ్ స్కూల్ ఇండోర్ స్టేడియం నందు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినుకొండ ఎంఈవో జఫ్రుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తితో మెలగాలని చెప్పారు. గుడ్‌షపర్డ్ స్కూల్ డైరెక్టర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ జి.సునీత మాట్లాడుతూ క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఒత్తిడి అధికమించవచ్చన్నారు. అండర్ 14 క్యాటగిరిలో జిల్లా జట్టుకు 5, అండర్ 17 క్యాటగిరిలో 5ని సెలెక్ట్ చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని సెలక్షన్ కమిటీ పేర్కొంది.

## ఘనంగా విక్టరీ వెంకటేష్, రానా జన్మదిన వేడుకలు



వినుకొండ, డిసెంబర్13,ప్రభాతవార్త: సినీ నటులు హీరోలు విక్టరీ వెంకటేష్, రానాబాబు జన్మదిన వేడుకలు పట్టణంలోని కీర్తిహాలు నందు అభిమానులు ఘనంగా నిర్వహించారు. వినుకొండ వెంకటేష్-రానా ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. హాలులో అభిమానుల కోరిక మేరకు నారప్ప సినిమా ప్రదర్శించారు. పలువురికి ఆర్థిక సాయం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మానవసేవా సమితి అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, కౌన్సిలర్ నన్నేసా, ఎంఎస్‌కె. బాషా తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి



నూజెండ్ల, డిసెంబర్ 13, ప్రభాతవార్త: కుక్కల దాడిలో గాయపడిన చుక్కల దుప్పి తప్పించుకునే క్రమంలో గోడకు తగిలి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని కమ్మంపాడు గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ మేరకు గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దుప్పిని పశువైద్యశాలకు తరలించి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు రవ్వారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ టి. సీతారామయ్య తెలిపారు. కార్యక్రమంలో వినుకొండ పశువైద్యాధికారి శివాజీ, బీట్ ఆఫీసర్ జానీబి, సిబ్బంది పాల్గొన్నారు.

## నీట మునిగిన పొగాకు, మిరప



నూజెండ్ల,డిసెంబర్13,ప్రభాతవార్త: మాండూస్ తుఫాను వల్ల మండలంలోని తలార్లపల్లి రెవిన్యూ పరిధి లోని మారెళ్ళవారిపాలెం గ్రామం, తదితర గ్రామాల్లో పొగాకు, మిరప పంట పొలాలు నీట మునిగాయి. ఉన్నట్టుండి తుఫాను ధాటికి పంట నష్టం జరగడంతో ఎం చేయాలో తెలియక రైతులు ఆవేదన చెందు తున్నారు. ప్రభుత్వం, అధి కారులు ఆదుకోవాలని రైతులు వాపో తున్నారు.

## తిమ్మాపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



యడ్లపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో మంగళవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ గడచిన మూడు సంవత్సరాల కాలంలో ప్రజలకు అందించిన వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇరువురు నివేశనాస్థలాలు రాలేదని, ఒకరు వృద్ధాప్యం పించన్ రావటం లేదని, మరొకరు సోమవారం గ్రామంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించిన సమయంలో అధిక లోడు కలిగి ఉన్నారని, ఇంటిలో మగవారు ఎవరూ లేరన్నా వినకుండా ఫీజ్ పీకేసి తీసుకు వెళ్లారని మంత్రికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల, స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రాథమిక దశలో వ్యాధి నిర్ధారణ చేసుకుంటే మంచి ఫలితం: డిఎంఅండ్‌హెచ్‌వో



యడ్లపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త : ప్రాథమిక దశలో వ్యాధి నిర్దారణ చేసుకుంటే సకాలంలో సత్‌ఫలితాలు ఉంటాయని, ఇందులో భాగంగానే వైద్య అరోగ్య శాఖామాత్యులు విడదల రజని ప్రత్యేక అదేశాలను సారంగా చిలకలూరిపేట నియోజక వర్గ పరిధిలోని 30నుండి65 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలకు ప్రత్యేక క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుతున్నామని పల్నాడు జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారిణి జి శోభారాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని సొలస గ్రామంలో మంగళవారం క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల క్యాంప్‌ను అమె ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ఈ క్యాంప్‌లో సొలస మరియు పరిసర గ్రామాల నుండి 198మంది మహిళలకు హాజరై పరీక్షలు చేయించుకోవటం జరిగిందని, ఇందులో 16మంది అనుమానిత లక్షణాలున్నవారిగా నిర్ధారించి వీరిని తదుపరి పరీక్షలకు గుంటూరు జీజీహెచ్‌లోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌కు పంపుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మద్దూరి విజయభాస్కరరెడ్డి, పావులూరి శ్రీనివాసరెడ్డి, మద్దూరి సంజీవరెడ్డి, జిల్లా అధికారులు డాక్టర్ గీతాంజలి, డాక్టర్ నాగపద్మజ, స్థానిక వైద్యులు అర్ గోపీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నమూనా పరీక్షల నిర్వహణ అభినందనీయం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు13, ప్రభాతవార్త: వర్సిటీ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ప్రక్రియను సులభతరం చేసేందుకు స్కోప్ ఫౌండేషన్ మోడల్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పలువురు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్సిటీలోని వికాస భవన్‌లో భారత రాజ్యాంగంపై వివిధ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మోడల్ పరీక్షను స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలకు వివిధ విద్యాసంస్థలు ట్రైనింగ్ సంస్థల్లో నిష్ణాతులైన అధ్యాపకుల నుంచి ట్రైనర్స్ నుంచి ప్రశ్నాపత్రాలను రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఇటువంటి మోడల్ పరీఓలను రాసినట్లయితే వారు ఎంచుకున్న లక్ష్యం సులభతరం అయ్యే అవకాశాలు ఉంటాయని ప్రతీ సబ్జెక్టుపై అవగాహన పెరుగుతుందని కొండలరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండలరావుతో పాటు విద్యార్థులు మోడల్ పరీక్షలు నిర్వహించుకునే అవకాశం కల్పించిన వీసి ఆచార్య పి.రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన ప్రోత్సాహంతో ఇటువంటి పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



## 17న పెన్షనర్స్‌డే ప్రత్యేక సమావేశం

చిలకలూరిపేట,డిసెంబర్13,ప్రభాతవార్త: పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్‌గౌరవాధ్యక్షులు లంకా ఆదినారాయణ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్ల అందరిని ఈ సమావేశంలో ఘనంగాసత్కరించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొంటారని ఆయన తెలిపారు. వీరితోపాటు



మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, తహసిల్దార్ జి సుజాత, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, అర్బన్ సిఐ జి రాజేశ్వరరావు, ఎస్‌టిఓ బి శ్రీనివాసరావుతదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు కందిమళ్ల మురళీధరరావు, చుక్కా విన్సెంట్‌పాల్, బిట్రా నాగేశ్వరరావు, గుదే వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు.

## జిల్లాలోని 6 మండలాల్లో రైతు ఉత్పత్తి సంస్థలు మంజూరు

బాపట్ల, డిసెంబర్13,ప్రభాతవార్త: జిల్లాలోని ఆరు మండలాల్లో రైతు ఉత్పత్తి సంస్థలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయక ృష్ణన్ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రైతు ఉత్పత్తి సంస్థల జిల్లా స్థాయి మానటరింగ్ కమిటి సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆరు రైతు ఉత్పత్తి సంస్థలు ఏర్పాటు చేయడానికి



కమీటికి ప్రతిపాధనలు వచ్చాయన్నారు.కమిటీ పరిశీలించి జిల్లాలోని కోల్లూరు. చెరుకుపల్లి, వేమూరు.మార్టూరు,అద్దంకి,సంతమాగులూరు మండలాల్లో రైతు ఉత్పత్తి సంస్థ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పటిష్ట లింక్ క్రెడిట్ ప్లాన్ 2023-24 ను అవిష్కరించారు.ఈ పటిష్ట లింక్ క్రెడిట్ ప్లాన్ అధారంగా బ్యాంకులు క్రెడిట్ ప్లాన్ సిద్దం చేయాలని అమె తెలిపారు.ఈ సమావేశంలో నాబార్డు ఎల్‌డిఎం ఎంకేఆర్‌డి కార్తిక్,జిల్లా సహాకార అధికారి రామారావు,జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మదన్‌మోహన్‌శెట్టి,పశు సంవర్ధక శాఖ జెడి హానుమంతరావు,ఉద్యానవన శాఖ జెడి జెనమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులు, అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

బాపట్లరూరల్,డిసెంబర్13,ప్రభాతవార్త: అపరిచిత వ్యక్తులు,అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో దృష్టి



మరల్చి చేసే నేరాల గురి ంచి అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టి మరల్చి చేసే నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నేరస్తులు కొత్త కొత్త పద్దతులు అవలంబిస్తూ నేరాలకు పాల్పడుతున్నారన్నారు.మంచిగా,స్నేహాంగా ఉన్నట్లు నటిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. కొందరు వ్యక్తులు గుంపులుగా తిరుగతూ ఒంటరిగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని ప్రణాళిక ప్రకారం మోసాలు చేస్తున్నారన్నారు.బైక్‌మీద నుంచి కిందపడినట్లు నటించి సహాయం కోరుతున్నారని అతికి సహాయం చేస్తున్న సమయంలో బ్యాగులను,పర్సులను దొంగలిస్తున్నారన్నారు. బంగారు షాపులు,బ్యాంకుల వద్ద సంచరిస్తూ బ్యాంకులనుంచి నగదు డ్రా చేసుకుని వచ్చే వారిని,బంగారు షాపుల నుంచి అభరణాలు చేసుకుని వేళ్లేవారిని లక్ష్యంగా చేసుకుని వారిని వెంబడించి ప్రణాళికా బద్దంగా వారి దృష్టి మరల్చి దోచుకుంటున్నారన్నారు. నిర్మాణుష ప్రదేశాల్లో ఎవరైనా మహిళలు నడుకుంటూ వెలుతుంటే వారి వద్దకు వెళ్ళి అడ్రస్ అడిగినట్లుగా నటించి మెడలో ఉన్నగోలుసులను ,చేతిలో ఉన్న మోబైల్ ఫోన్‌లను లాకోని వెలుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు బంగారం మెరుగు పెడతామని వచ్చి బంగారు అభరణాలను దొంగలించి నకిలీ నగలను వాటి స్థానంలోఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు పెద్ద మొత్తంలో సోమ్ము,నగలతో ప్రమాణించే సమయంలో కొత్తవారి మాటలను నమ్మవద్దన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. నగలు దరించి బయటకు వచ్చే మహిళలు ఎవరైనా కొత్త వ్యక్తులు మీ సమీపానికి వస్తుంటే అప్రమత్తంగా వ్యవహరించి నగలు దొంగల బారిన పడకుండా చూసుకోవాలన్నారు.ప్రజలు విజ్ఞతతో ఉండి అనుమానితులు,కొత్తవ్యక్తులు సంచరిసు ్తన్నా ఎవరిచేతనైనా మోసగింప బడి విలువైన సోమ్ము వస్తువులను పోగోట్టుకుంటే వెంటనే సమీప పోలీసు స్టేషన్లో పిర్యాదు చేయాలన్నారు. లేదా డైల్ 100 కు ఫోన్ చేయాలని అయన తెలిపారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి 'కోనా'కు లేదు: 'వేగేశన' ధ్వజం

బాపట్ల, డిసెంబర్13,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజి ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి శాసన సభ్యుడు కోనా రఘుపతికి లేదని బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోనా రఘుపతికి అధికారంఉందనే అహంకారంతో స్థాయి మర్చి 40ఏళ్ళు రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబును అవమానకరంగా మాట్లాడటం సభ్య సమాజం ఆసహి ్యంచుకునేలా ఉందన్నారు.వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మీద పోటీ చేయడం కాదు నామీద పోటీ చేసి గెలిచి చూపించాలన్నారు.శాసన సభ్యుడు చేస్తున్న అవినీతికి వైసిపి టికెట్ ఇస్తుందా అని ఎద్దేవా చేశారు.రాజకీయాల్లోకి వచ్చి 100కోట్లు అమ్ముకున్నానని చెప్ప డం హాస్యాస్పదంగా



ఉందన్నారు.మీ తండ్రి గవర్నర్‌గా ఉన్నప్పుడు అక్రమంగా ఇరిగేషన్ కాంట్రాక్టులు ఇప్పించి సంపాదించినదేనా ఆ 100 కోట్లు అని అన్నారు.మెడికల్ సీట్ల కుంభకోణం సమయంలో అవినీతి ఆరోపణలు దృష్ట్యా అక్రమంగా పొందిన ఆస్తులు కుటుంబ సభ్యులకు వాటాలు ఇవ్వకుండా దాచుకున్నవేనా ఆ 100కోట్లు అని అన్నారు. మొదటిసారి టికెట్‌వచ్చిన సందర్భంలో ఉప్పల్ పారిశ్రామికవాడలో పారిశ్రామిక వేత్తల నుంచి చందాల రూపంలో వసూళ్ళు చేసి ఆ డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తులు అమ్మగా వచ్చిన 100కోట్లా అని అన్నారు.మీరు రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి ఎవ్వరికి పంచారో తెలియజేస్తే విని సంతోషిస్తామని ఎద్దేవా చేశారు.మొన్నటి వరకు నేను దళితుడినని నిన్నేమో రఘుపతి రెడ్డి అని,నేడు కాపులందరూ నా వేనుకే ఉన్నారని అంటున్నారు. ఈ కపట మోసాలు,వేషాలు ఇంకెన్నాళ్ళు ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. రోడ్డు విస్తరణ సాకుతో పాత బస్టాండ్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్ యజమానికి మాయమాటలు చెప్పి ఇంత వరకు పెట్రోల్ బంక్‌కేటాయించకుండా అతనిని బజారు పాలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.దళితులకు కేటాయించిన అసైన్డ్ భూముల్లో అక్రమంగా నిభందనలకు విరుద్ధంగా బినామీల ద్వారా ఇసుకతవ్వకాలు ప్రజాధనాన్ని కొల్ల గొడుతూ ఇసుక మాఫియాను నడిపిస్తుంది నీవు కాదా అని అన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి లేఅవుట్ అనుమతుల కోసం ఒ రూ.10లక్షలు వసూళ్ళ చేస్తున్న విషయం అందరికి తెలుసన్నారు. జగనన్న కాలనీకి సేకరించిన భూముల్లో కోనా అవినీతి గురించి అందరూ బహిర్గతంగానే మాట్లాడుకుంటున్నారన్నారు. జగనన్న కాలనీకి సంబంధించిన భూ వివరాలు భూయజమానులకు సంభంధించిన వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.బాపట్ల నియోజకవర్గంలో అవినీతి ద్వారా సంపాదిస్తున్న డబ్బును వేరే ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టి సంపాదిస్తున్న నీవు బాపట్లలో ఒక్క పరిశ్రమైనా పెట్టావా ఒక్కరికైనా ఉద్యోగం ఇప్పావా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో తాతా జయప్రకాష్ నారాయణ,మండల పల్లి శివ,నాగ మల్లేశ్వరరావు,దయాబాబు,విన్నకోట వీరయ్య నాయుడు,వసంతరెడ్డి,కోట నారాయణ, అబ్దుల్,జిల్లా ప్రమీలారాణి,రుక్మిణి పరిశ గోపి.సురాని శేఖర్,కొండలరావు, పాల్గొన్నారు.

## 'సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం'



బాపట్లరూరల్,డిసెంబర్13, ప్రభాతవార్త: విద్యార్థుల్లోని దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికితీయడానికి సైన్సు ఎగ్జిబిషన్ ఎంత గానో దోహదపడతాయని ఎంఈవో నిరంజనబాబు తెలిపారు. ఇక్కడి ఎబిఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉప విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు అధ్యర్యంలో మండల స్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో నిరంజనబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థిని,విద్యార్థుల విద్య పై ఆసక్తి పెంపొందుతుందన్నారు. ఎగ్జిబిషన్‌లో నరసాయపాలెం గురుకుల పాఠశాలకుచెందిన సుభాషిణి ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.అదే విధంగా ఎన్ జోష్న,నాగబాబు కాలేషా,ఎన్ జోష్న,విద్యార్థులు, మండలస్థాయిలో విజయం సాధించారన్నారు. వీరందరిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు.మొత్తం మండల స్థాయిలో 15 ప్రాజెక్టులు ఎంపికవ్వగా అందులో 5 జిల్లా స్థాయికి ఎంపికయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సైన్సు కోఆర్డినేటర్ గవిని శ్రీనివాసరావు ,ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ,జయశ్రీ,రత్నకళ,రమేష్,సుభాని,సైన్సు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం: కిలారి



పొన్నూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త: మాండూస్ తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని మాచవరం, ములుకుదురు గ్రామా ల్లో పంట నష్టపోయిన, నీటి మునిగిన పొలాలను మంగళవారం వ్యవసాయాధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. నియోజకవర్గం మొత్తం మీద 20శాతం కోతకు వచ్చే సమయంలో అకాల వర్షాలతో ఈ విధంగా నష్టం జరగడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ క్రాప్ ద్వారా నష్టపోయిన రైతులందరి పంటలను నమోదు చేసి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందన్నారు. 50శాతం కోతలు పూర్తి అయ్యాయి. 30శాతం మేర కోతలు కోయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షించి రైతులను ఆదుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వెంట ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, లంకపోతు పిచ్చిరెడ్డి, బొద్దులూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేయాలి

### -టిడిపి నాయకుల వినతి



పొన్నూరు, డిసెంబర్ 13 ,ప్రభాతవార్త: మాండూస్ తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందిం చడంతో పాటు నిబంధనలను సడలించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ టిడిపి నాయకులు తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని 29గ్రామాల్లో వరిపంట పూర్తిగా దెబ్బతిన్నదని చెప్పారు. పంటనష్టపోయిన రైతులు, కౌలు రైతులను పూర్తిగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి, మాదాల వెంకటేశ్వరరావు, మోపర్తి స్టాలిన్,ఆరె వరప్రసాద్, షేక్ సుబాని, వినోద్, గాలిబ్‌ఖాన్, పఠాన్ ఫైజుల్లాఖాన్(పండు), బాజి, కోటి, రవి,పి.కోటేశ్వరరావు, అమ్మిశెట్టి వీరబాబు, కరిముల్లా బాజి, సంజు తదితరులు పాల్గొన్నారు.

## కాపు విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

### -కాపు సేవా సమితి అధ్యక్షుడు వెంకటేశ్వరరావు



పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త: పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని కాపు సామాజిక వర్గానికి చెందిన పేద, ప్రతిభా వంతులైన విద్యార్థులు ఉపకారవేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కాపు సేవా సమితి పొన్నూరుశాఖ అధ్యక్షుడు చందు వెంకటేశ్వ రరావు కోరారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 2021-22విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్ ఆపై విద్యార్హత కలిగిన వారు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను శరణం సీతారామయ్య, పతంజలి ఆరోగ్య కేంద్రం, చేబ్రోలు, నాగార్జున టైపు ఇనిస్టిట్యూట్, తహాశీల్దార్ కార్యాలయం ఎదురు, పొన్నూరులలో అందజేయాలన్నారు. ఇతర వివరాల కోసం 9490960484, 9949989918, 9490574192 సంప్రదించాలన్నారు. అర్హులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త తులసి రామచంద్రప్రభు చేతుల మీదుగా ఉపకార వేతనాలను అందించడం జరుగుతుందన్నారు. కాపు విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం, కాపు సామాజిక వర్గం విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో ఈ ఉపకార వేతనాలను అందిస్తున్నామన్నారు. సమావేశంలో కాపు సేవా సమితి నాయకులు ఎ.శ్రీనివాసరావు, యన్.నాగమల్లేశ్వరరావు, కె.భావనారాయణ, వి.శ్రీధర్, పి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ,ఉద్యోగుల జీతాలు తక్షణమే విడుదల చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు

పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త: ఈ నెలలో రెండు వారాలు గడిచినా నేటి వరకు 30శాతం మంది పెన్షనర్లకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందకపోవడం చాలా బాధాకరమైన విషయమని కాంగ్రెస్



పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ ఉప ఖజానాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మరోవైపు పండుగలు, పర్వ దినాలు సమీపిస్తున్నప్పటికీ పెన్షనర్లకు, ఉద్యోగుల కుటుంబాల్లో ఆందోళన కనిపిస్తుందన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి జీతాలు అందించే విధంగా ప్రభుత్వం చూడాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సందర్భాలు జరగలేదన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో యువజన కాంగ్రెస్ ప్రతినిధి బాషా, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్‌ప్రాసెసింగ్ ఎవర్‌గ్రీన్

పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త: రానున్న కాలంలో ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్‌లలో నైపుణ్యం పొందిన విద్యార్థుల భవిష్యత్ ఎవర్‌గ్రీన్‌గా ఉంటుందని ఏపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ పి.భాస్కర్‌రావ్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్



యూనివర్సిటీలో డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో ఇప్పుడిప్పుడే ఫుడ్ ప్రాసెసింగ్ రంగం విస్తరిస్తున్నందు వల్ల ఫుడ్ ప్రాసెస్ లేదా ఫుడ్ టెక్నాలజీకి సంబంధించిన యూజీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ఫుడ్ టెక్నాలజీ కోర్సులు పూర్తి చేసిన వారు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో బయోకెమిస్ట్ ్స, ఆర్గానిక్ కెమిస్ట్స్, ఫుడ్ టెక్నాలజిస్ట్, హోంఎకనామిక్స్ట్, రీసెర్చ్ సైంటిస్ట్, న్యూట్రిషనల్ థెరపిస్ట్ వంటి తదితర ఉద్యోగాలు దక్కించుకోవచ్చన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, మారుతున్న ప్రజల జీవన శైలిలో మార్పుల కారణంగా రెడీ టు ఈట్, సాంప్రదాయ ఆహార పదార్థాలకు మంచి డిమాండ్ పెరుగుతోందన్నారు మనదేశంలో కూడా నాణ్యతతో పాటు, భద్రత, అధిక పోషకాలు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని తయారుచేసే రెడీ టు ఈట్ ఫుడ్‌కు ప్రజలు బాగా అలవాటు పడుతున్నారని వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫుడ్ టెక్నాలజీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: 'వేగేశన' డిమాండ్

బాపట్లరూరల్,డిసెంబర్13,ప్రభాతవార్త: ఇటీవల సంబవించిన మాండూస్ తుఫాను కారణంతో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అధుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మాండూస్ తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలోని వివిధ మండల్లాలో నీట మునిగిన వరి పంటలను మంగళవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల మండల పరిదిలోని మర్రిపూడి, అప్పికట్ల,గోపాపురంపూండ్ల,



ప్రాంతాల్లో పర్యటించి రైతుల సమస్యలను,బాదలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు రైతు కాదు అందుకే రైతులబాధలు ఆయనకు తెలియవన్నారు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి మేలు జరగలేదన్నారు.రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను అదుకోవాలన్నారు.2018లో బాగుచేసిన పంట కాలువలు నేటివరకు అదే స్థితిలో ఉన్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన నాటి నుంచి పంట కాలువలు,మురుగు కాల్వలను బాగు చేయలేదన్నారు. ప్రభుత్వం రైతు విషయంలో నిద్రావస్థలో ఉందన్నారు. శాసన సభ్యులు కోనా రఘుపతి పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించలేదన్నారు.ఆయనకు కేవలం దాచుకోవడం,దోచుకొవడమే తప్పా రైతుల బాధలను గాలికి వదిలేసారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల శివ,మండల నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## కథలు చెప్పకుండా రైతులను ఆదుకోవాలి

### -జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త: ప్రభుత్వం కాకమ్మ కథలు చెప్పకుండా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.



పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని చేబ్రోలు మండలం, మంచాల గ్రామంలో, పొన్నూరు మండలం బ్రాహ్మణకోడూరు గ్రామాల్లో నీటి మునిగిన పంట పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి రైతుల నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి నష్టపరిహారాన్ని ఇవ్వాలన్నారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో రైతుల వద్ద తడిసి, మొలకెత్తిని ధాన్యాన్ని నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలన్నారు. తమది రైతు ప్రభుత్వ మని చెప్పుకొంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆచరణలో చూపించాలన్నారు. పంట నీట మునిగి మూడు, నాలుగు రోజులు గడుస్తున్నా ఇంత వరకు ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. అధికారులను పొలాలపైకి పంపించి ఎన్యుమరేషన్ చేయించి, ఆలస్యం చేయకుండా నష్టపరిహారాన్ని అందించాలన్నారు. మళ్ళీ పంటలు వేసుకొనేందుకు అవసరమైన విత్తనాలను, ఎరువులును ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు గాదె వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మానసపుత్రికగా చెప్పుకొనే రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయంగా మారాయన్నారు. రైతు భరోసా కేంద్రాల కంటే బయట మార్కెట్లో విత్తనాల ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతు పక్షాన జనసేన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, జిల్లా కార్యదర్శులు నారదాసు ప్రసాద్, తాళ్ళూరి అప్పారావు, మేకల రామయ్యయాదవ్, దేశంశెట్టి సూర్య, చేబ్రోలు, పొన్నూరు మండలాల అధ్యక్షులు చందు శ్రీరాములు, నాగిశెట్టి సుబ్బారావు, పొన్నూరు పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా, నాయకులు నాగిశెట్టి కృష్ణయ్య, చందు శివ కోటేశ్వరరావు, సూదా వసంత్, చంద్రతేజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

### -మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

అమృతలూరు, డిసెంబరు 13, ప్రభాతవార్తః మండల పరిధిలోని పేరపూడి, అమృతలూరు, పంచాళవరం గ్రామాలలో మంగళవారం నీట మునిగిన పంటపొలాలలను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పరిశీలించారు. మండూస్ తుఫాను కారణంగా గత 4రోజలుగా కురుస్తున్నవర్షాలతో నీట



మునిగిన వరి పంట పొలాలను ఆయన పరిశీలించి రైతులను అడిగి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలెకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోతున్నారని, ముందసు ్త జాగ్రత్తలు తీసుకోవటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులను వ్యవసాయాన్ని పట్టించుకునేవారేలేరన్నారు. వైకాపా నేతల మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయని చేతలు తాడేపల్లి పాలెస్ దాటటంలేదని ఆయన విమర్శించారు. తడిచిన రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం ఆర్‌బికెలద్వారా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం తడిసి మొలకలువస్తున్నాయని ఆ ధాన్యాన్ని ధర తగ్గకుండా ఇచ్చేలా అదికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపండి సారూ.



తాడేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి 15వ వార్డులో మురుగు సమస్య దశాబ్దకాలంగ రాజ్యమేలుతోంది,స్థానిక తెనాలి రోడ్డు ప్రక్కన టింబర్ డిపోల వెనుకవీధి బజారులో మురుగునీరు,వర్షపునీరు పారుదల లేక స్థానికులు కొన్నేళ్ళుగా తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇక్కడ సమస్యాత్మకంగా ఉన్న రోడ్డు 15వ వార్డులో ఉన్న రోడ్లన్నిటి కన్నా పల్లంగా ఉంటుంది. సిసిరోడ్లు,డ్రైయిన్లు ఉన్నా మురుగు పారుదలకు ఏమాత్రం ఉపయోగం లేదు,.డ్రైయిన ్లలో పేరుకుపోయిన చెత్తా చెదారం,మురుగు-బురద ఎత్తి వేయించాల్సి న బాద్యత మున్సి పల్ కార్పొరేషన్ అధికారులకు ఉన్నా,ఇక్కడ మున్సి పల్ పారిశుద్ధ్య కార్మికులు డ్రైయిన్లు శు భ్రం చేసిన దాఖలాల్లేవు,ఈ కారణంగా స్థానికంగా నివాసం ఉండే కుటుంబాలు పారిశుద్ధ్యం లోపించి ఇళ్ళల్లోకి దోమలు ,దుర్వాసన,పందుల రాకపోకల వల్ల మాకు ప్రజారోగ్యం సమస్యలు ఏర్పడతాయెమోనని భయం,ఆందోళనకు గురవుతున్నాం. అలాగే సమస్యగా ఉన్న ఈ రోడ్డులో ఇళ్ళల్లో నెలలు నిండని పసిబిడ్డలతో పాటు 5ఏళ్ళ చిన్నారులు ఉన్నారని వారి ఆరోగ్యం గురించి తీవ్ర ఆందోళనలు ఉన్నామని స్థానికులు మీడియా దృష్టికి తెచ్చారు.ఎంతో కాలంగా ఇక్కడ ఈ సమస్య ఉంది.మున్సి పల్ కారొ ్పరేషన్ అధికారులు,పారిశుద్య శాఖాధికారులు,సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్ళినా సమస్య మాత్రం తీరటం లేదు.సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# వచ్చేనెలలో లవ్‌సీన్స్ షూటింగ్





సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం తన తాజా చిత్రాన్ని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ తేదీలు ఫిక్స్ అయ్యాయని సమాచారం..కాగా జనవరి నుంచి ఈసినిమా షూటింగ్ స్టార్ట్‌కానుందని తెలిసింది.. ఈ తొలి షెడ్యూల్ కోసం హైదరాబాద్‌లోని సారధి స్టూడియోస్‌లో ప్రత్యేకంగా సెట్‌ను తీర్చిదిద్దుతున్నారు.. ఈసెట్‌లో మహేష్-పూజా పై లవ్‌సీన్స్ తీసేలా దర్శకుడు ప్లాన్‌చేశారనితెలిసింది.. ఈచిత్రంలో మహేష్ సరసన పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. త్రివిక్రమ్-మహేష్ కాంలో ఈచిత్రం ఉండటంతో అంచనాలు మరింత పెరిగాయి. తెలుగు, హిందీ, తమిళ,కన్డ, మలయాళ భాషల్లో ఒకేసారి భారీస్థాయిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ హారిక, హాసిని క్రియేషన్స్ సన్నాహాలు చేస్తోంది.

# విశాల్ 'లాఠీ' ట్రైలర్

యాక్షన్ హీరో విశాల్ హీరోగా ఏ.వినోద్‌కుమార్ దర్శకత్వంలో రానా ప్రొడక్షన్స్‌పై రాబోతున్న పాన్‌ఇండియా మూవీ లాఠీ... రమణ నంద సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన యాక్షన్‌తో కూడిన లాఠీ టీజర్‌కుమంచి స్పందన వస్తోంది.. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశ్శారు. త్రీవంగా గాయపడిన విశాల్ డంప్ యార్డులో నగ్నంగా నడుస్తున్నట్టుగా ట్రైలర్ ప్రారంభమైంది. నేరస్తులను లాఠీతో కొట్టటానికి తన పైఅధికారుల నుంచి



ఆదేశాలు పొందేందుకు ఇష్టపడే నిజాయితీ గత పోలీసు అధికారిగా విశాల్ పరిచయమయ్యారు. సునైనా విశాల్ భార్యగా నటించింది.. ట్రైలర్‌లో రొమాంటిక్ పార్ట్ కూడ చూపించారు.. వీరికి 10 ఏళ్ల బాబు కూడ ఉన్నారు. ట్రైలర్ సినిమాలోని అన్ని అంశాలను చూపించింది.. అయితే యాక్షన్ పార్ట్ మన దృష్టిని ఆకర్షించింది.. నిర్మాణంలో ఉన్న భవనంలో భారీ స్టంట్ సన్నివేశాలు మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. విశాల్ ఇంటెన్స్ రోల్స్‌లో కన్పించగా., సునైనా కూల్ క్యారెక్టర్‌లో కన్పించింది.. బాలసుబ్రమణియన్ వండర్‌పుల్ ఫ్రేమ్‌లు, యువన్ శంకర్‌రాజా సంగీతం అద్భుతంగా ఉన్నాయి.. ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఈనెల 22న లాఠీ అన్ని భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# 'అవతార్2' తెలుగు వెర్షన్‌కు 'అవసరాల' డైలాగులు

జేమ్స్ కామెరూన్ అద్భుత సృష్టి అవతార్.. ఇపుడు ఈసినిమాకు సీక్వెల్‌గా 'అవతార్-2 ది వే ఆఫ్ వాటర్' రూపొందించారు. దాదాపు13 సంవత్సరాల తర్వాత వస్తున్న ఈసీక్వెల్‌కోసం ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.. ఈ సీక్వెల్ కోసం జేమ్స్ కామెరూన్ అండ్ టీ ఏడాదిపాటు పనిచేసి మరోసారి అద్భుతమైన హై-ఎండ్ స్టీరియోస్కోపీని అందించనున్నారు.. అవతార్2 ప్రపంచ సినీ చరిత్రలో నాల్గవ అత్యంత ఖరీదైన చిత్రం..గత అవతార్ రికార్డులను బ్రేక్ చేసి అత్యధిక వసూళ్లు సాధించే చిత్రంగా అవతార్2 సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని






భావిస్తున్నారు. అనేక ఇరత భాషలతో పాటు అవతార్2 తెలుగు వెర్షన్ కూడ డిసెంబర్ 16న ప్రేక్షకులముందుకు రానుంది.. ఒక ఆసక్తికమైన విషయం ఏంటంటే.. తెలుగు దర్శకుడు అవసరాల శ్రీనివాస్ కూడ ఈ అద్భుత చిత్రం కోసం పనిచేశారు.. అవతార్2 తెలుగు వెర్షన్‌కు డైలాగులు రాశారు.. రచయిత, దర్శకుడైన ఆయన డైలాగ్స్ రైటింగ్ విలక్షణంగా ఉంటాయనే విషయం విదితమే.




# మరో పురస్కారం అందుకున్న ఆర్ఆర్ఆర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కలయికతో దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన భారీ మల్టీ స్టారర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్.. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది సినీ ప్రేక్షకుల అభిమానాన్ని అందుకుందీ చిత్రం.. ఇప్పటికే ఈచిత్రం పలు ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్న సంగతి విదితమే. తాజాగా ఆర్‌ఆర్‌ఆర్ తన స్కోర్‌కు మరోఅంతర్జాతీయ అవార్డును గెల్చుకుంది.. మంచి అసాధారణమైన స్కోర్‌ను అందించినందుకు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ అవార్డును గెల్చుకున్నట్టు లాస్ ఏంజెల్స్ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ వెల్లడించింది.. లాఫ్కాతోపాటు , బోస్టన్ సొసైటీ ఆఫ్ ఫిల్మ్ క్రిటిక్స్ కూడ కీరవాణికి పట్టాభిషేకం చేసింది.. కాగా ఆర్‌ఆర్‌ఆర్ విజయపరంపరకు నెటిజన్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.



# 'సుందరాంగుడు' టైటిల్ సాంగ్


ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు 'సుందరాంగుడు'మూవీ సిద్ధమైంది.. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఎమ్మెస్కే ప్రమిదశ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌లో కృష్ణసాయి, మౌర్యాని, ఈషా, రీతూ, సాక్షి హీరోహీరోయిన్లుగా దర్శకుడు వినయ్‌బాబు తెరకెక్కించిన చిత్రమిది.. ఏవీ సుబ్బారావు సమర్పణలో బీసు చందర్‌గౌడ్, ఎంఎస్‌కె రాజు నిర్మిస్తున్నారు.. ఈసినిమాఈనెల 17న విడుదల



కానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం లోని టైటిల్ సాంగ్‌ను ప్రముఖ హీరో శ్రీకాంత్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, హీరో కృష్ణసాయి ఎంతో ఇష్టంతో ఈచిత్రాన్ని నిర్మించారన్నారు. సినిమా రన్‌చూశా నని, చాలా క్వాలిటీగా తీశార న్నారు. ఈచిత్రం మంచి హిట్ అవ్వాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. హీరో కృష్ణ సాయి మాట్లాడుతూ, తాను, చంద్రగౌడ్ గారు రెండేళ్ల కష్టపడి ఈ సినిమాను పూర్తిచేశామన్నారు. లవ్, ఫ్యామిటీ ఎంటర్‌టైనర్‌గా రాబోతోందన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంద న్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీ, గోవాలోని అందమైన ప్రదేశాల్లో పాటలను చిత్రీకరించినట్టు తెలిపారు. జీవా, జూనియర్ రేలంగి, మిర్చి మాధవి, బాషా, మెయిన్‌విలన్‌గా అమిత్ తివారి తదితరులు నటించారన్నారు.

# స్టైలిష్‌గా రజనీకాంత్ 'జైలర్' టీజర్

సౌత్‌సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్'.. నెల్సన్ దిలీప్‌కుమార్ ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తు న్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. మంగళవారం రజనీకాంత్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమాకు సంబంధించి టీజర్‌ను యూనిట్‌విడుదల చేసింది. ఇందులో ముతువెల్ పాండియన్ పాత్రలో రజనీకాంత్ ఎంట్రీని వీడియోలో చూపించారు.. ఈ వీడియోకు అనిరుధ్ రవి చందర్ అదిరిపోయే బ్యాగ్రౌండ్ స్కోర్ అందించటం విశేషం. టీజర్ రిలీజైన కొద్దిసేపటికే వైరల్‌గా మారింది.. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈచిత్రం రిలీజ్ డేట్ కోసం రజనీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.




# తల్లిదండ్రులు కాబోతున్న రామ్‌చరణ్, ఉపాసన

టాలీవుడ్ స్టార్‌హీరో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన జంట త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు.. తమ కుమారుడు రామ్‌చరణ్, కోడలు ఉపాసన తల్లిదండ్రులు కాబోతున్నారని, త్వరలో మా ఇంట ఒక బిడ్డ రాబోతోందని పేర్కొంటూ మంగళవారం మధ్యా హ్నం మెగాస్టార్ చిరంజీవి తన సోషల్‌మీడియా ద్వారా ఒక ప్రకటన చేశారు. హనుమంతుని దివ్య ఆశీస్సులతో చరణ్ దంపతులు తల్లిదండ్రులు కాబోతున్న విషయం మీ అందరినీ ఆనందంతో తెలియజేస్తున్నాను అంటూ చిరంజీవి పోస్ట్‌పెట్టారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్‌గా మారింది.



# హీరోయిన్‌గా...స్టార్‌హీరో కుమార్తె

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్... తన కుమార్తె ఐరాఖాన్ ఇపుడు హీరోయిన్‌గా పరిచయం కాబో తోంది.. ఆమె త్వరలో సినిమాల్లోకి అడుగుపెట్టాలని భావిస్తోందట.. ప్రస్తు తం అమీర్‌ఖాన్ వివిధ ప్రాజెక్టులకు సంబంధించి స్టోరీలు వింటున్నారని తెలిసింది.. కాగా ఐరాఖాన్ తన తండ్రి అమీర్ మాదిరిగా అద్భుతంగా నటిస్తుందని భావిస్తున్నారు.. హిందీలో అనేక సూపర్‌హిట్ చిత్రాల్లో నటించి ఓ ప్రత్యేకతను చాటుకున్న అమీర్ నటవారసురాలిగా ఆయనకుమార్తె హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతోందని టాక్ విన్పిస్తోంది.. ఆయన అభిమానులు సంతోష పడుతున్నారు. ఐరాఖాన్‌కు శుభా కాంక్షలు అంటూ ప్రేక్షకుల ఆశీర్వాదం ఉండా లని కోరుకుంటున్నారు.



# 'అమ్మాయిలు అర్ధంకారు'..

1940లో ఒక గ్రామం, కమలతో నా ప్రయాణం , జాతీయ రహదారి వంటి అవార్డు సినిమాల దర్శకుడు నరసింహ నంది తెరకెక్కిస్తున్న తాజా చిత్రం అమ్మాయిలు అర్ధంకారు. అల్లం శ్రీకాంత్, ప్రశాంత్, కమల్, మీరావలి హీరోలుగా, సాయిదివ్య, ప్రియాంక, స్వాతి, శ్రావణి హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీలక్ష్మీ నరసింహ సినిమా పతాకంపై నిర్మాతలు నందిరెడ్డి విజయలక్ష్మిరెడ్డి, కర్ర వెంకట సుబ్బయ్య నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈచిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. సీనియర్ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, తెలుగు నిర్మాతల



మండలి ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ తదితరులు ట్రైలర్‌ను విడుదల చేశారు. తమ్మారెడ్డి మాట్లాడుతూ, నరసింహ నంది తన అభిరుచికి తగ్గట్టు సినిమాలు చేస్తూఉంటారన్నారు. టి. ప్రసన్నకుమార్‌రెడ్డి, బసిరెడ్డి మాట్లాడుతూ, నరసింహ నంది తన తొలి సినిమాతోనే జాతీయ అవార్డు సాధించారన్నారు. అలాంటి దర్శకులను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది తదితరులు మాట్లాడారు.

# టొరెంటోలో నూతన తెలుగు చిత్రం ప్రారంభం



తాజాగా టొరెంటోలో కొత్త తెలుగు చిత్రం ప్రారంభమైంది.. 6 సినిమాస్ ప్రొడక్షన్స్ పతాకంపై సూర్య బెజవాడ నిర్మాతగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వరుణ్ కోరుకొండ దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు ప్రేక్షకుల మధ్య వైభవంగా పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.. కన్సులేట్ జనరల్ ఆఫ్ ఇంఇయా టొరెంటో అపూర్వ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. కాగా పలు అవార్డు విన్నింగ్ షార్ట్ ఫిలింస్‌కు దర్శకత్వం వహించిన వరుణ్ కోరుకొండ తొలిసారి ఒక మూవీకి దర్శకత్వం వహించబోతున్నారు. ఆయన గత షార్ట్‌ఫిల్మ్స్ తరహాలో థ్రిల్లింగ్ నేపథ్యంలో ఈచిత్రం ఉంటుందని అంటున్నారు. వెన్నెల కిశోర్‌తోపాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ కామెడీ థ్రిల్లర్ సినిమాలో కన్పించబోతున్నారు. ఈచిత్రానికి సంబంధించి ఫస్ట్‌లుక్, టైటిల్ త్వరలో వెల్లడించనున్నారు.. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందనున్నఈచిత్రం ప్రేక్షకులందరినీ నచ్చేలా ఉంటుందని నిర్మాత సూర్య బెజవాడ వెల్లడించారు.

# 'కాంతారా'పై స్టార్‌హీరో ఆసక్తికర కామెంట్స్

కన్నడలో విడుదలై దేశవ్యాప్తంగా సెన్సేషన్‌క్రియేట్ చేసిన చిత్రం 'కాంతార'.. బాక్సాఫీసు వద్ద భారీస్థాయిలో వసూళ్లను రాబట్టుకుంది.. ఈ ఏడాదిలో సరికొత్త రికార్డులను నెలకొల్పింది.. ఈచిత్రంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ఈచిత్రంపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా బాలీవుడ్ స్టార్‌హీరో హృతిక్ రోషన్ ఈచిత్రాన్ని చూసి ప్రశంసలు అం దించారు.. కాంతారను చూసిచాలా నేర్చుకున్నా.. రిషబ్‌శెట్టి ఈచిత్రాన్ని తీసిన విధానం అసాధారణం.. స్టోరీ, దర్శకత్వం, నటన చాలా బాగున్నాయి. సినిమా క్లైమాక్స్‌లో గూస్ బంప్స్‌ను ఇచ్చింది.. ఈచిత్రాన్ని తీసిన యూనిట్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు.. కాగా హృతిక్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. ఈచిత్రంలో సప్తమి గౌడ హీరోయిన్‌గా నటించింది. రిషబ్‌శెట్టి రచన, దర్శకత్వం వహించారు. హోంబలే ఫిలిమ్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.



# తేజస్వి సారధ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికలు



## రాజకీయ వారసుడిగా సంకేతాలిచ్చిన సిఎం నితీష్

**పాట్నా,డిసెంబరు 13:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సంకీర్ణ కూటమిని డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌నడిపిస్తారని, ఆయనే 2025 ఎన్నికలకు సారథిగా వ్యవహటిస్తారని రాష్ట్రసిఎం నితీష్‌కుమార్‌ప్రకటించారు. ముఖ్యమంత్రిగాఇదే తనకు చివరి పదవీకాలమనే సంకేతాలిచ్చారు. తాను ప్రధానమంత్రి అభ్యర్థిని కానని పునరుద్ఘాటించారు. బిజెపిని ఓడించడమే నా లక్ష్యమని బీహార్‌సిఎం తెలిపారు. వచ్చే అసెంబ్లీఎన్నికలను తేజస్వి సారథ్యంలో ఎదుర్కొంటామని ఆయన అన్నారు. నేను ప్రధాని అభ్యర్థిని కాను, ముఖ్యమంత్రి అభ్యర్థిని కాను, బిజెపిని ఓడించడమే నా లక్ష్యం, తేజస్విని ప్రోత్సహించాలి అని మహా కూటమి ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో నితీష్‌కుమా ్‌ప్రకటించారు. నలందలో దంతవైద్యకళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా కూడా నితీస్ ఇవే వ్యాఖ్యలుచేసారు. మేం చాలా చేస్తున్నా ఒకవేళ భవిష్యత్తులో ఏదైనా చేయాల్సి వస్తే తేజస్వి చేస్తూనే ఉంటారు. అన్ని పనులు పూర్తిచేస్తారు. మమ్మల్ని విభజించాలనుకునేవారు ప్రయత్నాలు మానుకోవాలి. ఇబ్బందులు సృష్టించే ప్రయత్నాలు చేయవద్దు. మనంఐక్యంగా ఉండి కలిసి పనిచేయాలి. ఘర్షణపడకూడదు. అని వేదికపై తేజస్విని చూస్తూ తేజస్వి ఇక్కడే ఉన్నాడు. ఆతడిని ముందుకు తీసుకెళ్లడానికి నేను చేయగలిగినదంతా చేసాను. మరింత ముందుకు తీసుకెళతాను. మీరందరూ ప్రతిదీ అర్థంచేసుకోవాలి. అధికారులంతా బాగాపనిచేస్తున్నారు. నేను చెప్పేది వినండి ఇది నా వ్యక్తిగత అభిప్రాయం కాదు ఏంచేసినా గాంధీ బాటలోనే పయనిస్తున్నాం అని వ్యాఖ్యానించారు. దీనితో పరోక్షంగా నితీస్ తన వారసుడిగా తేజస్వియాదవ్‌ను ప్రకటించినట్లు కథనాలు వెలువడుతున్నాయి. నితీష్ వ్యాఖ్యలపై తేజస్వి స్పందిస్తూ ప్రస్తుతం మాలక్ష్యం 2024 సాధారణ ఎన్నికలు. ఆ తర్వాత మిగిలినవన్నీ అన్నారు. ఆగస్టుకుముందు ప్రతిపక్షంలో ఉన్నపుడు తరచూ నితీష్‌పై తేజస్వి విమర్శలు గుప్పించారు. నితీష్ వయసు పైబడిందని, అలసిపోయిన ఆయన రాజకీయాలనుంచి తప్పుకోవాలని చెప్పేవారు. అదే తేజస్వి ఈ ఏడాది ఆగస్టులో నాకంటే అదృష్టవంతుడు ఎవరూ ఉండరని, మా అమ్మ, నాన్న ముఖ్యమంత్రులని, ప్రతిపక్ష నేతలని, రెండుసార్లు డిప్యూటి సిఎంగాను, ప్రతి పక్షనేతగా ఉన్నానని, సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది ఇంతకంటే అదృష్టం ఏముంటుందని ప్రకటించారు. నితీష్‌కు సంపూర్ణ మద్దతునుప్రకటించారు.

# అరుణాచల్‌లోకి చైనా మళ్లీ చొరబాట్లు



**చైనా, డిసెంబరు 13:** భారత్, చైనాల మధ్య సరిహద్దుల్లో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేక (ఎల్‌ఎసి) వెంబడి ఈ నెల 9న ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా, ఇది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో భారత్, చైనాలకు చెందిన పలువురు సైనికులు గాయపడ్డారు. భారత్‌కు చెందిన ఆరుగురు సైనికులు గాయపడ్డారని, వారిని చికిత్స కోసం గువహటిలోని సైనిక ఆసుపత్రికి తరలించినట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌త్సె ప్రాంతం వద్ద జరిగిన ఈ ఘర్షణలో భారత్‌తో పోలిస్తే చైనా సైనికులు చాలా ఎక్కువ మంది గాయపడినట్లు తెలుస్తోంది. తవాంగ్ ఘటనపై భారత్ సైన్యం ఓ సంక్షిప్త ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 9న చైనా సైనికులు తవాంగ్ సెక్టార్‌లో ఎల్‌ఎసి వెంబడి సున్నితమైన ప్రాంతంలోకి చొచ్చుకొచ్చారు. అక్కడ పహారా కాస్తున్న భారత్ బలగాలు వారిని అడ్డుకున్నాయి. దీంతో ఘర్షణ తలెత్తింది. రెండు వైపులా కొంతమంది సైనికులు గాయపడ్డారు అని ఆ ప్రకటనలో వెల్లడించింది. ఘర్షణ అనంతరం ఇరు సైన్యాలు ఆ ప్రాంతం నుంచి వెనక్కి మళ్లాయని సైన్యం తెలిపింది. అలాగే అక్కడి భారత, చైనా కమాండర్లు సమావేశమై చర్చలు జరిపారని పేర్కొంది. సరిహద్దుల్లో తిరిగి శాంతియుత పరిస్థితులను నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టారని వివరించింది. అయితే ఈ ఘర్షణ సమయంలో అక్కడ ఎంత మంది ఉన్నారు, ఎంతమంది గాయపడ్డారు వంటి వివరాలను ఆర్మీ మాత్రం వెల్లడించలేదు. అయితే 300-400 మంది చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనికులు ఆ ప్రాంతంలోకి చొరబడినట్లు తెలుస్తోంది. తవాంగ్ సెక్టార్‌లో ఎల్‌ఎసి వెంబడి భూభాగం విషయంలో భారత్, చైనాల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. ఇరు దేశాలూ తమ సరిహద్దుగా వేర్వేరు రేఖలను చూపించుకుంటూ, అక్కడి వరకు సైన్యంతో గస్తీ నిర్వహిస్తున్నాయి. 2006 నుంచీ ఇదే కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. యాంగ్‌త్సె సమీపంలో ఇరు దేశాల బలగాల మధ్య గత యేడాది అక్టోబరులో ప్రతిష్టంభన తలెత్తగా, స్థానిక కమాండర్ల స్థాయి చర్చల అనంతరం పరిస్థితులు సద్దుమణిగాయి. 2020 జూన్‌లో భారత్, చైనా బలగాల మధ్య గల్వాన్ లోయలో చోటు చేసుకున్న ఘర్షణల్లో కల్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. అదే యేడాది ఆగస్టులో తూర్పు లడఖ్‌లోనే రించెన్ లా ప్రాంతం వద్ద ఇరు దేశాల బలగాలు మరోసారి ఘర్షణకు దిగాయి. ఆ తర్వాత మళ్లీ ఘర్షణ చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం 300-400 మంది వరకూ చైనా సైనికులు కర్రలు, ఇనుప ముళ్లతో కూడిన రాడ్లు పట్టుకొని యాంగ్‌త్సెలోని సున్నితమైన ప్రాంతంలోకి చొచ్చుకొచ్చాయి. వారిని అడ్డుకున్న భారత బలగాలు దీటుగా బదులిచ్చాయి. ఇరు దేశాల సైనికులకు స్వల్ప గాయాలయ్యాయని చెబుతున్నప్పటికీ, కొందరి కాళ్లు, చేతులు విరిగాయని కూడా తెలిసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో చైనా దుస్సాహసానికి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనే దుర్బుద్ధే కారణం. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో చైనా దుస్సాహసానికి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనే దుర్బుద్ధే కారణం. అరుణాచల్ తమ భూభాగమని, దక్షిణ టిబెట్‌లో భాగమని వాదిస్తోంది. ప్రధానంగా తవాంగ్ జిల్లాను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. 1972 వరకూ అరుణాచల్ ప్రదేశ్‌ను నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజెన్సీగా పిలిచే వారు. ఈశాన్య భారత్‌లో అతిపెద్ద రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ టిబెట్, భూటాన్, మయన్మార్‌లతో సరిహద్దులను పంచుకుంటోంది. ఒక విధంగా భారత ఈశాన్య ప్రాంతానికి ఇది రక్షణ కవచం. అరుణాచల్‌లోని వాయవ్య ప్రాంతంలో తవాంగ్ ఉంది. ఈ జిల్లాకు భూటాన్, టిబెట్‌లతో సరిహద్దులు ఉన్నాయి. తవాంగ్‌పై పట్టు సాధిస్తే వ్యూహాత్మక ప్రయోజనాలు పొందొచ్చని చైనా భావిస్తోంది. భారత ఈశాన్య ప్రాంతంలోకి చొరబడటానికి ఇది తనకు ఉపయోగపడుతుందని అంచనా వేస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 114

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,095

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,095కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,592 మంది కోలుకోగా 3845 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,203కి చేరగా,79,87,595 మంది వరకు కోలుకున్నారు. 1,48,408 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,228కి చేరింది.అందులో 67,54,301 మంది కోలుకున్నారు. 71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,558కి చేరింది.అందులో 40,29,864 మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,269కి చేరింది. అందులో 35,56.158 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# 15 యేళ్లలో దేశంలో పేదరికం నుంచి 41 కోట్ల మందికి విముక్తి

## ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నివేదికలో వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశంలో గత పదిహేనేళ్లలో సుమారు 41 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2022, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమంలో నివేదికల్లో ఈ వివరాలు వెల్లడయినట్లు కేంద్రమంత్రి ఇంద్రజిత్ సింగ్ రాజ్యసభలో వెల్లడించారు. నీతి ఆయోగ్ విడుదల చేసిన ఎంపిఐ2021 నివేదిక ప్రకారం, దేశ జనాభాలో 25 శాతం మంది పలు విధాల్లో పేదరికాన్ని ఎదుర్కొంటున్నారు. ఇక ఇటీవల ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం విడుదల చేసిన నివేదికలో2005,06 నుంచి 2019,2021 మధ్య కాలంలో భారత్‌లో 41.5 కోట్ల మంది పేదరికం నుంచి బయట పడినట్లు పేర్కొంది అని కేంద్రమంత్రి వెల్లడించారు. 2019, 2021 రెండేళ్ల మధ్యకాలంలో జరిపిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 5 ఆధారంగా ఎంపిఐ ఈ నివేదికను రూపొందించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా పేదరికం 32.75 శాతంగా ఉండగా పట్టణ ప్రాంతాల్లో 8.81 శాతంగా ఉంది.


# వేగంగా వ్యాపిస్తున్న వైరస్‌లతో జాగ్రత్త!

## ప్రపంచ ఆరోగ్య సంస్థ విభాగాధిపతి మారియా వాన్ కేర్ఖోవ్

**వాషింగ్టన్, డిసెంబరు 13:** కొవిడ్ 19 మహ మ్మారితో వణికిపోయిన ప్రపంచదేశాలు ఇప్పుడిప్పుడే దాని ప్రభావం నుంచి బయటపడుతున్నాయి. ఇదే సమయంలో వైరస్‌ల వ్యాప్తి కట్టడిపై పలు దేశాలు అలసత్వం వహిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పలు రకాల వైరస్‌లు, వ్యాధికారకాలు ప్రస్తుతం అత్యధిక వేగంతో వ్యాపిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా కొవిడ్ 19, ఫ్లూతోపాటు ఇతర వ్యాధి కారకాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని, పౌరులు ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించింది. జాగ్రత్తగా ఉండండి. కొవిడ్ 19, ఫ్లూ, శ్వాసకోశవ్యాధి వైరస్‌లతో పాటు ఇతర వ్యాధికారకాలు వేగంగా వ్యాపిస్తున్నాయి. మీరు, మీ సన్నిహితులు సురక్షితంగా ఉండేందుకు ఉన్న అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవడం, మాస్కులు, భౌతికదూరం, వెంటిలేషన్, స్వీయపరీక్షలు, అనారోగ్యం బారిన పడితే ఇంటిదగ్గరే ఉండటం, చేతులు శుభ్ర పరచుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.



ముప్పును ముందే తెలుసుకోవడం ద్వారా వాటి తీవ్రతను తగ్గించవచ్చు అని ప్రపంచ ఆరోగ్య సంస్థలోని కొవిడ్ 19 సాంకేతిక విభాగాధిపతి మాయిరా వాన్ కేర్ఖోవ్ స్పష్టం చేశారు. ఇక కొవిడ్ ఒమిక్రాన్ వేరియంట్‌పై మాట్లాడిన ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం 500లకు పైగా ఒమిక్రాన్ ఉపరకాలు వ్యాప్తిఓ ఉన్నాయని చెప్పారు. ఈ వేరియంట్ల వ్యాప్తి, రోగనిరోధకత నుంచి అవి ఏ విధంగా తప్పించుకుంటున్నాయి. వాటి తీవ్ర వంటి అంశాలు పరిశీలించాల్సి ఉందన్నారు. అమెరికాలో ఇటీవల పెరుగుతోన్న శ్వాసకోశ సంబంధ కేసులను డబ్ల్యుహెచ్ఒ నిపుణులు ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సీజన్‌లో 1.3 కోట్ల శ్వాసకోశ సంబంధ కేసులు నమోదు కాగా లక్షా 20 వేల మంది ఆసుపత్రిలో చేరారు. 7300 ఫ్లూ మరణాలు సంభవించినట్లు సిడిసి నివేదిక వెల్లడించింది. దీంతో న్యూయార్క్, కాలిఫోర్నియా, మైనీ, లుసియానా రాష్ట్రాల్లో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలను ఫ్లూ, కొవిడ్ టీకాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



# చివరిమన్‌కీబాత్‌కు సలహాలు కోరిన మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ఈ సంవత్సరంలో చివరిసారిగా నిర్వహిస్తున్న మన్‌కీబాత్‌గురించి మీ సలహాలు సూచనలు కావాలని ప్రధానినరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం ఇందుకు సంబంధించి మోడీ విజ్ఞప్తిని ప్రకటనగా విడుదలచేసింది. చివరి మన్‌కీబాత్ ఈనెల 25వ తేదీ నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ఈ మన్‌కీబాత్ కార్యక్రమం జరుగుతుంది. ప్రధానిమోడీ ఇందుకు సంబంధించి నమోయాప్‌లోను, మైగౌవ్‌యాప్‌లోను తమతమ సందేశాలను రికార్డుచేయాలని, లేదా 1800117800లో కూడా సందేశాలు పంపించవచ్చని అన్నారు. మైగౌవ్ యాప్‌లో కూడా ఇందుకు సంబంధించిన విజ్ఞప్తి పోస్టుచేసారు. అంతకుముందు నవంబరు 30వ తేదీ ప్రధాని మోడీ 95వ మన్‌కీబాత్‌లో మనదేశం పురాతన సాంప్రదాయాలకు పుట్టినిల్లు వంటిదని ప్రపంచంలోనే అన్ని దేశాలకు స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. అందువల్లనే మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని మరింతగా విస్తృతపరచాలని ఆయన కోరారు. భారతీయ సంగీతం కేవలం భారతీయుల్లోనే కాకుండా పాశ్చాత్యదేశాల్లోని ప్రజలను కూడా కలుపుతున్దని అన్నారు. సంగీతం కేవలం శరీరాన్నేకాకుండామనస్సును కూడా ప్రశాంతంగా ఉంచుతుందని ఆహ్లాదప ్రుస్తుందని అన్నారు. సమాజాన్ని సంగీతం మనతో అనుసంధానంచేస్తుందన్నారు. ఈశాన్య భారత్‌లోని నాగా సంస్కృతి ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. గతమన్‌కీబాత్‌లో సంగతానికే ప్రాధాన్యమిచ్చిన గ్రీస్ గాయని కాన్‌స్టాంటినోస్ కల్లైట్జిస్‌ను ఉదహరించారు. మహాత్మాగాంధీకి ఇష్టమైన గీతాన్ని 150వ జయంతి సందర్భంగా ఆయన పేర్కొన్న సంగతి తెలిసిందే. గడచిన ఎనిమిదేళ్లలో సంగీతపరికరాలు గణనీయంగా భారత్‌నుంచి ఎగుమతి అయ్యాయని మూడున్నర రెట్లు పెరిగాయన్నారు. విద్యుత్ సాయంతో నడిచే సంగీతపరికరాల ఎగుమతులు 60 రెట్లుపెరిగాయని చెప్పారు.

# ఫిఫా అభిమానులకు పొంచిఉన్న కేమెల్ ఫ్లూ

## ఒంటెలకు దూరంగా ఉండాలని ఆస్ట్రేలియా హెచ్చరికలు

**న్యూఢిల్లీ, డిసెంబరు13:** ఫిఫా వరల్డ్ అభిమానులకు మరో కొత్త వైరస్ ముప్పు పొంచి ఉందని ఆరోగ్యరంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖతార్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్‌లు చూసి స్వదేశాలకు వస్తోన్న అభిమానులు ద్వారా ఈ ఫ్లూ ఆయా దేశాల్లో వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కెమెల్ ఫ్లూ లేదా మిడిల్ ఈస్ట్ రెస్పిరేట్రీ సిండ్రోమ్‌గా పిలిచే ఈ వైరస్ ఒంటెల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆస్ట్రేలియన్ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తమ దేశ ప్రజలకు కొన్ని సూచలు చేసింది. ఫుట్‌బాల్ మ్యాచ్‌లు చూసేందుకు వెళ్లినవారు ఒంటెలకు దూరంగా ఉండాలని, వండని మాంసాన్ని తినడం, పాశ్చరైజ్ చేయని పాలు తాగడం చేయవద్దని సూచించింది. బ్రిటన్ ఆరోగ్యభద్రత సంస్థ సైతం జ్వరం, శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లను ఆదేశించింది. మెర్స్‌కొవ్ లేదా కేమెల్ ఫ్లూ, యూకేహెచ్‌ఎస్ఎ నివేదిక ప్రకారం 2,600 లేబొరేటరీలు ఈ వైరస్‌ను నిర్ధారించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 2012 ఏప్రిల్ నుంచి 2022 అక్టోబరు వరకు ఈ వైరస్ సోకినవారిలో 35 శాతం మంది మృత్యువాతపడ్డారు. తొలిసారిగా ఈ వైరస్‌ను 2012లో సౌదీ అరేబియాలో గుర్తించారు. ఇప్పటిదాకా ఈ వైరస్ మిడిల్‌ఈస్ట్ దేశాలతోపాటు దక్షిణాసియా, ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా వ్యాప్తి చెందుతోంది. 2012 నుంచి ఇప్పటిదాకా సుమారు 27 దేశాల్లో ఈ వైరస్ వెలుగుచూసింది. ఈ వైరస్ సోకిన వ్యక్తిలో జ్వరం, దగ్గు, డయేరియా, వంటి లక్షణాలతోపాటు శ్వాస సంబంధ సమస్యలు తలెత్తుతాయి.

వృద్ధుల్లో, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో, క్యాన్సర్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడేవారిలో, డయాబెటిస్ బాధితుల్లో ఇది ప్రాణాంతకంగా మారుతుందని డబ్ల్యుహెచ్‌వో తెలిపింది. ఖతార్‌లో ఫిఫా వరల్డ్ కప్



చూసేందుకు వివిధ దేశాల నుంచి ఫుట్‌బాల్ అభిమానులు వచ్చి వెళుతున్న నేపథ్యంలో వారి ద్వారా వైరస్ ఆయా దేశాలకు వ్యాపించే ప్రమాదం ఉందని ఆరోగ్యరంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వివిధ దేశాల్లోని అధికారులు అప్రమత్తమయ్యారు. మెర్స్‌ను తక్కువగా అంచనావేయరాదని, కరోనా మహమ్మారి స్థాయిలో వ్యాపించగలదని డబ్ల్యుహెచ్ఒ హెచ్చరిస్తోంది.

# క్రిప్టో కింగ్ బ్యాంక్‌మాన్ ఫ్రీడ్ అరెస్ట్



**న్యూయార్క్, డిసెంబరు 13:** దివాలా తీసిన క్రిప్టో సంస్థ ఎఫ్‌టిఎక్స్ మాజీ సిఇఒ శామ్ బ్యాంక్‌మన్ ఫ్రీడ్‌ను బహమాస్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అమెరికా ప్రభుత్వం, బహమాస్ దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసు అధికారులు తెలిపారు. ఎఫ్‌టిఎక్స్ పతనం తర్వాత ఆయనపై ఇరుదేశాల్లో పలు ఆర్థిక నేరాల కింద అభియోగాలు ఉన్న విషయం తెలిసిందే. హౌస్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కమిటీ ముందు హాజరుకావాల్సిన ఒకరోజు ముందే ఫ్రీడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఆయన్ని వెంటనే అమెరికాకు అప్పగిస్తామని బహమాస్ అటార్నీ జనరల్ ర్యాన్ పిండర్ తెలిపారు. అలాగే తాము కూడా ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగిస్తామని పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించి, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేస్తూ ఎఫ్‌టిఎక్స్ పతనానికి కారణమైన వారందరినీ చట్టం ముందు నిలబెట్టడానికి యూఎస్‌తో కలిసి పనిచేస్తామని బహమాస్ ప్రధాని ఫిలిప్ డేవిస్ తెలిపారు. మరోవైపు అమెరికా సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సైతం ఆయనపై కేసు నమోదు చేస్తామని తెలిపింది. అమెరికా సెక్యూరిటీ నిబంధనల్ని ఫ్రీడ్ ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఎఫ్‌టిఎక్స్ బహమాస్ కేంద్రంగా పనిచేస్తోంది. సంస్థ పతనం తర్వాత ఫ్రీడ్ ఆ దేశ రాధాని నాసావులోని తన విలాసవంతమైన భవింతిలోనే నివసిస్తున్నారు. ఎఫ్‌టిఎక్స్ నవంబరు 11న దివాలా ప్రక్రియకు దరఖాస్తు చేసుకుంది. అప్పటి వరకు ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద క్రిప్టో ఎక్స్ఛేంజి. కస్టమర్ల డిపాజిట్లను ఈ సంస్థ తమ పెట్టుబడి కంపెనీ అలమెడా రీసెర్చ్‌తో కలపడంతో వివాదం మొదలైంది. బ్యాంక్‌మన్ ఫ్రీడ్‌ను ఓ దశలో కింగ్ ఆఫ్ క్రిప్టోగా అభివర్ణించారు. ఎఫ్‌టిఎక్స్ పతనానికి ముందు వాషింగ్టన్‌లోని ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా పేరుగాంచారు. వామపక్ష, ప్రజాస్వామ్య భావజాలం ఉన్న రాజకీయపరమైన కార్యక్రమాలను ఆయన మిలియన్ల డాలర్లు విరాళంగా ఇచ్చి వార్తల్లో నిలిచారు. ఒక్క నెల వ్యవధిలోనే కథ పూర్తిగా అడ్డం తిరిగింది. సరికొత్త డిజిటల్ ఫైనాన్స్ యుగ వైతాళికుడిగా పేరుగాంచిన ఫ్రీడ్ ఇప్పుడు ఊచలు లెక్కట్టాల్సిన పరిస్థితి తలెత్తింది. ఎఫ్‌టిఎక్స్ దివాలా వల్ల ప్రపంచమంతటా 10 లక్షల మందికిపైగా క్రిప్టో మదుపరులు తీవ్రంగా నష్టపోయారు. దివాలా తీయకుండా ఆపడానికి కావాల్సిన 800 కోట్ల డాలర్లను బ్యాంక్‌మన్ ఫ్రీడ్ సేకరించలేకపోయారు. ఈ యేడాది జనవరిలో ఎఫ్‌టిఎక్స్ మార్కెట్ విలువను 3,200 కోట్ల డాలర్లుగా లెక్కగట్టారు. నేడు ప్రపంచమంతటా విస్తరించిన 134 ఎఫ్‌టిఎక్స్ అనుబంధ సంస్థల నెత్తిపై 5,000 కోట్ల డాలర్ల అప్పులు ఉన్నాయి. 2019లో స్థాపితమైన ఎఫ్‌టిఎక్స్ లో వెంచర్ పెట్టుబడిదారులు, పింఛన్ నిధులు, కంపెనీలు, ఇతర భారీ మదుపరులు వందల కోట్ల డాలర్లు గుమ్మరించారు. చివరకు ఎఫ్‌టిఎక్స్ ఉద్యోగులు సైతం మదుపు చేశారు. చేతిలో డబ్బు తిరగక ఇబ్బంది పడుతున్న ఇతర క్రిప్టో ఎక్స్ఛేంజిలకు ఎఫ్‌టిఎక్స్ 740 కోట్ల డాలర్లను రుణంగా ఇచ్చింది. ఇప్పుడు తానే బోల్తా పడింది.

# ఛాన్సలర్‌గా గవర్నర్ తొలగింపునకు బిల్లు ఆమోదం

**తిరువనంతపురం, డిసెంబరు 13:** కేరళలో యూనివర్సిటీల ఛాన్సలర్‌గా గవర్నర్‌స్థానంలో ముఖ్యమంత్రిని నియమించేందుకు అనువైన బిల్లును కేరళ అసెంబ్లీ ఆమోదించింది. యూనివర్సిటీ చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో నిపుణులైన విద్యావేత్తలను ఈ పోస్టులో నియమించాలని రాష్ట్రం నిర్ణయించింది. యుడిఎఫ్ ఈ బిల్లు ఆమోదం సందర్భంగా అసెంబ్లీనుంచి బాయ్‌కాట్‌చేసింది. అంతేకాకుండా ఈ బిల్లుకు సంబంధించి సూచనలు కూడా తిరస్కరించింది. అసెంబ్లీలో స్పీకర్ ఎఎన్ షమ్‌సీర్ ఈ బిల్లు ఆమోదం పొందిందని తెలిపారు. కొన్ని గంటలపాటు చర్చలుజరిగిన తర్వాత కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుడిఎఫ్ ఛాన్సలర్‌గా గవర్నర్‌ను బదలాయించడానికి తాము వ్యతిరేకం కాదని అయితే ఆపోస్టుకు కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన ్వారుకానీ, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు కానీ ఉండాలని సూచించారు.




# చైనా కుతంత్రానికి దీటుగా బదులిచ్చిన భారత్ బలగాలు: రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** తవాంగ్ సెక్టార్ ఘటనపై లోక్‌సభలో రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రకటన చేశారు. చైనా ఆర్మీ మన భూభాగంలోకి వచ్చేందుకు యత్నించిందని, చైనా కుతంత్రానికి భారత బలగాలు దీటుగా బదులిచ్చాయని స్పష్టం చేశారు. భారత పోస్టును ఆక్రమించేందుకు చైనా జవాన్లు యత్నించినట్లు పేర్కొన్నారు. సరైన సమయంలో భారత బలగాలు స్పందించడంతో పిఎల్ఎ సైన్యం తోకముడుచుకుని తిరిగి వారి పోస్టులోకి వెళ్లిపోయినట్లు వెల్లడించారు. భారత సైనికుల్లో ఎవరూ తీవ్రంగా గాయపడలేదన్నారు. ఈ నెల 9న తవాంగ్ సెక్టార్‌లో పిఎల్ఎ బలగాలు భారత భూభాగాన్ని ఆక్రమించుకునేందుకు యత్నించారు. చైనా కుతంత్రాన్ని భారత బలగాలు దీటుగా తిప్పికొట్టాయి. వారిని వెనక్కి వెళ్లేలా చేశాయి. ఈ అంశాన్ని దౌత్యపరమైన విధానంలో చైనా ముందుకు తీసుకెళ్తాం. మన సరిహద్దులను కాపాడేందుకు, ఎలాంటి సంఘటనలు ఎదురైనా తిప్పికొట్టేందుకు మన బలగాలు సిద్ధంగా ఉన్నాయని భరోసా ఇస్తున్నామన్నారు.

# కర్ణాటకలో తొలి కేసు నమోదు

**బెంగళూరు, డిసెంబరు 13:** కర్ణాటకలో జికా వైరస్ కలకలం రేపింది. రాష్ట్రంలో తొలి కేసు నమోదైంది. రాయచూర్ జిల్లాలోని అయిదేళ్ల బాలికకు జికా వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి కె సుధాకర్ తెలిపారు. కొన్ని రోజులుగా చిన్నారి అనారోగ్యానికి గురైందని, డెంగ్యూ, చికెన్ గున్యా లక్షణాలు ఉన్నాయనే అనుమానంతో బెస్టులు చేయించినట్లు తెలిపారు. టెస్టుల్లో పాజిటివ్‌గా రావడంతో చిన్నారికి అన్ని జాగ్రత్త చర్యలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి సుధాకరణ మాట్లాడుతూ, పుణె నుంచి వచ్చిన ల్యాబ్ నివేదిక



ద్వారా జికా వైరస్ నిర్ధారణ జరిగిందన్నారు. ఈ నెల 5న ముగ్గురి నమూనాలను ల్యాబ్‌కు పంపించగా, ఇద్దరికి నెగిటీవ్ వచ్చిందని అయిందేళ్ల చిన్నారికి పాజిటివ్‌గా తేలిందని తెలిపారు. రాష్ట్రంలో ఇదే మొదటి కేసని వెల్లడించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో పరిస్థితిని ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు. ఏదైనా ఆసుపత్రుల్లో అనుమానాస్పద ఇన్‌ఫెక్షన్ కేసులు కనిపిస్తే జికా వైరస్ పరీక్షల కోసం నమూనాలను పంపాలని రాయచూర్ దాని పొరుగు జిల్లాల్లోని ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని, అన్ని ముందస్తు నివారణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగా కొన్ని నెలల క్రితం జికా వైరస్ కేరళలో తొలిసారి వెలుగు చూసిన విషయం విదితమే.

# పొరపాటుగా జమ అయిన సొమ్ముతో యువకుడి జల్సాలు

## బంగారం కడ్డీల్లో పెట్టుబడులు చివరకు కటకటాల వెనక్కి

**కాన్‌బెర్రా, డిసెంబరు 13:** ఆస్ట్రేలియాలో ఒక వ్యక్తి తన ఖాతాకు పొరపాటున జమ అయిన 4.20 పౌండ్లు అంటే భారత కరెన్సీలో 4.26 కోట్లను జల్సాగా ఖర్చుచేసేసాడు. అబ్దేల్ ఘాడియా అనే 24 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టుచేసి ఆతడిని కోర్టుకు హాజరుపరిచారు. ఘాడియా మేకప్, డిజైనర్ దుస్తులు తయారుచేస్తాడు. అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచడంతో విచారణలో నేరం రుజువయి 18 నెలల జైలుశిక్ష విధించారు. ఒక జంట ఇంటికొనుగోలుకోసం పొరపాటున ఈ సొమ్మును ఘాడియా ఖతాలో జమ అయిపోయింది. ఇన్‌స్టాగ్రామ్‌న్యూట్రిషనిస్టు తారా బ్రోన్ ఆమె భర్త కోరీలు సిడ్నీలోని ఉత్తర బీచ్ ప్రాంతంలో ఒక ఇంటిని కొనుగోలుచేసేందుకు ఈసొమ్మును విక్రేతకు పంపించబోయి తప్పుగా పొరపాటున ఘాడియా ఖతాకు బదిలీచేసారు. బ్రోకర్ ఆడమ్ మాగ్రోను ఇమెయిల్‌ద్వారా సంప్రదింపులు జరుపుతుంటే ఆతని ఇమెయిల్ ఐడి హ్యాక్ అయింది.



అయితే తారా కోరిల సొమ్ముఘాడియా ఖతాకు బదిలీ అయిందని తెలుసుకున్నారు. గత ఏడాదిజరిగిన ఈ సంఘటనలో ఘాడియా తన నేరాన్ని అంగీకరించారు. నగదు బదిలీలో తన ప్రమేయం ఎంతమాత్రంలేదని, తన శిక్షను తగ్గించాలని ఘాడియా కోర్టులో వేడుకున్నా కనికరించలేదు. వారు అత్యంత జాగ్రత్తతోచేసుకున్న పొదుపుసొమ్మును పొరపాటును ఘాడియా ఖాతాకు బదలీ అయిందని ఆసొమ్మును బ్యాంకుఅధికారులకు చెప్పకుండా బంగారం కడ్డీలు కొనుగోలుచేసి పెట్టుబడులుపెట్టాడన్నారు. మొత్తంనేరం రుజువుకావడంతో ఘాడియాకు పదినెలలపాటు ఎలాంటి పెరోల్ ఇవ్వకూడదని న్యాయమూర్తి ఆదేశించారు. అయితేపోలీసులు ఆతనివద్దనుంచి ఇప్పటికీ బంగారం కడ్డీలను రికవరీచేయలేకపోయారు.

# ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులు

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




జగ్గయ్యపేట పట్టణంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రజాసమస్యలపై రచ్చబండ ప్రదర్శనలోలో ప్రజావ్యతిరేక వైసిపి పాలనపై కరపత్రాలు పంచిపెడుతున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి పరి పాలన అస్తవ్యస్థంగా మారిన నేపథ్యంలో నిరుద్యోగ యువత పక్కరాష్ట్రాలవైపు చూస్తున్నారని, ప్రజావ్యతిరేక పరిపాలన, కక్షసాధింపు చర్యలు, ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయించటంపైనే జగన్మోహనరెడ్డి దృష్టిసారించారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని డాంగేనగర్‌లో మంగళవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రజాసమస్యలపై రచ్చబండ ప్రదర్శనలో కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు లేక చదువు పూర్తిచేసుకున్న నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని విచారం వ్యక్తంచేశారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వటం చేతకాని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ఉద్యోగులు సమాయత్తం అవుతున్నారన్నారు. అభివృద్ధి అనేది కనుచూపుమేరలో కన్పించటంలేదని ఎద్దేవా చేశారు. కాగా కార్యక్రమంవ్యతిరేకంగా మాట్లాడితే వారిని టార్గెట్‌చేస్తూ మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రిటైర్ అయిన వారు పెన్షన్లు రాక కుటుంబ పోషణకు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రం విడిపోయి ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా సరే ఉద్యోగులకు సమయానికి జీతాలు అందించటం జరిగిందన్నారు.

ఉదో ్యగులపట్ల నాటి తమ ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పధంతో మెలుగుతూ వారి సంక్షేమానికి పెద్దపీట వేయటం జరిగిందని, పక్క రాష్ట్రాలతోపాటుగా పిఆర్‌సి అమలు చేసిందని వివరించారు. కాగా విజయవాడ నగరంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో విన్నర్స్‌గా నిలిచి జోన్-2 టోర్నమెంట్స్‌కు అర్హత సాధించిన జగ్గయ్యపేట నియోజకవర్గ కబడ్డీ టీమ్ సభ్యులు మంగళవారం రాజగోపాల్‌ను గౌరవ ప్రధంగా కలుసుకున్నారు.

ఈసందర్భంగా రాజగోపాల్ టోర్నమెంట్స్‌కు వెళ్ళేందుకు ట్రావెల్స్ కారును ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారు. కాగా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని రాధాకృష్ణ, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, ఎం శ్రీనివాసరావు, గుర్రం రామారావు, ఏపూరి నాగశ్రీను, పత్తి రెడ్డి, కంబాల ఫణి, షేక్ నాగుల్‌మీరా, వెనిగండ్ల పండు, మేడికొండ రాజబాబు, ఇషా వలి తదితరులు పాల్గొన్నారు.



# తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**- జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్**

**కాకినాడ బ్యూరో, డిసెంబరు 13, ప్రభాతవార్త :** మాండూస్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహార్ అన్నారు. మంగళవారం కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ వద్ద హోల్కన్ టైమ్స్ క్లబ్‌లో పీఏసి సభ్యులు ,సిటి, రూరల్, పిఠాపురం ఇన్‌చార్జిలు ముత్త శవిధర్, పంతం నానాజీ, మాకినీడి శేషు కుమారిలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లా డారు. తుఫాన్ కారణంగా రైతాంగం తీవ్రంగా నష్ట పోయిందని, ఆర్‌బికేల ద్వారా దాన్యం కొనగోలు వలన రైతులు ట్రాన్స్‌పోర్లు, తేమ శాతం వ్యత్యాసాల కారణంగా ఒక బస్తాకు రూ.200 నష్టపోయారన్నారు. ఆర్‌బికేల వద్ద నిర్ధారించిన శాతానికి మిల్లర్లు కట్టుబడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు 80 కోట్ల రూపాయలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రైతులకు బకాయిలు పడ్డారన్నారు. జనవరి 12న రణస్థలంలో యువశక్తి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యువత హాజరయ్యి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉత్తరా ంధ్రలో కొన్ని వేల మంది నిరుద్యోగులు వలస ్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడప స్టీల్ ప్లాంట్ ఇప్పటి వం కూ ఎందుకు ఆలస్యం అయ్యిందో ప్రజలకు తెలియజ ే యాల న్నారు. ఉద్యో గాల పేరుతో యువ తను ఇంకా ఎన్నాళ్ళు మో సం చేస్తా రని ఆగ్రహం వ్యక్తం చేసా రు. వైఎస్సార్ స్టీల్ కార్పో ేంసన్ కు ఇప్పటి వరకు ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు. అనంతరం ప్రమాదశాత్తు మర ణించిన కుటుంబ సభ్యులకు భీమా చెక్కులు అందించారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కరెడ్ల గోవింద్, జనసైనికులు, మహిళలు పాల్గొన్నారు.

# టాలెంట్ హంట్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 100శాతం వరకు ఉపకార వేతనాలు

**మంగళగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందగోరు విద్యార్థుల కోసం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జాతీయస్థాయిలో నిర్వహించనున్న టాలెంట్ హంట్ పోస్టర్లు మంగళవారం సాయంత్రం రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏపి సచివాలయంలో ఆవిష్కరించారు, ఈ టాలెంట్ హంట్‌లో అధికమార్కులు సాధించి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అడ్మిషన్ల సమయంలో యూనివర్సిటీ యాజమాన్యం 100శాతం వరకు (ట్యూషన్‌ఫీజులో) ఉపకార వేతనలు ప్రతిభగల విద్యార్థులను గుర్తించి వారికి ఉన్నత విద్యాపరంగా సరైన ప్రోత్సాహాన్ని అందించా లన్నా లక్ష్యంతో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జాతీయస్థాయి టాలెంట్ హంట్-2023ను నిర్వహిస్తుంది. విద్యార్థుల్లోని విజ్ఞానం, నైపుణ్యాలు, అవగాహన పటిమను అంచనా వేసి వారికి నగదు బహుమతులు, ఉపకార వేతనాలు ప్ర క టి స్తు న్న ట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ మంత్రికి వివరించారు. టాలెంట్ హంట్ రెండు దశల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటికి మల్టిపుల్ చాయిస్ క్వశ్చన కాంటెస్ట్, రెండోది కోడింగ్ కాంటెస్ట్ ఆయన వివరిం చారు. ఈ రెండు టెస్టులు ఆన్‌లైన్ పద్దతిలోనే జరుగుతాయని, ఇంటర్ ఫస్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవడం ద్వారా టెస్టుకు హాజరు కావచ్చని వివరించారు. డిసెంబర్ 13న రిజి స్ట్రేషన ప్రక్రియ ప్రారంభమై 2023 జనవరి 13న ముగుస్తుందని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఎస్ఆర్ఎం ఏపి పోర్టల్లో తమ పేర్లను నమోదుచేసుకోవాలని సూచించారు. ఈ సంద ర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్‌ను దుశ్శాలువా కప్పి అభినం దించారు. కార్యక్రమంలో యూనివరి ్సటీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా, అసిస్టెంట్ డైరెక్టర్ అడ్మిషన్స్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ వైశాలి కేసులో ఐదుగురిని కస్టడీకి కోరిన ఆదిభట్ల పోలీసులు

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డెంటల్ డాక్టర్ వైశాలి కిడ్నాప్, దాడి కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. ఈ కేసులో రెండు రోజుల క్రితం 32 మందిని రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. కాగా మళ్లి విచారణ చేపట్టడానికి ఐదు మందిని కస్టిడికి ఇవ్వాలని మంగళవారం ఇబ్రహీంపట్నం కోర్టులో ఆధిబట్ల పోలీసులు పిటీషన్ దాఖలు చేశారు. ఈ నెల 9న ఆదిభట్ల పోలీస్ స్టెషన్ పరిధిలోని మన్నెగూడ సిరిటౌన్‌షిప్‌లో నివవాసం ఉంటున్న ముచ్చర్ల దామోధర్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన ప్రదాన నిందితుడు నవీన్ రెడ్డి ఇంకా పరారీలోనే ఉన్నాడు. కాగా డెంటల్ డాక్టర్ వైశాలిని కిడ్నాప్ చేసేందుకు నవీన్ రెడ్డి వాడిన కారు (టీఎస్ 07 హెచ్ఎక్స్ 2111) శంషాబాద్ సమీపంలో పోలీసులకు లభ్యమయ్యింది. పరారీలో ఉన్న నవీన్ రెడ్డిని పట్టుకోవడాని రాచకోండ పోలీసులు ఐదు రోజులుగా బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలిస్తున్నారు.

ఫాంహౌస్ కుట్ర కేసు..

# హైకోర్టులో విచారణ నేటికి వాయిదా

## సంతోష్, జగ్గుస్వామిలకు వున్న స్టే కొనసాగింపు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కే సుపై హైకోర్టులో సోమవారం నాడు మరోసారి విచారణ జరి గింది. ఈ కేసును రాష్ట్ర పోలీసు విభాగం నుంచి సిబిఐ లేదా ఏదైనా స్వతంత్ర సంస్థ చేత దర్యాప్తు చేయించాలని బిజెపితో పాటు ఈ కేసులో నిందితులుగా వున్న రా మచంద్ర భారతి, సింహయాజుల తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై నెల రోజులుగా హైకోర్టులో విచారణ జరుగుతుండడం తెలిసిందే. ఈ కేసు విచారణ సిబిఐ లేదా స్వతంత్ర సంస్థ ద్వారా దర్యాప్తు చేస్తేనే నిజాలు వెలుగు చూస్తాయని డిఫెన్స్ న్యాయవాదులు ఓవైపు, సిట్ విచారణ చాలని ప్రభుత్వ న్యాయవాది మరో వై పు తమ వాదనలు వినిపిస్తుండడం విదితమే. ఇదే అంశమై సోమవారం కూడా విచారణ జరిగింది. తాజా విచారణలో ఇరుపక్షాల న్యాయవాదులు తమ వాదనలు హైకో ర్టు ఎదుట గట్టిగానే వినిపించారు. రామచంద్ర భారతి, సింహయాజులు తరపున వాదనలు వినిపించిన డిఫెన్స్ న్యాయవాది ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ పోలీసులు నెలన్నర అవుతున్నా ఇప్పటి వరకు ఏమీ తేల్చలేదని వెల్లడించారు. అసలు ఈ కేసులో ఎలాంటి విషయం లేదని అనిపిస్తోందని ఆయన వాదించారు. ఈ నేపథ్యంలోనే తాము సిబిఐ విచారణను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. తమ క్లయింట్లను ఇబ్బందులకు గురిచేసేందుకు ఒకటికి మించిన కేసులను నమోదు చేస్తున్నారని, దీనివల్ల నిందితులుగా వున్న వారిని చాలాకాలం పాటు జైల్లో వుంచాలని సిట్ అధికారులు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. అయితే డిఫెన్స్ న్యాయవాది వాదనల ను సర్కారు న్యాయవాది ఖండించారు. ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ పోలీసులు ఇప్పటి వరకు అనేక నిజాలను వెలుగులోకి తెచ్చారని, ఈ వివరాలు ఇప్పటికే కోర్టుకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అనుమానితులను విచారణ సాగుతోందని, ఇంకొందరి విచారణ మిగిలి వుందని ఆయన తెలిపారు. నిందితులపై ఒకటికి మి ంచి కేసులు కావాలని నమోదు చేయలేదని, వారిపై వున్న నేరారోపణల నేపథ్యంలోనే వీటిని నమోదు చేశారని హైకోర్టుకు ఆయన విన్నవించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు దీనిపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. మ రోవైపు ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ పోలీసులు బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేర ళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామిలకు సిఆర్‌పిసి 41 కింద జారీ చేసిన తాఖీదులపై ఇంతకు ముందు ఇచ్చిన స్టేను హైకోర్టు మరోసారి పొడిగించింది. వీరిద్దరి విషయం లో ఇచ్చిన స్టేను ఈ నెల 22వ తేదీ వరకు హైకోర్టు పొడిగించింది.

### పోలీసులు టార్చర్ చేస్తున్నారు: న్యాయవాది శ్రీనివాస్ ఫిర్యాదు

ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసులో పోలీసుల నుంచి తాఖీదులు అందుకుని విచారణకు హాజరైన న్యాయవాది శ్రీనివాస్ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చే స్తూ ఈ కేసుకు సంబంధించి సిట్ పోలీసులు తనను టార్చర్ చేస్తున్నారని వాపోయాడు. ఫాం హౌస్ కుట్ర కేసులో బండి సంజయ్, ఎంఎల్ఎ రఘునం దన్ రావులు వున్నట్లు చెబితే విచారణను ఐదు నిమిషాల్లో ముగించి వదిలేస్తామని సిట్ పోలీసులు తనను వేధిస్తున్నారని, లేకుంటే విచారణ సుదీర్ఘకాలం పాటు కొనసాగుతూనే వుం టుందని బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. తనకు బండి సంజయ్‌తో కానీ రఘు నందన్‌రావుతో కానీ ఎలాంటి పరిచయం లేదని ఎంత చెప్పినా సిట్ పోలీ సులు విని పించుకోవడం లేదని న్యాయవాది శ్రీనివాస్ హైకోర్టుకు విన్న వించారు. ఈ విషయంలో సిట్ పోలీసులు తనపై పదేపదే ఒత్తిడి తెస్తుం డడం వల్ల తాను మానసికంగా కృంగిపోతున్నానని ఆయన వెల్లడిం చారు.

### రంగారెడ్డి జిల్లా కోర్టులో పైలట్ రోహిత్‌రెడ్డి వాంగ్మూలం నమోదు

మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి మొదటగా పోలీసులకు ఫిర్యాదు చేసిన తాండూరు ఎంఎల్ఏ పైలట్ రోహిత్ రెడ్డి వాంగ్మూలాన్ని రంగారెడ్డి జిల్లా కోర్టు సోమవారం నమోదు చేసింది. పోలీసుల సమక్షంలో ఈ వాంగ్మూలం నమోదు చేశారు. సిఆర్‌పిసి సెక్షన్ కింద రోహిత్‌రెడ్డి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు.

# జాతీయ విద్యావిధానంతో పేదలు విద్యకు దూరం



● దేశ రక్షణకు లౌకిక శక్తులు, విద్యార్థులు ముందుకు రావాలి
● ప్రజాస్వామ్య వ్యవస్థలను విధ్వంసం చేస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి
● ఎస్ఎఫ్ఐ బహిరంగ సభలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూపొందించిన జాతీయ విద్యావిధానం-2020తో పేదలు విద్యకు దూరం కానున్నారని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి తిరోగమన విధానాలను అడ్డుకోవల్సిన అవసరం ఉందని.. అందుకోసం ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తోందని విమర్శించారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 17వ జాతీయ మహాసభల సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మాణిక్‌సర్కార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బహిరంగ సభకు ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వీపీ సాను, ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, నాయకులు తాటికొండ రవి, ఎండి జావీద్, మాజీ నాయకులు జెకె శ్రీనివాస్, ఎం.దశరథ్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం నుంచి ఈ నెల 16 వరకు ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయి. మహాసభల సంద ర్భంగా ఉదయం ఐమ్యాక్స్ థియేటర్ నుంచి విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో బహిరంగ సభను నిర్వహించారు. సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో ప్రతినిధుల సభను తమిళనాడు హైకోర్టు మాజీ న్యాయ మూర్తి చంద్రు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని మాణిక్ సర్కార్ విమర్శించారు. కేంద్రం రూపొందించిన జాతీయ విద్యా విధానం-2020 పేదలకు విద్యను దూరంచేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని మండి పడ్డారు.

విశ్వవిద్యాలయాల్లోకి ఆర్ఎస్ఎస్ శక్తులు ప్రవేశించి విద్యార్థి సంఘాల నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం స్వార్థం, విభజన తత్వాన్ని పెంచి పోషిస్తుందన్నారు. స్వాతంత్ర్య పోరాట చరిత్రను కేంద్రంలోని బిజెపి సర్కార్ వక్రీకరిస్తోందని ఆరోపించారు. జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం నిర్మించాలని.. అందులో ఎస్ఎఫ్ఐ ముందుండాలని మాణిక్ సర్కార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా స్వామ్య వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నదని విమ ర్శించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయోద్యమం తరహాలో ఉద్యమించి ఆ విధానా లను తిప్పికొట్టాలన్నారు. కులం, మతం పేరుతో దేశాన్ని విభజించే కుట్ర చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యారంగ సమస్యలపై పోరాటడమే కాకుండా నిరుపేదల హక్కుల కోసం నిల బడాలని మాణిక్‌సర్కార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో బిజెపి సర్కార్ ముందుకు పోతుందన్నారు. కార్పొరేట్ల వర్గప్రయోజనాల కోసం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నదని ఆయన విమర్శిం చారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులకు తూట్లు పొడుస్తోందన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తోందని మాణిక్ సర్కార్ మండిపడ్డారు. 2014లో అధికారంలోకి వచ్చే ముందు నరేంద్రమోడీ ప్రతి యేడాది 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. వచ్చిన తరువాత ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. మోడీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఉద్యోగాలను భర్తీ చేయడం లేదన్నారు.

కొత్త ఉద్యోగాలు ఇవ్వడం సరే.. కనీసం దేశంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న లక్షలాది ఉద్యోగాలను కూడా భర్తీ చేయడం లేద న్నారు. దేశంలో నిరుద్యోగం ఎంత దారుణంగా ఉందంటే 100 పోస్టులకు దరఖాస్తులు తీసుకుంటే 5 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. అంత దారుణమైన పరిస్థితుల్లో నేడు నిరుద్యోగులు ఉన్నారని మాణిక్ సర్కార్ ఆందోళన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ వార్ రూమ్‌పై పోలీసుల దాడి

## దాడిపై నేడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేసి సీజ్ చేశారు. మాదాపూర్ ఇనార్బిట్‌మాల్ సమీపంలోని ఎస్‌కే కార్యాలయంలో సైబర్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సాయంత్రం కార్యాలయంలోకి వెళ్లిన పోలీసులు వెంటనే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వద్ద నుంచి సెల్‌ఫోన్లు తీసుకున్నారు. ఆ తర్వాత కార్యాలయం అంతా తనిఖీలు నిర్వహించి కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లు సీజ్ చేశారు. సిఎం కెసిఆర్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలియగానే కాంగ్రెస్ నేతలు షబ్బీర్ అలీ, మల్లు రవి, అనిల్‌కుమార్ ఇతర నేతలు అక్కడికి చేరుకున్నారు. సునీల్ కనుగోలు కార్యాలయాన్ని కుట్ర పూరితంగా సీజ్ చేశారని, ఎఫ్ఆర్ఐ లేకుండా ఎలా సీజ్ చేస్తారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. సునీల్ కార్యాలయంపై పోలీసులు దాడి, సీజ్ చేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. కాంగ్రెస్ వ్యూహకర్త కార్యాలయంపై పోలీసులు దాడి, సీజ్ చేయడం పట్ల టిపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్‌లో కాంగ్రెస్ వ్యవహారాలు జరుగుతాయని, ఇక్కడ పోలీసుల పెత్తనం ఏంటీ అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతుంటే పోలీసులు ఇలా వ్యవహరించడం దారుణమన్నారు. కాంగ్రెస్ వ్యవహారాల్లో పోలీసులు తల దూరిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ వార్ రూమ్‌పైన పోలీసుల దాడికి నిరసనగా బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ వద్ద నిరసన తెలుపుతామన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేయాలని, దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.



## యాదాద్రి ఆలయ 19 రోజుల హుండీ ఆదాయం రూ.1.83 కోట్లు

**యాదగిరిగుట్ట, డిసెంబరు 13, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో భక్తుల నుండి కానుక రూపంలో వచ్చిన 19 రోజుల హుండీ ఆదాయన్ని మంగళవారం లెక్కించారు 1,83,13,333 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

## సీనియర్ ప్రిన్సిపాళ్లకు డిఐఇఒ, నోడల్ ఆఫీసర్స్ ఇన్‌ఛార్జ్‌లుగా ఇవ్వాలి

### ఇంటర్ విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్‌కు ఇంటర్ విద్య పరిరక్షణ సమితి విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్‌ల ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ ప్రకారమే జిల్లా ఇంటర్ విద్యాధికారి (డీఐఈవో), నోడల్ ఆఫీసర్ పోస్టుల్లో ఇన్‌ఛార్జ్‌లుగా, ఎఫ్ఏసీలుగా ఇవ్వాలని ఇంటర్ విద్యా పరిరక్షణా సమితి తెలంగాణ ఇంటర్ విద్యా కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి నాయకులు రామకృష్ణ గౌడ్, జంగయ్య, కొప్పిశెట్టి సురేష్, వస్కుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కమిషనర్‌ను కలిసిన తరువాత నాయకులు మాట్లాడుతూ నాన్ టీచింగ్ సిబ్బందికి 10 శాతం కోట కింద జూనియర్ లెక్చరర్లుగా ఇచ్చే పదోన్నతులను పారదర్శకంగా డీపీసీని నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డుకు డెప్యూటేషన్స్ మరియు ఓడీ రూపంలో సీవోఈ, జేఎస్, డీఎస్, పీఆర్వో, రీడర్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఇచ్చే పోస్టులకు ప్రిన్సిపల్స్, జూనియర్ లెక్చరర్స్ ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ ప్రకారమే ఇవ్వాలని కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో ఇచ్చే నీట్, ఎంసెట్, జేఈఈ కోచింగ్‌లకు కొన్ని మార్పులతో ప్రత్యేక సెంటర్ల ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన బేసిక్ లెర్నింగ్ మెటీరియల్ సాధ్యమైనంత త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు.

## షర్మిల పాదయాత్రకు హైకోర్టు అనుమతి

### షరతులు వర్తిస్తాయని వెల్లడి

### కోర్టుకు వెళ్లకుండా అడ్డుకోవడంపై షర్మిల ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వరంగల్ జిల్లాలో షర్మిల పాదయాత్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు అనుమతి రద్దు చేసిన విషయం తెలిసిందే. పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్టీపి సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి తదిరులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం... షర్మిల పాదయాత్రకు ఇటీవల షరులతో కూడిన అనుమతిచ్చింది. అయితే ఆ సందర్భంగా న్యాయ స్థానం కొన్ని షరతులు విధించింది. సిఎం కెసిఆర్‌పై, రాజకీయ, మతపరమైన అంశాలను రెచ్చగొట్టేలా మాట్లాడవద్దని ఆదేశించింది. పాదయాత్ర కోసం దరఖాస్తు చేసుకోవాలని పిటీషనర్‌కు సూచించిన హైకోర్టు... పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. అయినా పోలీసులు అప్పటి నుంచి పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోవడంతో వైఎస్సార్టీపి నేతలు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం 'పాదయాత్రకు కోర్టు అనుమతిచ్చాక పోలీసులెలా నిరాకరిస్తారు? రాజకీయ నేతలందరూ పాదయాత్ర కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు' అని ధర్మాసనం ప్రశ్నించింది. కోర్టు అర్డర్ ఇచ్చినా తర్వాత కూడా టిఆర్ఎస్ నేతలపై షర్మిల అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. తెలంగాణను తాలిబన్ల రాష్ట్రంగా మారుస్తున్నారని రాజ్‌భవన్ నుంచి బయటకు వచ్చాక షర్మిల అభ్యంతర వ్యాఖ్యలు చేశారని వివరించారు. రాజ్‌భవన్ దగ్గర వ్యాఖ్యలు చేస్తే పాదయాత్రకు ఎందుకు అనుమతి నిరాకరించారని ధర్మాసనం ప్రశ్నించింది. హైదరాబాద్‌లో ఉంటూ రాష్ట్రం గురించి వ్యాఖ్యానించడం సరికాదు. రాజకీయ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సాధారణం అని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం షర్మిల పాదయాత్రకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన షరతులు గుర్తుంచుకోవాలని షర్మిలకు హైకోర్టు సూచించింది. సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణను ఒక అఫ్ఘనిస్థాన్‌లా తయారు చేశాడని, ఇక్కడ తాలిబాన్ పాలన కొనసాగుతుందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ మండిపడ్డారు. మంగళవారం హైకోర్టుకు హాజరు అయ్యేందుకు లోటస్ పాండ్ నుంచి బయటకు రాగా వైఎస్ షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా వాడుకుంటున్నారని, నన్ను అడ్డుకోవడం దీనికి రుజువు అని మండిపడ్డారు. ఒక పార్టీ అధ్యక్షురాలిగా, ఒక సిటిజన్‌గా హైకోర్టుకి వెళ్లడానికి హక్కు లేదా అంటూ ప్రశ్నించారు. నేను హౌజ్ అరెస్టులో కూడా లేను అన్నారు. నా నోటీసు ఏది అని పోలీసులను అడిగితే దిక్కులు చూస్తున్నారని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యమేనా అని అడుగుతున్నా,. ఆమరణ దీక్ష చేస్తే చుట్టుపక్కల కర్ఫ్యూ విధించారు. ఎక్కడా చూసినా బారికేడ్ పెట్టారు. వందల సంఖ్యలో పోలీసులను పెట్టారని తెలిపారు. కార్యకర్తలను కూడా రానివ్వలేదని, వచ్చిన వాళ్లను నానా రకాలుగా హింస పెట్టారన్నారు. కోర్టుకి వెళ్దామని అడుగు బయటపెడితే అనుమతి లేదని అంటున్నారు. ఏ ఇతర ప్రతిపక్ష పార్టీకైనా వారి ఇంటి చుట్టూ ఇంత మంది ఉన్నారా? హౌజ్ అరెస్టు నోటీసు ఇవ్వకుండా ఇలా చిత్రహింసలకు గురి చేస్తారా? ఇతర పార్టీ అధ్యక్షుల ఇళ్లలకు కార్యకర్తల్ని రానివ్వకుండా ఉన్నారా? అని ప్రశ్నించారు. కెసిఆర్‌కి వైఎస్సార్‌టిపియే ప్రత్యామ్యాయం అన్నారు.

## యుజి కోర్సుల కరికులం, క్రెడిట్ ఫ్రేంవర్క్ విడుదల

### నాలుగేళ్ల డిగ్రీ కోర్సుకు 160 క్రెడిట్స్ మార్గదర్శకాలు జారీ చేసిన యుజిసి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అండర్ గ్రాడ్యుయేషన్(యూజీ) కోర్సుల కరికులం, క్రెడిట్ ఫ్రేంవర్క్‌కు సంబంధించిన మార్గదర్శకాలను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) జారీ చేసింది. నాలుగేండ్ల డిగ్రీకి 160 క్రెడిట్స్‌ను నిర్ధేశించింది. 160 క్రెడిట్స్ పొందిన వారికి ఆనర్స్ డిగ్రీని ప్రధానం చేయనున్నారు. విద్యార్థులకు మల్టీపుల్ ఎంట్రీ, ఎగ్జిట్‌కు అవకాశం ఉంటుందని మార్గదర్శకాల్లో యూజీసీ స్పష్టం చేసింది. 90 రోజులకు ఒక సెమిస్టర్ ఒక సెమిస్టర్ చొప్పున ఒక విద్యా సంవత్సరంలో రెండు సెమిస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుందని యూజీసీ మార్గదర్శకాల్లో పేర్కొంది. మొత్తం క్రెడిట్స్‌లో 50 శాతం క్రెడిట్స్‌ను దక్కించుకుంటే మేజర్ డిగ్రీ, 12 క్రెడిట్స్ దక్కించుకుంటే మైనర్ డిగ్రీని జారీ చేయాలని ప్రకటించింది. ఏడాది తరువాత రెండు సెమిస్టర్లు పూర్తి చేసి ఎగ్జిట్ అయితే యూజీ సర్టిఫికెట్, రెండేళ్ల తరువాత 4 సెమిస్టర్లు పూర్తిచేసి ఎగ్జిట్ అయితే యూజీ డిప్లమా, మూడేండ్లలో 6 సెమిస్టర్లు పూర్తి చేస్తే విద్యార్థి క్రెడిట్స్‌ను బట్టి డిగ్రీ, నాలుగేండ్లలో 8 సెమిస్టర్లు పూర్తిచేస్తే ఆనర్స్ డిగ్రీని జారీచేస్తారు. యూజీ సర్టిఫికెట్‌కు 40, యూజీ డిప్లమాకు 80, మూ దేండ్ల డిగ్రీకి 120, నాలుగేండ్ల ఆనర్స్ డిగ్రీ కోర్సుకు 160 క్రెడిట్స్ పొంది ఉం డాలి. 75శాతంకన్నా అధికమార్కులు పొందిన విద్యార్థులు ఆనర్స్‌విత్ రీసెర్చ్‌కు అర్హులవుతారని యూజీసీ మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. అటువంటి వారు రీసెర్చ్ ప్రాజెక్టుకు 12 క్రెడిట్స్‌ను అదనంగా పొంది ఉండాలని యూజీసీ పేర్కొంది.

### పిల్లల్లో జన్యులోపాలు నివారించేలా

# ముందస్తు పరీక్షలు చేయాలి

### ● నిమ్స్, ఎంఎన్‌జె ఆసుపత్రుల సమీక్షలో మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** పిల్లల్లో జన్యులోపాలు నివారించేలా ముందస్తు పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు అన్నారు. నిమ్స్, ఎంఎన్‌జే ఆసుపత్రుల పనితీరుపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ నుంచి జూమ్ ద్వారా నెలవారీ సమీక్షను మంత్రి హరీష్ రావు మంగళవారం నిర్వహించారు. పిల్లల్లో జన్యులోపాలు నివారించేలా ముందస్తు పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని.. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేయాలని, నివేదికను ఇవ్వాలని నిమ్స్ జెనిటిక్స్ విభాగం, జేడీ మేటర్నల్ హెల్త్‌కు మంత్రి ఆదేశించారు. ఓపీ పెరుగుదలకు అనుగుణంగా కౌంటర్లను పెంచాలన్నారు. ఇఎండీలో బెడ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. బ్రెయిన్‌డెడ్ డిక్లరేషన్ చేసి అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు చేయాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీకింద రూ. 10 లక్షలు ఇస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అవయవదానంపై అవగాహన పెంచాలని, బ్రెయిన్‌డెడ్ నిర్ధారణ కేసులోలన అవయవదానం చేసేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిదుల సహకారంతో కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. అవసరం అయితే తాను కూడా స్వయంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ఒప్పించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి చెప్పారు. నిమ్స్ అధ్వర్యంలో స్పోక్ మోడల్‌లో వివిధ జిల్లాల్లో ఉన్న డయాలసిస్ సెంటర్లను మానిటరింగ్ చేయాలని.. సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో 300 పడకల కొత్త బ్లాక్ వచ్చేవారంలో ప్రారంభిస్తామన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని.. ఇది అందుబాటులోకి వస్తే మొత్తం 750 పడకలు కేన్సర్ చికిత్స కోసం అందుబాటులో ఉంటాయన్నారు. పాలియేటీవ్ సేవల గురించి అవవగాహన కల్పించి, ఎక్కువ మందికి సేవలు అందేలా చూడాలన్నారు. మొబైల్ స్క్రినింగ్ బస్ ద్వారా నిర్వహించే క్యాంపుల సంఖ్య పెంచాలని.. మారుమూల ప్రాంతాల్లోనూ వీటిని నిర్వహించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీఎం కేసీఆర్ అన్ని విధాల సపోర్ట్ చేస్తున్నారని.. అడిగినవన్నీ సీఎం కేసీఆర్ ఇస్తున్నారని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ మీద పెట్టుకున్న నమ్మకం వమ్ముకాకుండా పనిచేద్దామని .. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడం.. వారిని బాగా చూసుకోవడం అందరి బాధ్యత అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అధికారులకు సూచించారు.

## అన్నదాతను ముంచిన మాండూస్ తుపాను

### ● తడిసి ముద్దయిన ధాన్యం, పత్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మాండౌస్ తుపాను తెలంగాణలోని పలు జిల్లాల రైతులను ముంచింది. చేతికి అందివచ్చిన పంటలు నీటి పాలయ్యాయి. తుపాను ప్రభావంతో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలకు ధాన్యం, పత్తి తదితర పంటలు తడిసిముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం, ఏరివేతలో ఉన్న పత్తి పూర్తిగా తడిసిపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది.

తెలంగాణలోని భూపాలపల్లి, ఖమ్మం, నల్లగొండ, జగిత్యాల, ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లోని పత్తి, ధాన్యం, కోతకు వచ్చిన వరి చేలు దెబ్బతిని రైతులు పెద్ద ఎత్తున నష్టపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. వర్షాల కారణంగా రాష్ట్రంలోని 14 జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. మరి కొన్ని జిల్లాల్లో నామ మాత్రంగానే ధాన్యం కొనుగోలు జరిగాయి. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులు, రోడ్ల మీద, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షంతో తడిసిపోయింది. ఆసిఫాబాద్, దహెగాం, సిర్పూర్, చింతలమానెపల్లి, కౌటాల, జగిత్యాల, మెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం కుప్పలు, బస్తాలోన నింపిన ధాన్యం, ఆరబెట్టిన ధాన్యం నీటి పాలయింది.న కోతకు వచ్చిన వరి చేలు నేలవాలి నీటి ముంపునకు గురయ్యాయి. ఇక కోత దశకు వచ్చిన పత్తి అయితే తడిసిపోయింది. దీంతో పత్తి నల్లబడి నాణ్యత కోల్పోయి భారీగా నష్టాలు చవిచూడాల్సి వస్తుందని పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

## 2024లోపు కుల గణన చేయకపోతే ఉద్యమానికి సిద్ధం

### ● తెలంగాణ ప్రజలను అవమానించిన కేంద్రమంత్రి క్షమాపణ చెప్పాలి

### ● బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణమోహన్, బిసి దళ్ అధ్యక్షుడు కుమారస్వామి తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** దేశంలో జంతులు ఎన్ని ఉన్నాయో లెక్కలు ఉన్నాయి కానీ .. బిసిలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేకపోవడం భాధాకరమని 2024 లోపు బిసిల కులగణన చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమి స్తామని రాష్ట్ర బిసికమిషన్ చైర్మన్ వకుళా భరణం కృష్ణ మోహన్ అన్నారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో జాతీయ బిసిదళ్ అధ్యక్షులు దండు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన "జనగణనలో కులగణన "అనే అంశంపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. కుల గణన చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. గత ఎనిమిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం బిసిల కోసం ఏపథకమైనా ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. ఉన్నత న్యాయస్థానం బిసిల లెక్కలు తేల్చాలని ఆదే శించినప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ కుల గణన చేయాలని లేకపోతే బిసిలు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ క్షమాపణ చెప్పాలి**

మరోవైపు తెలంగాణ భాషను అవమానించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని కృష్ణమోహన్‌రావు డిమాండ్ చేశారు. కాగా ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో నిర్మలాసీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ నుంచి వచ్చే వాళ్లలో కొందరి హిందీవీక్‌గా ఉంటుందని వీక్ హిందీవాళ్లకు వీక్ హిందీలోనే సమాధానం ఇస్తానని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి రూపాయిపతనంపై జరిగిన చర్చలో భాగంగా వ్యాఖ్యానించారు.

## దేశం అప్పుల్లో కూరుకుపోయింది

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** దేశం అప్పుల్లో కూరుకుపోయిందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారతదేశంలో రూపాయి విలువ పడిపోయిం దన్నారు. ఒక్క డాలర్‌కి రూ.82 రూపాయలకు చేరిందన్నారు. దేశంలో అప్పుల్లో కూరుకు పోయిందని, ఎనిమిది సంవత్సరాల్లో బిజెపి చేసిన అప్పులు అత్యధికంగా ఉన్నాయి. సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో నిర్మలా సీతారామన్‌కు తెలిసేందుకు రేవంత్‌రెడ్డి హిందీలో మాట్లాడారు. స్వచ్ఛమైన హిందీలో మాట్లాడితే గొప్ప నాయకుడు అన్నట్లు నిర్మలా సీతారామన్ హేళనగా మాట్లాడారన్నారు. తెలం గాణ ప్రజలకు ఆర్థిక మంత్రి కించపరిచారు. మోడి గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థ ఐసియులో ఉందన్నారు. అంటే ప్రస్తుతం రూపాయి విలువ చనిపోయి మార్చురిలో ఉందన్నారు. జిఎస్‌టి వల్ల కేంద్రానికి నిధులు వస్తున్నాయి కానీ రాష్ట్రానికి ఆదాయం రావడం లేదన్నారు. ప్రభుత్వం రంగ సంస్థలు ప్రైవేటు పరం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి అందరికి నష్టం చేసే విధంగా ప్రైవేటుపరం చేస్తున్నారు. హిందీని బలవంతంగా ఇతర ప్రాంతీయ భాషల వారి మీద రుద్దు తున్నారన్నారు. తెలుగు రాష్ట్రం కోడలుగా ఉంది తెలుగును అవమానించే విధంగా నిర్మలా సీతారామన్ మాట్లాడారు అన్నారు. నల్లదనం బయటకు తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వాళ్లు ఎంత తీసుకుని వచ్చారని ప్రశ్నించారు. పెద్ద నోట్ల రద్దు తరువాతే నల్లదనం ఇంకా పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలలో అందరికి సముచిత స్థానం ఏఐసిసి కల్పించారు.ఎస్సీలకు 18, ఎస్టీలకు 8శాతం, బిసిలకు 29శాతం, అగ్రవర్ణాలకు 35శాతం మాత్రమే అవకాశం కల్పించారన్నారు. బిజెపి, టిఆర్ఎస్‌లలో కమటీ ప్రకటన మాట్లాడే పరిస్థితి ఉండదన్నారు. బిఆర్ఎస్‌ప ఖర్చీ కోసం సిఎం, 90శాతం మంది మంత్రులు ఢిల్లీకి వెళ్లాని, ఇక్కడ పరిపాలన గాలికి వదిలేదశారన్నారు. బిఆర్ఎస్‌కి అంత పెద్ద స్థలం ఢిల్లీలో ఎక్కడిది...అది మోడి ఇచ్చారన్నారు. మోడి కెసిఆర్ చేత బిఆర్ఎస్ పెట్టారన్నారు. ఇతర పార్టీల కార్యాలయాలు వారి ఎంపి ఇండ్లలోనే ఉంటుందన్నారు. పంజాబ్ రైతు కుటుంబాలకు కెసిఆర్ ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయన్నారు. ఎమ్మెల్సీ కవితను సిబిఐ విచారణలో కూడా ఉదాసీనతగా చేశారన్నారు. ఎసీన సెల్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ ఏఐసిసి కమిటీ బాగుందని, కొత్త కమిటీలో దళితులకు పెద్ద పీట వేశారన్నారు. కొత్తగా వచ్చిన వారికి కమిటీలో అవకాశం ఇచ్చారంటూ కొందరు మాట్లాడుతున్నారని, యువకులకు పదవులు ఇవ్వడం వల్ల పార్టీ ముందుకు పోతుందని రాహుల్‌గాంధీ అభిప్రాయం అన్నారు. రాజనర్సింహ కొంత అసంతృప్తితో ఉన్నారని, అధిష్ఠానంతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

## పన్నుల ద్వారా రూ.8.77 లక్షల కోట్ల ఆదాయం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో నవంబరు నెలాఖరు వరకూ కేంద్రానికి ప్రత్యక్ష పన్నుల ద్వారా 8.77 లక్షల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. వ్యక్తులు, కార్పొరేట్ ఆదాయపు పన్ను తదితర ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్ల వార్షిక ప్రాతిపదికన 24 శాతం వృద్ధి చెందడం విశేషం. ప్రస్తుత వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న అంచ నాల్లో 61.79 శాతానికి సమానమని కేంద్ర ఆర్థిక మంత్రితన శాఖ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 14.10 లక్షల కోట్ల రూపాయల వసూళ్ల కంటే ఇది అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి నవంబరు నెలాఖరు వరకూ 2.15 లక్షల కోట్ల రూపాయల మేర పన్ను రిఫండ్స్ జరపగా, గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 67 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు 14.20 లక్షల కోట్ల రూపాయలకు చేరవచ్చని 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇక పరోక్ష పన్నుల పరిధిలోకి వచ్చే జీఎస్టీ ద్వారా నెలకు 1.45 లక్షల కోట్ల రూపాయల నుండి 1.50 లక్షల కోట్ల రూపాయల వరకూ నమోదవుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## డిపాజిట్లపై వడ్డీ రేటు పెంచిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయించింది. ఈ పెంచిన వడ్డీ రేట్లు మంగళవారం నుండి అమల్లోకి వచ్చినట్లు ప్రకటించింది. 2 కోట్ల రూపాయలలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ వడ్డీ రేట్లు పెంపుదల ఉంటుంది. కొత్తగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు వేసిన వారికే ఈ పెరిగిన వడ్డీ రేట్లు వర్తిస్తాయని ఎస్‌బిఐ స్పష్టం చేసింది. అలాగే కాలపరిమితి ముగిసిన పాత ఫిక్స్‌డ్ డిపాజిట్లను రెన్యు వల్ చేసుకునే వారికి కూడా ఈ కొత్త వడ్డీ రేట్లు అమల్లో ఉంటాయని తెలిపింది. వడ్డీ రేట్లు పెంపుదల తర్వాత ఈ విధంగా ఉంటాయి. 7 రోజుల నుండి 45 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3 శాతం వడ్డీని అందిస్తుంది. అలాగే 46 రోజుల నుండి 179 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.9 శాతం, 180 రోజుల నుండి 210 రోజుల కాల పరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.25 శాతం వడ్డీని అందిస్తోంది. అలాగే 211 రోజుల నుండి యేడాదిలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు అయితే 5.75 శాతం, ఏడాది నుండి 2 ఏళ్లు, 3 ఏళ్ల కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లకు 6.75 శాతం, 3 ఏళ్ల నుండి 10 ఏళ్లకు 6.25 శాతం వడ్డీ రేటు వర్తిస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది.

## రైతు సమన్వయ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రైతు సమన్వయ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా సిహెచ్ శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన నియామక పత్రాన్ని హైదరాబాద్‌లో విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా తనను నియమించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. కాగా శ్రీనివాసరెడ్డి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా కూడా గతంలో పనిచేశారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి కేంద్ర సిల్క్ బోర్డు డైరక్టరుగా వ్యవహరించారు. అంతేకాకుండా 2009 జనవరిలో ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్షిప్ సొసైటీ అండ్ సౌత్ ఆఫ్రికా చేతుల మీదుగా ప్రతిష్టాత్మక భారత్ జీవన జ్యోతి అవార్డును సైతం అందుకున్నారు.



ధరేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## బిసిల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచండి

### జాతీయ స్థాయిలో స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ స్కీం పెట్టండి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ సమర్తిస్తూ తీర్పు చెప్పినందున 50శాతం గరిష్ట పరిమితి తొలగిపోయినందున జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లను 50శాతానిని పెంచుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని అలాగే జాతీయ స్థాయిలో స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీమ్‌లు ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి .ఆర్.కృష్ణయ్య కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని ధర్మేంద్ర కార్యాలయంలో బిసి ప్రతినిధులు గుజ్జకృష్ణ, లాల్‌కృష్ణ, నీల వెంకటేష్ ,భూపేష్ సాగర్ లతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషర్వేషన్లపై విధించిన గరిష్టపరిమితి తొలగిపోయి ఎలాంటి న్యాయపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు లేనందున బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. ఇది బిసిలకు ఇచ్చే బిక్ష కాదని రాజ్యాంగబద్దమైన హక్కు అన్నారు. స్వాంతత్రం వచ్చినప్పుడు అసెంబ్లీ, పార్లమెంట్ రిజర్వేషన్లు పెట్టకుండా బిసిలకు అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పటికే బిసిబిల్లుకు మద్దతుగా 14 పార్టీలు సంసిద్ధత వ్యక్తం చేశాయని మిగతా పార్టీల మద్దతు సైతం కూడగడతామన్నారు. లోక్‌సభలో ఉన్న 94మంది బిసి లోక్‌సభ సభ్యులు పార్టీలకు అతీతంగా బిసిబిల్లుకు మద్దతివ్వాలని లేకుంటే వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార ఎన్నికల సందడి

### ● మొదటి రోజున 12 నామినేషన్‌ల స్వీకరణ

### ● 15 డైరెక్టర్ స్థానాలు.. 80,130 మంది ఓటర్లు



సెస్ ప్రధాన కార్యాలయం

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలో విద్యుత్ వెలుగులు అందిస్తున్న సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) పాలకవర్గం సభ్యుల ఎంపిక కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోపాటు ఈసారి సెస్ ఎన్నికల్లో బిఎస్పీ మద్దతుదారులు కూడ పోటీ చేయనున్నారు. ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ మంగళవారం నుంచి ప్రారంబం కావడంతో రాజకీయ వాతవరణం వేడేక్కింది. అన్ని పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈ నెల ఐదున సెస్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో నామినేషన్‌లను జిల్లా కేంద్రంలోని సెస్ ప్రధాన కార్యా లయంలో స్వీకరిస్తున్నారు. ఈ నెల 16న నామినేషన్‌ల పరిశీలన, 17న నామినేషన్‌ల ఉపసంహరణతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నారు. ఈ నెల 24న ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు జరిగిన తరువాత 26న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈ నెల 27న ఎన్నికైన డైరెక్టర్‌లు చైర్మన్‌ను ఎన్నుకుంటారు. మొత్తం జిల్లాలో సెస్ పరిధిలో 15 డైరెక్టర్ పదవులుండగా ఇందులో ఒకటి ఎస్సీకి, ఇద్దరు మహిళలకు, 12 జనరల్ స్థానాలకు కేటాయించారు. మొత్తం 87,130 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఈ ఎన్నికలు ప్రాదాన్యత సంతరించుకున్నాయి. అధికార బిఆర్ఎస్ దూకుడుకు కళ్లెం వేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అలాగే మంత్రి కెటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలోని ముఖ్య నాయకులను హైదరాబాద్ ప్రగతిభవన్‌కు సోమవారం పిలుపించుకుని సెస్ ఎన్నికలపై చర్చించారు. పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులను గెలిపించాలని నాయకులకు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆద్వర్యంలో ఇప్పటికే సెస్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలపై చర్చించారు. అధికార పార్టీకి దీటుగా అభ్యర్థులను బరిలోనిలుపాలని చూస్తున్నారు. అలాగే బిజెపి పార్టీ కూడ తమ అభ్యర్థులను రంగంలో దింపి సత్తా నిరూపించుకునేందుకు సిద్ధమైంది. ఈ సారి ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ బలపర్చిన అభ్యర్థులు రంగంలో ఉండనున్నారు. బిఎస్పీ పార్టీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్యకర్తల సమావేశం నిర్వహించి సెస్ ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. దీంతో సెస్ ఎన్నికలు ఈ సారి రసవత్తరంగా మారనున్నాయి. సెస్‌పై జెండా ఎగురవేసి తమ సత్తా చాటాలని బిఆర్ఎస్ పట్టుదలగా ఉండగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడ అందుకు తగ్గట్లు వ్యూహాలు రూపొందించుకుంటూ అధికార పార్టీకి గట్టిపోటీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. జిల్లాలో సెస్ సంస్థకు వందలాది కోట్ల ఆస్తులు ఉండగా చైర్మన్, డైరెక్టర్‌ల పదవులకు ప్రోటోకాల్, పలుకుబడి ఉండడంతో ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. పార్టీరహితంగా ఎన్నికలు జరుగు తున్నప్పటికీ ఆయా పార్టీల కండువాలు కప్పుకుని నేతలు ప్రచారం నిర్వహిస్తారు.



# ఎట్టకేలకు ఛాన్స్ రాబట్టిన అర్జున్ టెండూల్కర్

**న్యూఢిల్లీ:** క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఎట్టకేలకు ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోకి అరంగేట్రంచేసాడు. ముంబై తరపున రంజీల్లో ఆడేందుకు సుదీర్ఘంగా నిరీక్షించిన అర్జున్ అక్కడ పోటీ ఎక్కువ ఉండటంతో గోవాకు మారి రంజీఛాన్స్ సాధించాడు. రంజీట్రోఫీ 2022:23సీజన్‌లోభాగంగా రాజస్థాన్‌తో మంగళవారం మొదలైన మ్యాచ్‌తో అర్జున్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకూ ఏడు లిస్ట్ ఎ మ్యాచ్‌లు, తొమ్మిది టి20లు ఆడిన అర్జున్‌కు ఇది తొలి ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌కావడం విశేషం. బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన 23 ఏళ్ల అర్జున్ గ్రూప్‌సిలో భాగంగా ఇవాళ రాజస్థాన్‌తో మొదలైన మ్యాచ్‌లో బరిలోకి దిగి తొలిరోజు ఆటముగిసేసమయానికి నాలుగు పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గోవా, సుయాస్‌ప్రభుదేశాయ్ 81 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. స్నేహల్ సుహాస్ ఖౌతాంకర్ 59 అర్ధసెంచరీలతో రాణించడంతో తొలిరోజు ఆటముగిసేసమయానికి ఐదు వికెట్లు నష్టంతో 210 పరుగులుచేసింది. సుయాస్, అర్జున్ టెండూల్కర్ క్రీజులో ఉన్నారు. రాజస్థాన్ బౌలర్లలో అంకిత్‌చౌదరి రెండు, అరాఫత్‌ఖాన్, కమలేశ్ నాగర్‌కోటి, మానవ్‌సూతర తలో వికెట్ దక్కించుకున్నారు. ఐపిఎల్‌సీజన్‌లో క్యాష్‌రిచ్‌లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అర్జున్ టెండూల్కర్ ముంబై ఫ్రాంచైజీలో స్థానం దక్కించుకున్నా ఐపిఎల్ అరంగేట్రంచేసే ఛాన్స్ రాలేదు. ఎంత సచిన్ కుమారుడయినా ట్యాలెంట్ ఉంటేనే తుదిజట్టులో అవకాశం ఇస్తామని ముంబయి కోచ్ జయవర్ధనే అప్పట్లోనే వెల్లడించాడు. దీనితో అర్జున్ స్వయం కృషితో ఇపుడు రంజీటీమ్‌లో ప్లేస్ సాధించాడు.

# ఐపిఎల్ వేలానికి 405మంది క్రికెటర్లు

ఆట




**రూ.2కోట్ల జాబితాలో 19 మంది**
**రూ.1.5కోట్ల లిస్ట్‌లో 11 మంది**
**రూ.కోటి బేస్‌ప్రైస్‌లో 20 మంది**
**కోచిలో వేలానికి సర్వం సిద్ధం**

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023కోసం ఈనెల 23న జరిగే వేలంకోసం ఫ్రాంచైజీలు క్రోడీకరించిన జాబితాను సిద్ధంచేసాయి. మొత్తంగా 991 మంది ఆటగాళ్లలో 405 మంది వేలంలోకి వస్తున్నారు. ఇంతకుముందు 369 మందిని షార్ట్‌లిస్ట్‌చేయగా తాజాగా ఫ్రాంచైజీలు మరో 36 మందిని ఇందులోచేర్చాల్సిందిగా కోరాయి. దీనితో మొత్తం వేలంలో పాల్గొనే ప్లేయర్స్ సంఖ్య 405కి చేరింది. ఈసారి మినీ వేలానికి కొచ్చి వేదిక అవుతోంది. మొత్తం 405 మందిలో 273 మంది భారత్ ఆటగాళ్లుకాగా 132 మంది విదేశీక్రికెటర్లు. వీరిలో నలుగురు ఐసిసి అసోసియేట్‌దేశాలకు చెందినవాళ్లు. ఈ మొత్తం 405మందిలో 119 మంది ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ ఆడారు. ఇక 282 మంది తమ నేషనల్స్‌కు ఆడని వాళ్లు కూడా ఉన్నారు. ప్రస్తుతం పది ఫ్రాంచైజీలకు 87 మంది క్రికెటర్లు కావాలి. వీరిలో 30 వరకూ విదేశీ క్రికెటర్లను తీసుకోవచ్చు. ఇకవేలంలో అత్యధిక బేస్‌ప్రైస్ అయిన రూ.2 కోట్లతో 19 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. ఇందులో ఇండియన్ ప్లేయర్లు ఎవ్వరూ లేరు. 11 మంది రూ.1.5 కోట్ల కనీసధరతో ఉన్నారు. ఇక కోటి బేస్ ధరతో 20 మంది ఉంటే వారిలో మయాంక్ అగర్వాల్, మనీష్ పాండేలాంటి భారత్ ఆటగాళ్లున్నారు. ఐపిఎల్ వేలం డిసెంబరు 23న మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం అవుతుంది. రెండుకోట్ల ధర లిస్టులో కౌల్టర్‌నైల్, కామరూన్ గ్రీన్, ట్రెవిస్ హెడ్, క్రిస్‌లిన్, టామ్ బాంటన్, సామ్‌కరన్; క్రిస్‌జోర్డాన్, టైమాల్ మిల్స్, జెమీ ఓవర్టన్, క్రెయిగ్ ఓవర్టన్, ఆదిల్‌రషీద్, ఫిల్ సాల్ట్, బెన్‌స్టోక్స్, ఆడమ్ మిల్నే, జిమ్మీ నీషమ్, కేన్ విలియమ్సన్, రైలీ రూసో, రాసీ వెండెర్‌డుస్సెన్; ఏంజెలో మాథ్యూస్, నికొలస్‌పూరన్; జేసన్ హోల్డర్లున్నారు. ఇక రూ.1.5 కోట్ల జాబితాలో సీన్ అబ్బాట్, రైలీ మెరిడిత్ జైరిచర్డ్‌సన్, ఆడమ్‌జంపా, షకీబుల్‌హసన్, హ్యారీబ్రూక్, విల్‌జాక్స్, డేవిడ్‌మలన్, జేసన్‌రాయ్, షెర్ఫానే రూథర్‌ఫర్డ్‌లున్నారు. ఇక కోటి జాబితాలో మయాంక్ అగర్వాల్, కేదార్‌జాదవ్, మనీష్‌పాండే, మహ్మద్‌నబీ, ముజీబుర్‌రెహమాన్, మొయిసిన్ హెన్రిక్స్, ఆండ్రూ టై, జోరూట్, లూక్‌వుడ్, మైకేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, మార్టిన్ గప్టిల్, కైల్ జెమీసన్, మాట్‌హెన్రీ, టామ్‌లేథమ్, డారిల్‌మిచెల్, హెన్రిచ్‌క్లాసెన్, తబ్రైజ్‌షంసీ, కుశాల్‌పెరీరా, రోస్టన్‌ఛేజ్, రఖీమ్‌కార్న్‌వాల్, షెయ్‌హోప్, అకీల్ హోస్సేన్, డేవిడ్‌వీస్‌లున్నారు.



# మెస్సీ టీమ్‌కు ఈసారి ఫిఫా కప్ రాకపోవచ్చు

## స్టార్ ఫుట్‌బాలర్ రొనాల్డో

**దోహా:** బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాలర్ రొనాల్డో ఈసారి ఫిఫా వరల్డ్‌కప్ మెస్సీ నేతృత్వంలోని అర్జంటీనాకు కష్టమేనని డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి వచ్చిన ఫ్రాన్స్‌కు మరోసారి కప్‌కొట్టే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని వెల్లడించాడు. ఇక ఫిఫా వరల్డ్‌కప్ తుది అంకానికి చేరింది. రెండు సెమీఫైనల్స్ జరగనున్నాయి. తొలి సెమీస్‌లో అర్జంటీనా, క్రోయేషియా తలపడతాయి. రెండో సెమీస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్, ఆఫ్రికన్ సెన్సేషన్ మొరాకోలు పోటీపడతాయి. మెస్సీ ఈసారైనా తన వరల్డ్‌కప్ కల నెరవేర్చుకోవాలన్న ఆశతో ఉన్నాడు. సెమీఫైనల్‌లోనే క్రోయేసియా చేతిలో అర్జంటీనా ఓడే ఛాన్స్ ఉంది. అయితే ఒక కపట వ్యక్తిలాగా అంటూ అర్జంటీనా గెలిస్తే సంతోషిస్తానని చెప్పనని, తాను ఫుట్‌బాల్‌ను రొమాంటిక్ యాంగిల్‌లోచూస్తానని, ఎవరు ఛాంపియన్ అయినా సంతోషమేనని, అయితే మొదటినుంచి నా ఫేవరేట్స్ బ్రెజిల్, ఫ్రాన్స్ మాత్రమే ఉన్నాయన్నాడు. ఇపుడుబ్రెజిల్ లేదని, లిస్ట్‌లో ఉన్న ఫ్రాన్స్ రోజురోజుకూ ఫేవరేట్ అనే ట్యాగ్‌ను పెంచుకుంటూ వస్తోందని, ఇప్పటికీ ఆటీమ్‌నే ఫేవరేట్ అని చెప్పగలనని అనానడు. ఇకరెండో సెమీస్‌లోమొరాకోనే గెలవాలని అనుకుంటానని, కానీ అది జరుగుతుందని భావించలేనన్నాడు .ఫ్రాన్స్‌టీమ్ చాలా బలంగా ఉంది. డిఫెన్స్ అటాక్ మిడ్‌ఫీల్డ్ అన్నింటిఫ్రాన్స్ బలంగా ఉందని అన్నాడు.

# అంబులెన్స్‌లో ఆసుపత్రికి టెస్ట్‌కెప్టెన్




**ఛతోగ్రామ్:** భారత్‌తో టెస్ట్‌సిరీస్ ప్రారంభానికి బంగ్లాదేశ్‌కు గాయం ముప్పుతప్పింది. బంగ్లా టెస్ట్‌కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ ష్టిఫ్‌నెస్ కారణంగా కదల్లేకపోవడంతో షకీబ్‌ను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. శిక్షణకోసం స్టేడియానికి వచ్చిన షకీబ్ ఉదయం పదిగంటల్లోపే వెనక్కిపోయాడు. షకీబ్ ఆరోగ్యంగానే ఉన్నాడని, మరోదారిలేక అంబులెన్స్‌లో తరలించామని బంగ్లా క్రికెట్‌బోర్డు అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో చెకప్ పూర్తయిన తర్వాత షకీబ్ తిరిగి శిఒణకోసం మైదానానికి వచ్చాడు. బుధవారం షురూ అవుతున్న తొలిటెస్ట్ మ్యాచ్‌తో షకీబ్ బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. వన్డేసిరీస్‌లో భారత్‌ను బంగ్లా టీమ్ 2:1 తేడాతో ఓడించింది.

భారత్ బంగ్లాదేశ్‌మధ్య ఇప్పటివరకూ 11 టెస్టు సిరీస్‌లు జరగ్గా బంగ్లాదేశ్ ఒక్కసారికూడా టీమిండియాపై విజయం సాధించలేకపోయింది. చివరిసారి బంగ్లాదేశ్‌లో ఫతుల్లాలో ఇరుజట్లు తలపడగా వర్షం కారణంగా ఆమ్యాచ్‌డ్రాగా ముగిసింది. ఛతోగ్రామ్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. చివరి వన్డేలో ఇక్కడ భారతక్ష్ 409 పరుగులుచేసింది. బ్యాటింగ్‌పిచ్‌పై వికెట్లు తీయం బౌలర్లకు కష్టం అవుతుంది. బ్యాటర్లు తప్పులుచేసేంతవరకూ పేసర్లుఓపిగ్గా ఉండాలని బంగ్లా పేసర్ టస్కిన్ అహ్మద్ అన్నాడు. 2022 జూన్‌లో స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్‌ను బంగ్లా టెస్ట్‌కెప్టెన్‌గా నియమించారు. షకీబ్ నాయకత్వంలో వెస్టిండీస్ గడ్డమీద రెండుటెస్టులసిరీస్ ఆడిన బంగ్లాదేశ్ 0:2 తేడాతో సిరీస్ నష్టపోయింది.

# భారత్ వర్సెస్ బంగ్లా టెస్ట్ సిరీస్ నేడే!




**ఛతోగ్రామ్:** బంగ్లాదేశ్ భారత్‌మధ్య రెండు టెస్టుల సిరీస్‌బుధవారం ప్రారంభం అవుతోంది. వన్డే సిరీస్‌ను 1:2 తేడాతో కోల్పోయిన టీమిండియా టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరాలంటే బంగ్లాపై సిరీస్ గెలవడం భారత్‌కు ఎంతో అవసరం రెండో వన్డేలో గాయపడిన రోహిత్‌వర్మ తొలిటెస్టుకు దూరం అవుతున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. దీనితో ఛతోగ్రామ్ వేదికగాజరిగే మొదటి టెస్టుకు కెఎల్‌రాహుల్‌కెప్టెన్‌గా వస్తున్నాడు. సీనియర్ ఆటగాడు ఛతేశ్వర్‌పుజారావైస్‌కెప్టెన్‌గా నియమించారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు భారత్ అర్హత సాధించాలంటే ఆరు టెస్టులకుగాను ఐదింట్లో గెలవాలి. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చిలోజరిగే ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల సిరీస్‌లో టీమిండియా తలపడుతోంది. దీంతో బంగ్లాపై సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తేనే భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరే అవకాశాలు మెరుగవుతాయి. రోహిత్ గైర్హాజరీలో కెఎల్‌రాహుల్‌తోకలిసి యువ ఆటగాడు శుభమన్‌గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకూ 11 టెస్టులు ఆడిన గిల్ నాలుగు అర్ధసెంచరీలు చేసాడు. ఆస్ట్రేలియాపై 91 పరుగులుచేసాడు. ఇప్పటివరకూ టెస్టుల్లో నిలకడగా రాణించలేకపోయిన గిల్‌కు ఇది చక్కటి అవకాశం. వన్డేసిరీస్‌కు దూరం అయిన రిషబ్‌పంత్ టెస్టుల్లో వికెట్‌కీపర్‌గా వ్యవహరిస్తాడు. రోహిత్‌స్థానంలో తొలిటెస్టుకు ఎంపికైన ఇండియా ఎ కేటగిరీ క్రికెటర్ అభిమన్యు ఈశ్వరన్ ఛతోగ్రామ్‌టెస్టులో ఆడే అవకాశాలు తక్కువే. ఇక పూర్తిగా ఫిట్‌నెస్‌లేని రవీంద్రజడేజా బంగ్లాతో టెస్ట్‌సిరీస్‌కు దూరం అవుతున్నాడు. బంగ్లాదేశ్ ఏతో జరిగిన రెండు మ్యాచ్ల సిరీస్‌తో బ్యాట్‌తో బంతితో రాణించిన సౌరభ్‌కుమార్ టీమిండియా తరపున అరంగేట్రంచేసే అవకాశం ఉంది. సౌరాష్ట్ర కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్ 12ఏళ్ల విరామం తర్వాత తిరిగి భారత్ తరపున టెస్ట్‌క్రికెట్‌ఛాన్స్ రాబట్టాడు. మహ్మద్‌షమీ, ఉమేష్‌యాదవ్‌పేస్‌భారం మోస్తాఈడు. కుల్దీప్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్‌లు స్పిన్ విభాగానికి నాయకత్వం వహిస్తారు. భారత జట్టులో కెఎల్‌రాహుల్,శుభమన్‌గిల్, చతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, రిషబ్‌పంత్, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, సౌరభ్‌కుమార్, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

# ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల రుణాల రద్దు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** గడచిన ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల విలువైన మొండి బాకీలను బ్యాంకులు రద్దు చేశాయని కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. రాజ్యసభలో ఓ సభ్యుడి ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు సమాధాన మిచ్చారు. నాలుగేళ్లు దాటిన మొండి బకాయిలను బ్యాంకులు రద్దు పేరిట తమ బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగిస్తాయని పేర్కొన్నారు. రద్దు అంటే సాంకేతికంగా రద్దుచేసినట్లే గానీ, రుణాలు పూర్తిగా మాఫీ చేసినట్లు కాదని చెప్పారు. 'తమ బ్యాలెన్స్ షీట్లను క్లీన్ చేసేందుకు బ్యాంకులు మొండి బకాయిల రద్దు ప్రక్రియను నిరంతరం చేపడుతుంటాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి సంబంధిత బ్యాంకు బోర్డు ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకుంటాయి. వాణిజ్య బ్యాంకుల నుంచి ఉన్న సమాచారం ప్రకారం, గడచిన ఐదేళ్లలో మొత్తం రూ.10,09,511 కోట్ల రుణాలు రద్దు అయ్యాయి' అని కేంద్రమంత్రి తెలిపారు. రుణాలు రద్దు చేసినప్పటికీ వాటిని తీసుకున్నవారు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. రద్దు వల్ల రుణ గ్రహీతకు ఎలాంటి ప్రయోజనమూ ఉండబోదని తెలిపారు. అలాగే బ్యాంకులు కూడా సివిల్ కోర్టుల్లో దావాలు వేయడం, రుణ రికవరీ ట్రిబ్యునళ్లను ఆశ్రయించడం, దివాలా స్మృతి కింద కేసులు నమోదు చేయడం, నిరర్ధక ఆస్తుల విక్రయం వంటి ప్రక్రియల ద్వారా రుణాలను రికవరీ చేస్తున్నాయని చెప్పారు. గడచిన ఐదేళ్లలో రద్దు చేసిన రుణాల్లో రూ.1.32 లక్షల కోట్లతోపాటు మొత్తం రూ.6.59 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు రికవరీ చేశాయని మంత్రి వివరించారు. బ్యాంకుల మొండి బాకీల విషయంలో ఆయా బ్యాంకు అధికారులే కారణమని ప్రాథమికంగా నిర్ధారణ అయ్యిందని నిర్మాలా సీతారామన్ పేర్కొన్నారు.



# ఎఫ్‌డిలపై ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు




**ముంబై, డిసెంబర్ 13:** ప్రభుత్వ రంగ అతిపెద్దబ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన ఖాతాదారులకు గుడ్‌న్యూస్ అందించింది. రూ.2కోట్ల కంటే తక్కువ విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతూ మంగళవారం నిర్ణయం తీసుకుంది. సవరించిన రేట్లు మంగళవారం నుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. ఇటీవల ఆర్‌బిఐ కీలక రెపో రేటును పెంచిన నేపథ్యంలో దానికి అనుగుణంగా బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు చివరిసారిగా అక్టోబరు 22న రిటైల్ టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను 80 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ప్రస్తుతం వివిధ కాలవ్యవధులను బట్టి ఎఫ్‌డిలపై వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల నుంచి 65 బేసిస్ పాయింట్ల వరకు పెరిగాయి. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 7-210 రోజుల కాల వ్యవధి కలిగిన ఎఫ్‌డిలపై మునుపటి వడ్డీరేట్లనే కొనసాగించింది. 211 రోజుల నుంచి యేడాది కాలవ్యవధి ఎఫ్‌డిలపై వడ్డీని 5.50శాతం నుంచి 5.75 శాతా నికి, 1-2యేళ్ల ఎఫ్‌డిలపై 6.10శాతం నుంచి 6.75 శాతానికి, 2-3 యేళ్ల కాలానికి 6.25 శాతం నుంచి 6.75 శాతానికి, 3-5యేళ్ల ఎఫ్‌డిలపై 6.10 శాతం నుంచి 6.25 శాతానికి, 5-10 యేళ్లడిపాజిట్లపై 6.10శాతం నుంచి 6.25శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయించింది. సీనియర్‌సిటిజన్లకు పెంచిన అన్ని కాలవ్యవధులపై అదనంగా 50 బేసిస్ పాయింట్ల అధికవడ్డీ లభిస్తుంది.

# వాణిజ్య వాహనాల ధరలు పెంచిన టాటా మోటార్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కొత్త యేడాది జనవరి నుంచి అన్ని వాణిజ్య వాహనాల ధరలను పెంచుతున్నట్లు టాటా మోటార్స్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ధరల పెంపు రెండు శాతం వరకు ఉంటుందని పేర్కొంది. ఈ పెంపు వాహనం మోడల్, వేరియంట్‌ని వేర్వేరుగా ఉంటుందని, కంపెనీ పోర్ట్‌ఫోలియోలోని అన్ని వాహనాలకు పెంపు వర్తిస్తుందని టాటా మోటార్స్ స్పష్టం చేసింది. వాహనాల తయారీలో ఖర్చులు గణనీయంగా పెరి గాయని, దేశీయ వాహన పరిశ్రమలో ఇప్పటికే పలు ప్యాసింజర్ వాహనాల తయారీ కంపెనీలు జనవరి నుంచి ధరల పెంపును ప్రకటించాయి. అందులో మారుతీ సుజుకి, కియా ఇండియా, హీరో మోటోకార్ప్‌తో పాటు ఆడి వంటి లగ్జరీ కార్ల కంపెనీలున్నాయి. క్రమంగా పెరుగుతున్న ఖర్చుల తగ్గింపులో భాగంగానే వాహనాల ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీలు పేర్కొన్నాయి.




# జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త రూల్స్

**ముంబై, డిసెంబరు 13:** వచ్చే యేడాది జనవరి 1 నుంచి గ్యాస్, పెట్రోడీజిల్ ధరల్లో మార్పులు రావొచ్చు. క్రెడిట్ కార్డు కొత్త రూల్స్ అమల్లోకి వచ్చే అవకాశాలున్నాయి. బ్యాంకు హాలిడేస్, వెహికిల్స్ వినియోగించే వారు ప్రీమియంకు సంబంధించి, ఇన్సూరెన్స్‌కు సంబంధించి కొన్ని నిబంధనలు మారే అవకాశం ఉంటుంది. అందుకు అనుగుణంగా మనకు మనమే ముందుగా సిద్ధం కావాలి. ఈ యేడాది బడ్జెట్ ప్రవేశపెట్టనున్నందున అందులో ఇన్‌కంటాక్స్‌కు సంబంధించి చాలా మార్పులే జరిగే అవకాశం ఉంది. మరోవైపు పాన్-ఆధార్ అనుసంధానానికి కూడా సమయం దగ్గర పడుతుంది. క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్ల గురించి చాలా బ్యాంకులు వచ్చే యేడాది జనవరి 1 నుంచి మార్పులు తీసుకొచ్చే అవకాశముంది. కాబట్టి ఈ ఒక్క నెలనే సమయం ఉంది. వాటిని వినియోగించుకోండి. 2023 జనవరి నుంచి ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ఎక్కువ చెల్లించాల్సి రావొచ్చు. వెహికిల్స్ వినియోగం, మెయింటెనెన్స్ ఆధారంగా ఇన్సూరెన్స్ ప్రీమియం పెంచేందుకు ఐఆర్‌డిఎఐ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఇన్సూరెన్స్ ప్రీమియం రూపంలో వచేచ యేడాది గట్టి షాక్ తగిలే అవకాశం ఉంటుంది. రూ.5కోట్ల ఎక్కువ విలువైన వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారు కచ్చితంగా ఇ-ఇన్‌వాయిసింగ్ జనరేట్ చేయాల్సిందే. 2023 జనవరి 1 నుంచి ఇది తప్పనిసరి అని తెలుస్తోంది. అంటే వారు ఎలక్ట్రానిక్ బిల్‌ను జనరేట్ చేయాలి. అంతకుముందు ఈ పరిమితి రూ.20 కోట్లుగా ఉండేది. కాబట్టి ఇది వ్యాపారులపై ఎక్కువగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఇకపై అందరూ కచ్చితంగా తమ వెహికిల్‌కు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ ఫిట్ చేసుకోకుండా, త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. లేనిచో రూ.5వేల వరకు ఫైన్ విధించనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ప్రతి నెలా మొదటి వారంలో సిఎన్‌జి, పిఎన్‌జి వంటి ధరలను సవరిస్తుంటాయి కంపెనీలు. 2022 నవంబర్‌లో కమర్షియల్ సిలిండర్ల ధరలు తగ్గాయి. డిసెంబర్‌లో మాత్రం ఎలాంటి మార్పులేదు. ఇప్పుడు జనవరిలో మళ్లీ ఈ రేట్లు పెరగడమో, తగ్గడమో జరిగే ఆస్కారం ఉంది. జనవరిలో ఎక్కువగా సెలవులు ఉంటాయన్న విషయం విదితమే. సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో జరుపుకుంటారు. ఇది పెద్ద పండుగ. ఈ సమయంలో బ్యాంకులు పనిచేయవు. ఇవి ప్రాంతాలను బట్టి తేదీల్లో మార్పులుంటాయి.



# వాణిజ్యం


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 13:** అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఏ దశలోనూ తడబడలేదు. దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరావడం కూడా సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 402.73 పాయింట్ల లాభంతో 62,533.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 110.85 పాయింట్లు పెరిగి 18,608.00 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.89 వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నా లజీ, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, టాటా స్టీల్, మారుతీ సుజుకి, టైటాన్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# పాత పెన్షన్ పథకం పునరుద్ధరణకు నో

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13:** ప్రభుత్వ ఉద్యోగులకు మళ్లీ పాత పెన్షన్ స్కీమ్‌ను ప్రభుత్వం ప్రారంభించబోతుందన్న దానికి పార్లమెంటులో సమాధానం లభించింది. పాత పెన్షన్ పథకం పునరుద్ధరించే ప్రతిపాదనేదీ తమ పరిశీలనలో లేదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవత్ కరాద్ స్పష్టం చేశారు. పాత పెన్షన్ పథకం కింద ఉద్యోగులను నిర్దిష్ట పెన్షన్ లభిస్తుంది. చవిరి నెల వేతంలో సగం వేతనం పెన్షన్‌గా పొందుతారు. కానీ 2004లో అమల్లోకి వచ్చిన నేషనల్ పెన్షన్ స్కీమ్ కింద పెన్షన్ మొత్తం కంట్రిబ్యూటరీగా ఖరారు అవు తుంది. అయితే తమ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునఃప్రారంభిస్తామని కేంద్ర ప్రభుత్వంకు, పెన్షన్ అండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీకి జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ప్రభుత్వాలు తెలిపాయి. దీంతో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరాద్ చేసిన ప్రకటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే పంజాబ్ ప్రభుత్వ ఉద్యోగులను ఎన్‌పిఎస్ నుంచి ఒపిఎస్‌గా మారుస్తున్నట్లు పంజాబ్‌లోని భగవంత్‌మాన్ ప్రభుత్వం నవంబరు 18న నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై పంజాబ్ ప్రభుత్వం కేంద్రానికి సమాచారం ఇవ్వలేదనిభగవత్ తెలిపారు. పాత పెన్షన్ పథకం అమలు చేయడానికి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్- 2013 కింద ఎటువంటి నిబంధనల్లేవని స్పష్టం చేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 ,Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14